TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL
LIBRARY
OU_206186
UNIVERSAL
LIBRARY

గృహవైద్య చికిత్సారత్నము.

(ప్రథమభాగము)

పురాతన తాళపత్ర గ్రంథములనుండి

రాజవైద్యః మంగవల్లి రంగయ్యగారిచే

సమకూర్పబడినది.

OSMANIA UNIVERSITY LIBRARY
HYDERABAD DECCAN

ప్రకాశకులు:

కురుకూరి సుబ్బారావు,

సరస్వతీ బుక్ డిపో,

బెజవాడ.

కాకినాడ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది.
1932

సర్వస్వామ్యములు ప్రకాశకులవి.

వెల రు 1—0—0

ఆదిభట్ల నారాయణదాసుగారిచే

రచియింపఁబడిన హరికథలు.

జానకీశపథము	1- 0-0	గజేంద్రమోక్షము	0- 8-0
రుక్మిణీకల్యాణము	0-12-0	ప్రహ్లాదచరిత్రము	0- 8 0
మార్కండేయోపాఖ్యానం	0-12-0	పై 8 పుస్తకములు కలిసిన క్యాబికో బయిండు	5- 8-0
హరిశ్చంద్రోపాఖ్యానం	0-12-0	సావిత్రి చరిత్రము	0-12-0
అంబరీషచరిత్ర	0- 8-0	యధార్థ రామాయణం	2- 8-0
భీష్మచరిత్రము	0- 8-0		

బీ. బాలాజీదాసుగారిచే రచియింపఁబడిన హరికథలు.

గయోపాఖ్యానం	0- 8-0		
జయప్రదాదేవిచరిత్ర	0- 8-0	సంగ్రహరామాయణం	1- 0-0
నలచరిత్రము	0- 8-0	ద్రౌపదీమానసంరక్షణ	0- 6-0
రుక్మాంగదచరిత్ర	0- 8-0	కుచేలోపాఖ్యానము	0- 6-0
త్రైలోక్యవిజయమను హరిశ్చంద్ర	0- 8-0	ప్రహ్లాదదాసుచరిత్ర	0- 6-6
కుశలవవిజయము	0- 8-0	సూరదాసుచరిత్ర	0- 6-6
శశిరేఖాపరిణయము	0- 8-0	కర్ణానందదాయిని	0- 6-6
సీతాకల్యాణము	0- 8-0	హరికథోపయోగసమంజరి పార్ట I పద్యములు	0- 6-0
దయాకరవిజయం	0- 8-0		
భద్రాచల రామదాసుచరిత్ర చల్లా రామలింగయ్యగారిది	0- 6-0	డిటో రెండవభాగం కీర్తనలు	0- 6-0

తిరునగరి శేషదాసుగారి హరికథలు.

శ్రీరామపాదుకాపట్టాభిషేకము	0- 8-0	శ్రీచుదుత్తరరామచరిత్ర	0- 8-0
సీతాపహరణము	0- 8-0	సుభద్రాపరిణయము	0- 8 0

బాబూ. పి. యస్. నౌషర్ వాఁజీకవిగారిచే రచియింపఁబడిన

శ్రీకబీరుదాసుచరిత్ర	1- 0-0	సీతాకల్యాణము	1- 4-0
శ్రీరామజననము	1- 0-0	వైజయంతీవిలాసము	1- 0-0

వలయువారు:—

☛ సరస్వతీ బుక్ డిపో., బెజవాడ.

గృహవైద్య
చికిత్సారత్నము
(ప్రథమ భాగము.)

పురాతన తాళపత్ర గ్రంథములనుండి

రాజవైద్యం: మంగవల్లి రంగయ్యగారిచే

సమకూర్పబడినది.

నాల్గవకూర్పు 2000 ప్రతులు.

ప్రకాశకులు:-

సరస్వతీ బుక్ డిపో

బెజవాడ.

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు,

ముద్రింపబడియె.

1931.

సర్వస్వామ్యములు ప్రకాశకులవి.]

[వెల 1-0-0.

రంగూన్ రౌడీ అను పతిభక్తి.

(గంథకర్త:—సోమరాజు రామానుజరావుగారు.)

పల్లెలలో రౌడీ-పట్టణములలోరౌడీ- వీధులలోరౌడీ-విపణికలలోరౌడీ-సంతలలోరౌడీ-చావిళ్లలోరౌడీ-సందులలోరౌడీ-సభలలోరౌడీ-గుళ్ళలోరౌడీ-గృహములలోరౌడీ-కక్షలలోరౌడీ- కలహములలోరౌడీ-కోర్టులలోరౌడీ- పార్టీలలోరౌడీ- దొంగలలోరౌడీ- దొరలలోరౌడీ-హత్యలలోరౌడీ-నృత్యసభలలోరౌడీ-సరుకులలోరౌడీ నరసములలోరౌడీ- ఈరౌడీలలో మనరౌడీ యెవ్వరు?

మనరంగూన్ రౌడీ-సర్వసద్గుణాలంకారుడు-సమస్తజనభయంకరుడు! మొదటిదెబ్బతో రంగారావుకు మోక్షమిచ్చినరౌడీ! పోలీసువారికి చిక్కకుండ పొగయోడనెక్కి-సరవుడీ- సముద్రమధ్యమున-మొసలిపట్టినను చావనిరౌడీ-రక్షించిన రమేశదంపతులతో రంగూను చేరినరౌడీ- అన్నముబెట్టినదాతకు సున్నముబెట్టినరౌడీ- పాణిదాత భార్యతో పరిణయప్రసగమూలాడించినరౌడీ-రమేశునిచంపి యాతని భార్యతో రంగూనువిడిచినరౌడీ- చెడతాగి పరిభావతిచేతికి చిప్పయిచ్చినరౌడీ- బుద్ధింపనచ్చిన మావుకు పాణిమోక్షమిచ్చినరౌడీ-తనయపరాధములన్నిటిని తలపై నిడుకొనినభార్యను గాంచి పశ్చాత్తాపముపాలైనరౌడీ-ఘోరమరణశిక్షకు పాల్పడిన భార్యకొఱకై గుండె బద్దలైనరౌడీ-మనరంగూనురౌడీ అన్నిరసములలోనున్నాడు. అన్నియనుభవములలో నున్నాడు. అన్నిఅవస్థలలోనున్నాడు! సుఖదుఃఖాదులు తముగల్గించి మనరవ్వడీ చమత్కారములగుండెలకు దడదడలాడించినాడు! పకపకనవ్వించినాడు- బూటబూట కన్నీరుగార్పించినాడు!-శృంగారచేష్టలతో సుఖానుభవము నొందించినాడు!

ఆంధ్రదేశమునందలి అన్నిపట్టణములవారికిని ఆనందమును గల్గించి యెప్పుడు ప్రకటితమగునా యని యెదురుచూడబడుచున్న రంగూన్‌రవ్వడీ నేటికి ముద్రితమబడి సిద్ధముగనున్నది!- రసభరితములగు పద్యములు!-రమ్యములగు పాటలు, తప్పక యింటనుంచుకొనినహాంతకులయొక్కగాని దొంగలయొక్కగాని మోసగాండ్రయొక్కగాని భీతిలేకుండ కాపాడగల మహారంగూన్‌రవ్వడీ! 1 రూపాయికిమాత్రమే లభింపగలదు. వలయువారు:—సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.-

విషయసూచిక.

సెంబరు		పుట
1	అతిమూత్రికునకు చికిత్స	1
2	ఇంకొకపద్ధతి	,,
3	వేరొకపద్ధతియు	,,
4	మేహశూలచికిత్స	,,
5	వాతశూలచికిత్స	2
6	శంఖద్రావకము	,,
7	కుసుమకుక్రియ	,,
8	ఇంకొకక్రియ	,,
9	వేరొకపద్ధతియు	,,
10	మరియొకపద్ధతియు	,,
11	భోజనమైన వెంటనే వాంతియైనచో	
12	ఎక్కిళ్ళకుశాంతి	,,
13	శూలకుక్రియ	,,
14	గ్రహణికివాటము	,,
15	ఇంకొకపద్ధతియు	,,
16	గర్భశూలకు	,,
17	నాడీస్థానములు	5
18	నాడీయుండు స్థలములు	,,
19	వాతపిత్తశ్లేష్మ నాడులనిదానము	,,
20	వాత నాడీనిదానము	,,
21	పైత్య నాడీనిదానము	,
22	శ్లేష్మనాడీనిదానము	6
23	పిత్తశ్లేష్మనాడి	,,
24	వాతపైత్యనాడి	,,
25	వాతశ్లేష్మనాడి	,,
26	అజీర్ణ నాడి	,,
27	స్పర్శలక్షణము	,,
28	స్వరూపలక్షణము	,,
29	శబ్దలక్షణము	7
30	నేత్రపరీక్ష	,,
31	మలపరీక్ష	,,
32	మూత్రపరీక్ష	,,
33	మూత్రపరీక్షాలక్షణము	,,
34	అసాధ్యమూత్రరోగలక్షణము	8
35	సాధ్యమూత్రలక్షణము	8
36	జిహ్వాలక్షణము	,,
37	అజీర్ణజ్వరనిదానము	,,
38	జ్వరజన్యలక్షణము	9
39	పైత్యజ్వరము	,,
40	శ్లేష్మజ్వరము	,,
41	వాతపైత్యజ్వరము	,,
42	పిత్తశ్లేష్మజ్వరనిదానము	,,
43	భూతజ్వరనిదానము	,,
44	అజీర్ణజ్వరనిదానము	10
45	అభిఘాతజ్వరనిదానము	,,
46	ఆహారకజ్వరనిదానము	,,
47	ఆహారకజ్వరభేదములు	,,
48	జ్వరనిదానములు	,,
49	ధాత్వంతర్గతజ్వరనిదానము	,,
50	అస్థిగతజ్వరనిదానము	,,
51	మజ్జగతజ్వరనిదానము	,,
52	మాంసగతజ్వరనిదానము	,,
53	సన్నిపాతజ్వరనిదానము	,,
54	(13 పద్యముల పేర్లు)	,,
55	పద్ధతినిదానము	,,
56	అంతకనిదానము	21
57	హృద్రోగనిదానము	,,
58	చిత్తవిక్షిప్తనిదానము	,,
59	శీతాంగనిదానము	,,
60	తాంద్రికనిదానము	,,
61	కంఠకుబ్జనిదానము	,,
62	భిన్నవేత్తినిదానము	,,
63	గుహ్యరోగనిదానము	13
64	పక్షాఘాతనిదానము	,,
65	జిహ్వాకనిదానము	,,
66	అభిన్యాసనిదానము	,,
67	సాధ్యాసాధ్యసన్నిపాతములనిదానము	
68	సన్నిపాతకాల పరిమితి	,,

సంబరు	పుట
69 సప్తవిధదోషములకునునిదానము	14
70 సన్నిపాతహేతువులు	14
71 జ్వరమునకుహేతువులు	14
72 వాడిదొరకనివారు	14
73 వివిదోషనిదానము	14
74 విషమదోషనిదానము	14
75 విషమశీతనిదానము	15
76 పిత్తజ్వరనిదానము	15
77 రక్తజిహ్వకదోషము	15
78 కణికజిహ్వనిదానము	15
79 వై 7 దోషములకునిదానము	15
80 అతిసారనిదానము	15
81 వాతాతిసారనిదానము	15
82 పిత్తాతిసారనిదానము	16
83 శ్లేష్మాతిసారనిదానము	16
84 జ్వరాతిసారనిదానము	16
85 దోషాతిసారనిదానము	16
86 రక్తాతిసారనిదానము	16
87 అసాధ్యాతిసారనిదానము	16
88 లోహభస్మము	17
89 లోహసిందూరము	17
90 వా భస్మము	17
91 వాగసిందూరము	17
92 వంగభస్మపరికారము	17
93 ఇంకొకపరికిర్యయ	18
94 తామ్రభస్మము	18
95 స్వర్ణభస్మము	18
96 సువర్ణసిందూరము	18
97 ఇంకొకవిధము	18
98 రజితభస్మము	19
99 రజితసిందూరము	19
100 కంచుభస్మము	19
101 కంచుసిందూరము	19
102 కాంతభస్మము	20

సంబరు	పుట
103 కాంతసిందూరము	20
104 పగడభస్మము	,,
105 మౌక్తికభస్మము	,,
106 వజ్రభస్మము	,,
107 మరకతభస్మము	21
108 నీలభస్మము	,,
109 రత్నభస్మము	,,
110 పుష్యరాగభస్మము	,,
111 గోమేధికభస్మము	,,
112 వైడూర్యభస్మము	,,
113 అభ్రకసాధనములు	22
114 అభ్రకములసోదాలం	,,
115 అభ్రక గుణవివరము	,,
116 అభ్రకముల 4వర్ణములకుగుణములు	,,
117 అభ్రకనవనీతము	,,
118 అభ్రకసిందూరము	23
119 అభ్రకసాధనం	,,
120 తామ్రశుద్ధి	,,
121 సువర్ణశుద్ధి	24
122 రజితశుద్ధి	,,
123 కంచుశుద్ధి	,,
124 కాంతశుద్ధి	,,
125 విద్రుమశుద్ధి	,,
126 మౌక్తికశుద్ధి	,,
127 వజ్రశుద్ధి	,,
128 మరకతశుద్ధి	,,
129 నీలశుద్ధి	,,
130 మాణిక్యశుద్ధి	,,
131 పుష్యరాగశుద్ధి	25
132 గోమేధికశుద్ధి	,,
133 వైడూర్యశుద్ధి	,,
134 అభ్రకశుద్ధి	,,
135 మణిశిలశుద్ధి	,,
136 హరిదళంశుద్ధి	,,

సంబరు	పుట
138 కఛరిశుద్ధి	25
139 విమళీకశుద్ధి	,,
140 మాక్షీకశుద్ధి	,,
141 ఊల్లిపాపాణముశుద్ధి	26
142 గౌరీపాపాణముశుద్ధి	,,
143 ఇంగిలీకముశుద్ధి	,,
144 వెలిగారముశుద్ధి	,,
145 మైలతుత్థంశుద్ధి	,,
146 పాలతుత్థంశుద్ధి	,,
147 గంధకంశుద్ధి	,,
148 నాభిశుద్ధి	,,
149 నేపాళీములశుద్ధి	,,
150 అమిదెలశుద్ధి	,,
151 యిల్లిపాపాణముశుద్ధి	27
152 గుగ్గిలముశుద్ధి	,,
153 సైంధవలవణశుద్ధి	,,
154 సవర్చలవణశుద్ధి	,,
155 బిడాలవణశుద్ధి	,,
156 సౌవ్యక్షారశుద్ధి	,,
157 యవక్షారశుద్ధి	,,
158 కాచలవణశుద్ధి	,,
159 శిలాజిత్తుశుద్ధి	,,
160 కర్పూరశిలాజిత్తుశుద్ధి	,,
161 బోళకశుద్ధి	,,
162 ఇంగువశుద్ధి	,,
163 మస్తకిశుద్ధి	28
164 గజపిప్పళిశుద్ధి	,,
165 ఉమ్మెత్తగింజలశుద్ధి	,,
166 ముషిణిగింజలశుద్ధి	,,
167 శొంఠిశుద్ధి	,,
168 పిప్పలిశుద్ధి	,,
169 మిరియాలశుద్ధి	,,
170 వాముశుద్ధి	,,
171 జీలకర్రశుద్ధి	,,

సంబరు	పుట
172 లోహశుద్ధి	28
173 నాగవంగశుద్ధి	28
174 రససిందూరముచేయువిధము	28
175 ఇంకొకపద్ధికియ	29
176 దశనిష్ఠాగ్ని కుమారరసము లక్షేర్లు	29
177 రసభూపతిరాజాగ్ని కుమారరసము	30
178 నవలోహాగ్ని కుమారరసము	30
179 రత్నాగ్ని కుమారరసము	30
180 సిద్ధాగ్ని కుమారరసము	31
181 లఘ్వగ్ని కుమారరసము	,,
182 మహదగ్ని కుమారరసము	,,
183 పరితాపాగ్ని కుమారరసము	,,
184 దివ్యాగ్ని కుమారరసము	32
185 ఊర్ధ్వాగ్ని కుమారరసము	,,
186 భూతేశ్వరరసము	32
187 త్రిపురాంతకరసము	33
188 కాలకంధరరసము	,,
189 శాంభవీరసము	,,
190 భద్రకాళీరసము	34
191 భువనేశ్వరీరసము	34
192 ఉమామహేశ్వరరసము	,,
193 నారసింహరసము	,,
194 విశ్వంధరరసము	,,
195 రుద్రధ్వజరసము	35
196 భార్గవీరసము	,,
197 నారాయణరసము	,,
198 వైష్ణవీరసము	,,
199 లక్ష్మీనారాయణరసము	36
200 హిరణ్యగర్భరసము	,,
201 కుబేరాసనరసము	,,
202 భారతీరసము	,,
203 ఆనందభైరవరసము	37
204 పీతమహారసం	,,
205 కల్యాణీరసం	,,

నెంబరు		పుట
206	భూతభైరవరసము	37
207	త్రివిక్రమరసం	37
208	వీరవిక్రమురసం	38
209	విజయవిక్రమరసం	,,
210	శరభేశ్వరరసం	,,
211	స్వచ్ఛందభైరవరసం	,,
212	మదనభైరవరసం	39
213	విజయభైరవరసం	39
214	సంగరభైరవరసం	,,
215	మనోభైరవరసం	,,
216	కల్యాణభైరవం	40
217	విదారణభైరవం	40
218	వాతభైరవం	40
219	కారుణ్యభైరవం	40
220	కరవాలభైరవం	41
221	సిద్ధభైరవం	41
222	రసేంద్రరసం	41
223	కుమారేంద్రరసం	41
224	లోకేంద్రరసం	42
225	రసరాజరసం	42
226	మహాభైరవరసం	42
227	శృంగారభైరవరసం	42
228	కాలభైరవరసం	43
229	సూతికాముఖము	43
230	మృత్యుంజయరసం	43
231	సూతికాభరణము	43
232	పాశుపతేశ్వరరసము	44
233	మృతోద్ధారనరసము	44
234	బ్రహ్మాస్త్రరసము	45
235	పాశుపతాస్త్రరసము	45
236	అఘోరాస్త్రరసము	45
237	పశిక్షయానలరసము	46
238	రోగవిధానము	46
239	వీరపరితాపరసము	46
240	పరంజ్యోతిరసము	46
241	రాజరాజేశ్వరీరసము	47
242	గండభేరుండరసము	47
243	అమృత సంజీవనరసము	47
244	జగన్నాథరసము	47
245	కాలాగ్నిరుద్రరసము	48
246	ధన్వంతరీరసము	48
247	ఫణిభరరసము	48
248	రోగభంజనరసము	49
249	ఏకమూర్తిరసము	49
250	ద్విమూర్తిరసము	49
251	త్రిమూర్తిరసము	49
252	శీతభంజనరసము	50
253	చండభాస్కరరసము	50
254	నవనాథరసము	50
255	నాగార్జునరసము	50
256	సూర్యప్రభాకరరసము	50
257	శీతలాంకుశము	51
258	పాడశళుద్ధరసము	51
259	విష్ణుపరాక్రమురసం	51
260	పెట్టుకుందుకు	51
261	వీర్యవృద్ధికి	51
262	కస్తూరిజాంకుశము	52
263	నేత్రరోగచికిత్స	52
264	ఫణిభూషణరసము	52
265	దవానలరసము	52
266	ధరేశ్వరరసము	53
267	అరేశ్వరరసము	53
268	కలికేశ్వరరసము	53
269	విష్ణ్వాజ్ఞ	53
270	బాలసూర్యోదయము	53
271	చర్దిగండూషము	53
272	సన్నిపాతములకు అనుపానము	54
273	దానము హరించేకషాయము	54

నెంబరు	పుట
274 నేత్రివ్యాధులకుఆనందభైరవం	54
275 రాజమృగాంకం	54
276 మహాజ్వరాంకుశం	55
277 శీతగజాంకుశం	55
278 స్వచ్ఛందభైరవగసం	55
279 సన్నిపాతభైరవరసం	55
280 మహాజ్వరాంకుశం	55
281 వసంతకుసుమాకరం	56
282 మృగాంకము	56
283 నారసింహగసం	56
284 సంజీవినీరసం	55
285 కనకసుందరరసం	56
286 మదనకామేశ్వరరసం	57
287 శీతమాతంగేశ్వరము	57
288 విద్యాధరరసం	57
289 త్రిలోకరక్షామణీ సం	51
290 అగ్నికుమారగసం	57
291 దినార్ణవజ్వరమునకు	58
292 శూలబడబానలము	58
293 నృపత్యంజయరసము	58
294 వ్యాధిగజకేసరము	58
295 శీతజ్వరగ ఖబ్రాణము	58
296 సింధూరయోగము 1	59
297 సింధూరయోగము 2	59
298 సర్వజ్వరాంతకరసము	59
299 దినార్ణవరసం (ఇంకొకపద్ధతి)	59
300 కనకసుందరరసం(ఇంకొకవిధము)	60
301 పూర్ణచంద్రోదయము	60
302 రససింధూరయోగము	60
303 సిందూరయోగము	60
304 ఆనందభైరవము	61
305 సన్నిపాతభైరవము	61
306 స్వచ్ఛందభైరవము	61
307 విజయభైరవం	61

నెంబరు	పుట
308 వీరవిక్రమగసం	61
309 రామాయణరసయోగం	61
310 గ్రహణికి	62
311 చంద్రికాహారసము	,,
312 రామాయణగడయోగము	,,
313 ఇంకొకవిధము	,,
314 మహాబాలసూర్యోదయము	,,
315 లోవారసాయనము	63
316 శీతాంశుగసము	63
317 అగ్నికుమారగసము	63
318 మహావాత విధ్వంసిమాత్రిలు	64
319 వాతవిధ్వంసిమాత్రిలు	64
320కోష్ఠవాతములకుస్వచ్ఛందభైరవిమాత్రిలు	
321 రసానందభైరవిమాత్రిలు	65
322 ఆనందభైరవిమాత్రిలు	65
323 వహ్నికుమారమాత్రిలు	65
324 తుంబుర్వాదిమాత్రిలు	65
325 రసానందభైరవి(మరియొకవిధము)	66
326 సోపీసంజీవనమాత్రిలు	66
327 స్వచ్ఛందమాత్రిలు వాతములకు	66
328 స్వచ్ఛందమాత్రిలుకోష్ఠవాతములకు	
329 లఘుసూర్యావర్తిమాత్రిలు	67
330 వాతరాక్షసం (కుప్పెకట్టు)	67
331 శీతాంశుగసమాత్రిలు	67
332 పైత్యవాయువులకు మాత్రిలు	68
333 వాయువుమాత్రిలు	68
334 ఆనందభైరవిమాత్రిలు	68
335 మేహాంతకరసాయనమాత్రిలు	68
336 అజీర్ణమాత్రిలు	68
337 శీతలహరమాత్రిలు	68
338 కస్తూరిమాత్రిలు	69
339 వాయుహరమాత్రిలు	69
340 పచ్చసిగకు మూణ్ణము	69
341 బోగిరసము	69

సెంబరు	పుట
342 తలవెండ్రుక లూడకుండుటకు	72
343 స్వచ్ఛంద భైరవము	72
344 సింధూరయోగము 1	72
344 సింధూరయోగము 2	72
345 కఫవ్యాధి హరమాత్రిలు	73
346 పార్శ్వవాయువులకు మాత్రిలు	73
347 అప్పటం కస్తురిమాత్రిలు	74
348 గోక్షీరాదిమాత్రిలు	74
349నంజు.వాపు,గాసపట్లకు,క్రిళ్ళనొప్పులకు	
350 అజీర్తికి మాత్రిలు	75
351 వాయుకూ భేదిమాత్రిలు	75
352 ఉబ్బసమునకు	75
353 వాంతిని నిలుపుటకు	75
354 మదనకామేశ్వరగము	75
355 తిప్పతీగ్ తీసేకిన్నము	75
356 మదనకామేశ్వరము	76
357 బాలసూర్యోదయము	77
358 శీతాంశుగసగుతిలు	77
359 జ్వరసగండజీవ సుఖసుతిలు	78
360 చచ్చుతిమ్మిర్లులకు మాత్రిలు	78
361 భైరవిమాత్రిలు	78
362 బాలుత సర్వవ్యాధులకుమాత్రిలు	78
363 సర్వవిధరోగములకు నొప్పులకు	79
364 పరిమళీమాత్రిలు	79
365 భేదిమాత్రిలు	79
366 భేదిమందుమాత్రిలు	79
367 ఇంకొకవిధము	80
368 కాళింగాది భేదిమాత్రిలు	80
369 అన్నివాయువులకు చల్దులపథ్యము	80
370 గండమాలబ ధన మాత్రిలు	80
371 వస్తిమోదుమాత్రిలు	81
372 వీర్యవృద్ధికి	81
373 కామములేనివారికివుండు	81
374 పైత్యానికే ఇంకొకపద్ధిక్రియ	81
375 ఇంద్రియపుష్టికిమాత్రిలు	82
376 చెడిజాడ్యమునకు మాత్రిలు	82
377 ఆసనము వెలుపలకు జారినందుకు	82
378 ధాతుపుష్టికి	82
379 కనగలట్లు	82
380 స్తంభనమాత్రిలు	83
381 శుక్లస్తంభనకు	83
382 వీర్యవృద్ధికి	83
383 బీజబందు	83
384 పెన్నేరులేహ్యము	83
385 పచ్చసెగకు మాత్రిలు	84
386 పచ్చసెగకు లేహ్యము	87
387 తెల్లసెగకు చూర్ణము	87
388 తెల్లసెగకు నమిలేది	87
389 తెల్లసెగకు చూర్ణము	87
390 తెల్లసెగకు మాత్రిపాఠము 1	88
391 తెల్లసెగకు మాత్రిపాఠము 2	88
392 గుక్కసెగకు మాత్రిపాఠము	88
393 గుక్కసెగకు మాత్రిలు	88
394 గుక్కసెగకు ముద్దపాఠము	88
396 ఇంకొకవిధము	89
397 మగ్గబ్బుగుకం	89
398 గుక్కసెగకు చికిత్స	89
399 ఎరుపు, తెలుపు, ఎఱుపు. కలిసిన సెగకు చికిత్స	89
400 తెల్లసెగకు చికిత్స	90
401 మూడు సెగలకు చికిత్స	90
402 అన్నిసుఖజాతులకు మాత్రిలు	90
403 సవాయిజాతి హరఇనిలీక రసాయన చూర్ణము	90
404 అగస్త్య కొళంబు	90
405 గండమాలలు గ్రంధులకు	91
406 గుక్కపుష్టికి మాత్రిలు	91

గృహవైద్యచికిత్సారత్నము.

ప్రథమభాగము.

1 అతిమూత్రమునకు చికిత్స:.

మినుములు, బెల్లము, పాముపొట్ట, జీడివిత్తులు, నెయ్యి, వీనిని, సమానభాగములుచేసి, పోకచెక్కలంత వుండలుచేసి, ప్రతిపూటకాలమునను యివ్వవలెను.

2 ఇంకొక ప్రక్రియ.

జాజికాయలు, జాపత్రి, లవంగాలు, కురాసానివాముం, జీడిగింజలు, వేపాకు, జీడిగింజలు కుండలో వేసి, కషాయముపెట్టి, గింజలు తీసివేసి, పైదినుసులున్ను, విత్తులున్ను సమభాగములుచేసి, సేరుబెల్లముతో దినుసులున్నూ కలియనూరి, శేగుపండంత వుండలుచేసి, ప్రతిఉదయం యివ్వనవలెను.

3 వేరొక ప్రక్రియ.

20 జీడిగింజలు, 3 తవ్వలపాలలో చెక్కలుచేసి పడవేసి, మానెడుగా కాగనిచ్చి, ప్రతి ఉదయమూ దాహమాయవలెను.

4 మేహశూల చికిత్స,

గిద్దెడుగారచెక్కరసము, పావుతులం జీలకర్ర, తులం పంచదార, వేసి త్రాగించవలెను.

5 వాతశూల చికిత్స.

గిన్నెడు దిరిశెన చెక్కరసము, తులము మిరియాలు నూరియివ్వ వలెను.

6 శంఖద్రావకము.

16 పాళ్ళ పటిక, 12 పాళ్ళసోరుప్పు, 18 పాళ్ళసైంధవలవణం నిమ్మపండ్ల రసముతో బట్టీ యంత్రాన, ద్రావకము తీసి, అల్లపురసం పంచదార అనుపానంతో సేవించవలెను.

7 కుసుమకు క్రియ.

ఎర్రికలువ దుంపరసములో 1 తులం పిప్పళ్లు కలిపినూరి, శుభ్ర ముగా ఉడికించి 3 దినములు యివ్వవలెను. 3 దినములు పైపథ్యం, ఆవు మజ్జిగతో, చప్పిడిపథ్యం.

8 ఇంకొకక్రియ.

తెల్లకాచు 1 డబ్బెత్తు చూర్ణముచేసి, 1 గిన్నెడు ఆవునేతిలోక లిపి 3 దినములు వెనుకటివలెనే పథ్యముతో యిచ్చేది.

9 వేరొకపద్ధిక్రియ.

దేహజన్యములగు మేహవ్యాధులు, మూత్రబంధము, యెగుపు నకు, తెలుపునకు, మధుమేహమునకు క్రియలు.

5, 6, చిన్నాలపటిక చూర్ణముచేసి, వెన్నతోపొదిగి, ఒకమం డలము దినములు ఇచ్చిన-చో, మధుమేహము శాంతించును.

10 మరియొక పద్ధిక్రియ.

ఏనుగిప్పలేరు ఆకుగాని, గుమ్మడిఆకుగాని, అరసోలెడుమంచి నీళ్ళలో శుభ్రముచేసి, ఆకుతీసివేసి, ఆనీటిలో ఉసిరికాయంత నేలఉసి రికఆకునూరి కలిపి జీలకర్ర 1 తులము పంచదారకలిపి యిచ్చిన-చో, మేహము, మూత్రికృచ్ఛ్రము నివారించును.

11 భోజనమైన వెంటనే వాంతియైనచో.

5 చిన్నముల జీలకఱ్ఱ, 10 చిన్నముల ఉసిరికపప్పు, 10 చిన్నముల శొంఠి, నిమ్మరసముతోనూరి, 3 పూటల పెరుగులో కలిపి ప్రతిదినం, నెలదినము లీయవలెను.

12 ఎక్కిళ్ళకు శాంతి.

20 చిన్నములు బచ్చలి ఆకురసము, 20 చిన్నములతేనె, 20 చిన్నముల జీలకఱ్ఱ కలిపి యివ్వవలెను.

13 శూలకు క్రియ.

పొడుగుగా కాకరకాయను చీరి, గింజలు తీసివేసి, ఇంగువ 10 చిన్నములునూరి, కాయలోవేసి, 10 చిన్నముల సుద్దకారము చూర్ణముచేసి కాయలోవేయవలెను. పంచదార 10 చిన్నములునూ్న కాయలోవేసి 3 న్ను పుటముపేసి తీసి నూరి యివ్వవలెను.

14 గ్రహణికవాటము.

10 కొడిశిపాలు, 10 చిన్నాల అతివస, 10 చిన్నాల బిల్వ శొంఠి, 10 చిన్నాల మిరియాలు 10 చిన్నాలవేరు జాజిపూవులు 10 చిన్నాల తంగేడు యిగుళ్లు, 20 చిన్నాల చింతగింజల పెరకు. 10 చిన్నాల బూరుగుజిగురు, 10 చిన్నాల లవంగాలు, 10 చిన్నాలగంజాయి జడ 10 చిన్నాల జాజికాయ, 10 చిన్నాల జాపత్రి 20 చిన్నాల నల్ల మందు, 40 చిన్నాల మెంతులు దానిమ్మ పిందెలో పెట్టి పుటముపేసి, ఉడుకనిచ్చి, రేగుగింజలంత మాత్రలుచేసి, ఇవ్వవలెను. జ్వరసమయమున అనుపానము మంచినీళ్లు, కానిచో పెరుగుగాని, గంజిగాని.

15 ఇంకొక ప్రక్రియ.

లేతపాకముగా వేయించి, చల్లతోనూరి, వుడికించి యివ్వవలెను.

1 గర్భశూలలకు, 2 నెలలకాలమునకు లక్షణము.

మొదటినెలకు:—అరచేతులు కాళ్లు మంటలు, ఇందుకు క్రియ

వట్టివేళ్ళు, శ్రీగంధము, తామరతూండ్లు, అల్లిదుంపలు, ధరణపుతూని కను గోక్షీరముతో, పానము చేయించవలెను. యోనిని చమరవలెను.

2వ నెలకు:—కడుపు నొప్పిగా నుండును. అల్పాచమూనము కల్లెలవలెపడును. ఇందుకుక్రియ: గొట్టుదుంపలు, ఏలకులు, కోష్టుపు, ధరణపు తూనికను గోక్షీరముతో పానము చేయించవలెను.

3వ నెలకు:—కడుపుపోటు, కండ్లుచీకటిగల్గుట, ఇందుక్రుకియ, గొట్టుదుంపలు, తామరతూండ్లు, అల్లిదుంపలు, ధరణపు తూనికను గోక్షీరముతో పానము చేయించవలెను.

4వ నెలకు:—రక్తము కెరళ్ళనవలెపడును, కడుపునొప్పి గల్గును, యోనిచమర్చును, ఇందుకుక్రియ, పల్లేరువేళ్ళు, శొంఠి, శ్రీగంధము, గోక్షీరముతో పానము చేయించవలెను.

5వ నెలకు:—రక్తము దగ్గినముగా పడును. ఇందుకు క్రియ, తక్కోలం, గొట్టిదుంపలు, గోక్షీరముతో పానము చేయించవలెను. ఈ నెల, నడికట్లలో నొప్పిగానుండును. దీనికిక్రియ, కలువ పూవులు, శ్రీగంధముతో తాగించవలెను.

6వ నెలకు:—కడుపునొప్పి, అన్నారోచకము, ఏమైనను తిన బోయి హితవు గాకపోవుట. ఇందుకుక్రియ, పిప్పళ్లు, దాక్షి పండ్లు, కర్పూరము క్షీరముతో పానము చేయించవలెను. ఈ నెలలో కడుపు పామును, దీనికి గూడ పైన చెప్పినదే క్రియ.

7వ నెలకు:—బిక్కకుబ్బు యెత్తును, వెంకిసచ్చును. ఇందుకు క్రియ, మేడిచెక్క, తులసి, పంచవార, క్షీరముతో పానముచేయించవలెను. ఈ నెలలో కన్నులు కుట్టును, వెంకివచ్చును, ఆహారమిష్టము కాదు. ఇందుకు క్రియ, తక్కోలము ఆవుపాలతో తాగించవలెను.

8వ నెలకు:—గర్భమున గొప్పనొప్పి ప్రారంభమగును. ఎక్కిళ్ళు వచ్చును. బిడ్డకుబ్బువచ్చును. ఇందుకుక్రియ, మేడిచెక్క తులసి

పంచదార గోక్షీరముతో పానముచేయించవలెను. ఈనెలను కాళ్ళు చేతులు నొప్పిలేచును. కడుపు నొప్పిగానుండును. ఇందుకుక్రియ, కలువపువ్వులు, పంచదార యిప్పపువ్వు, పెసలు, గోక్షీరముతో పానముచేయించవలెను.

9వ నెలకు:—కడుపు నొచ్చును. ఇందుకు క్రియ తకోలము, వట్టివేళ్ళు, గోక్షీరముతో, తాగించవలెను. ఈనెలలో కరపాదములు నొచ్చును. దీనికి, కలువపూవులు, పెసలు, ఇప్పపూవులు ఆవుపాలతో తాగించవలెను.

17 నాడీస్థానములు.

సకలవ్యాధులకు, 8 స్థలములను పరిశీలించి అవి 1 నాడి 2 దేహమును స్పృశించుట, 3 ఆకృతి, 4 వాక్కు, 5 నేత్రములు, 6, 7 మలమూత్రములు, 8 నాలుక.

18 నాడియుండు స్థలములు.

కర, పాద, మూలముల దు నాడి యుండును. స్త్రీలకు వామ భాగపరీక్ష యుక్తము. పురుషులకు దక్షిణభాగము.

19 వాత, పిత్త, శ్లేష్మ, నాడుల నిదానము.

వాత, పిత్త, నాడులు, మొదటి వేలికింద నడుచును. శ్లేష్మ నాడి, నడిమివేలికింద నడుచును. వీనిని దాటినడిచెనా, ఆశ్చర్యనాడియని తెలిసికొనవలెను.

20 వాతనాడీ నిదానము.

వాతనాడి సక్రమముగా నడుచును. కప్పవలెగాని, లావుకవలెగాని, పామువలెగాని, చిన్నపిల్లల డోలికవలెగాని నడుచును.

21 పైత్యనాడీనిదానము.

ఇది చపలగతి గలది. ఊరపిచ్చుకవలెగాని, నెమలివలెగాని, హంసవలెగాని గువ్వవలెగాని నడచును.

22 శ్లేష్మనాడీనిదానము.

ఇది స్థిరమైన నడకగలది. కోడివలెగాని, పావురమువలెగాని, ఊరపిచ్చుకవలెగాని, లకుముకివలెగాని నడుచును.

23 పిత్తశ్లేష్మనాడి.

ముందు పామునడక, వెంటనే కప్పనడకగలది పిత్తశ్లేష్మనాడి యనబడును.

24 వాత పైత్యనాడి.

ముందు లావుకవలెను, వెంటనే నెమలివలెను నడిచినట్లయిన వాతపిత్తనాడి యనబడును.

25 వాతశ్లేష్మనాడి.

ముందు కోడివలెను. వెంటనే జలగవలెను నడిచినట్లయిన వాతశ్లేష్మనాడి యనబడును.

26 అజీర్ణనాడి.

మదపుటేనుగవలె నడిచినట్లయిన అజీర్ణనాడియగును. నిద్రించిన కాకివలె నడిచినట్లయిన దీపకనాడియగును. ఇల్లే స్త్రీసంగమనాడి యగును. కాని కొంచెము తీవ్రముగ నడిచి తిరిగి హంసవలె నడుచును. ఇవియన్నియు అజీర్ణనాడులు.

స్పర్శలక్షణము.

వాతధాతువు గల్గినవానికి శరీరము వేడిగా నుండును. పైత్యరోగికి జ్వర మధికముగానుండును. శ్లేష్మరోగికిని చల్లగానుండును. ద్వంద్వరోగికి అనేకవిధములుగా నుండును. ఇది స్పర్శలక్షణము.

28 స్వరూపలక్షణము.

శరీరము సన్నిపాతములకు వివర్ణమగును.

29 శబ్దలక్షణము.

పైత్యరోగికి, మాటలు పెద్దవిగానుండును. శ్లేష్మరోగికి హీనస్వరముగా నుండును. ద్వంద్వరోగికి అనేకవిధములుగా నుండును.

30 నేత్రపరీక్ష.

కన్నులు నల్లనైయున్నను, నొప్పిగానున్నను, నీళ్లుకారినను వాతధాతువులుగా నెఱుగవలెను. కన్నులు ఎర్రగానున్నను, పచ్చగానున్నను సన్నిపాతమని యెఱుగవలెను. కన్నులు పచ్చనైయున్న కామెర్లని తెలిసికొనవలెను. కన్నులు ఎర్రనైనచో పైత్యలక్షణమనియు, కన్నులు పుసికట్టి తెల్లవారియుండెనా శ్లేష్మ లక్షణమనియు, నెఱుగవలెను.

31 మలపరీక్ష.

వాతరోగికి మలబద్ధకము గల్గియుండును. కాకున్న కొంచెము నల్లబారియుండును. పైత్యరోగికి పచ్చని మలముగాని, ఎర్రనిమలముగాని, యుండును. ద్వంద్వరోగికి మిశ్రమమై యుండును.

32 మూత్రపరీక్ష.

వాతరోగి తెల్లనిమూత్రము విడుచును. పైత్యరోగిమూత్రము, ఎర్రగాగాని, పచ్చగాగాని, యుండును. శ్లేష్మరోగికి నురగలు పడును. ద్వంద్వరోగి మిశ్రమముగ విడుచును.

33 మూత్రపరీక్షా లక్షణము.

పెంకులో మూత్రమునుబట్టి, ఎండలోనుంచి, నీడకు దెచ్చి దానిలో నూనె చుక్క వేయవలెను. నూనెగీతపడి పొడుగుగా వచ్చినచో వాతజ్వరము. ఆనూనెబొట్లు కదలుచున్నచో పైత్యజ్వరము. కదలకున్నచో శ్లేష్మజ్వరము. పైమూడులక్షణములు నున్నట్లయిన సన్నిపాతము.

34 అసాధ్యమూత్రరోగలక్షణము.

అసాధ్యములగు వ్యాధులకు మూత్రముపట్టి నూనెచుక్క-వేసిన చో, తమలపాకువలె నున్నను, నీళ్ళకడవవలె నున్నను, సన్నిపాతము.

మూత్రములోని నూనె ఏస్గవలెనున్నను, కోతివలెనున్నను, రోగము అసాధ్యము.

మూత్రములోనినూనె, గర్జ్జనలెనున్నను, తాబేలునలె నున్నను, జింకవలెనున్నను, సింహముపలెనున్నను, పందినలెనున్నను, నాగుబాముపలె నున్నను, కోతివలెనున్నను పిల్లివలెనున్నను, తేలువలెను న్నను, రోగము అసాధ్యము.

35 సాధ్యమూత్రలక్షణము.

మూత్రములోనినూనె పద్మముపలెగాని, గొడుగుపలెగాని, శంఖముపలెగాని, రుద్రవీణవలెగాని, సింహాసనముపలెగాని, మల్లెమొగ్గవలె నుండినీ, ఈగుణములున్నచో రోగము సాధ్యమగును.

36 జ్వరలక్షణము.

నాలుక పగులుటయు ముంగ్గగల్గి పచ్చనైనను, వాతధాతువు. నాల్క-ఎర్రనైనను, నల్లనైనను, పైత్యలక్షణము. నాలుకదళసై తెల్లనై యున్నను, శ్లేష్మజ్వరము. నాల్క-పై ముంగ్లులేక, దళిమగాక, నల్ల గానున్నచో సన్నిపాతము. నాలుక మిశ్రివర్ణమైయున్న ద్వంద్వ రోగము.

37 అజీర్ణజ్వర నిదానము.

అజీర్ణములు 4 విధములు, 1 రసశేషము, 2 విస్పష్టము. 3 విధూమము, ధూమము.

నిదానము.

1 రసశేషమునకు తలనొప్పి, 2 విస్పష్టము. శరీరమంతయు నొప్పిగల్గియుండును. 3 విధూమము పులితేన్పులు వచ్చును. 4 ధూమము స్వభావపు త్రేన్పులు వచ్చును. ఈనాల్గును అజీర్ణజాతులు.

38 జ్వరజన్యలక్షణము.

రోగములలో జ్వరము రాజువంటిది. జ్వరములు 7 విధములు. ఇవి వాత, పైత్య, శ్లేష్మ, భూత, అజీర్ణ, అభిభూత, ద్వంద్వ, జ్వరములను భేదములుగలవి.

39 పైత్యజ్వరము.

నిద్రివచ్చుట, పాపట, పురీష మెర్రగాపుండుట,కళ్లలుపల్కుట, దాహాధిక్యత, మూర్ఛ, నోరెండుట, నోరు చేవగుట. చెమ్మటలు పోయుట వాంతిగల్గుట, వెక్కిళ్లుగల్గుట. పైత్యజ్వరలక్షణములు.

40 శ్లేష్మజ్వరము.

మొగము తెల్లనైయుండుట, రొమ్ముకొప్పి, దగ్గు, ఉబ్బసము, ఊర్ధ్వశ్వాస, నవ, వెక్కిళ్లు, కుత్తుకనొప్పి, చాపము, ఎగయూర్పు, తీటగల్గుట శ్లేష్మజ్వరలక్షణములు.

41 వాతపైత్యజ్వరము.

ఒడలు నొప్పులు, ఉబ్బసము, దగ్గు, ముఖము తెల్లబడుట, కుత్తుకనొప్పి, గగుర్పాటు, అలసట, వాతపైత్యజ్వరలక్షణములు.

42 పిత్తశ్లేష్మ జ్వరనిదానము.

చెమ్మటలుగల్గుట, అబద్ధమూర్ఛ, మత్తుగల్గుట, దేహముగగుర్పాటుజెందుట, దగ్గువచ్చుట, రొమ్ముకొప్పి, వేగము తప్పించుట, పిత్తశ్లేష్మ జ్వరలక్షణములు.

43 భూతజ్వరనిదానము.

పిచ్చిపిచ్చిమాటలాడుట, నేత్రములు పెద్దవగుట, తీవ్రమైన జ్వరమువచ్చుట, పరిలాపములుగల్గుట, ఎశషభ్రాంతిగల్గుట, తనువున గగుర్పాటుగల్గుట, పాటలుపాడినట్లుండు, నిద్రించుట ఇవి భూతజ్వరలక్షణములు.

44 అజీర్ణజ్వరనిదానము.

జ్వరము, తెగిపడుదగ్గు, దీపనదాహిత్యము, పిక్కలుకాళ్లు నొప్పులుగల్గుట, పులితేన్పులు, పలువరింతలు ఇవిఅజీర్ణజ్వరలక్షణములు

45 అభిఘాతజ్వరనిదానము.

దూరమార్గగమనముచేతను, అలసిపనిచేసినను, వచ్చినచోఅభిఘాతజ్వరమనిపేరు. ఇందుకు లక్షణములు—దాహము, ఒడలునొప్పి చెమ్మటలు, అన్నతములాడుట, చలువ, గగుర్పొడుచుట జ్వరముతీవ్రముగవచ్చుట ఇవి అభిఘాతజ్వర లక్షణములు.

46 ఆహికజ్వరనిదానము.

జ్వరము, చలి, దేహమునపుల్కలుగల్గుట, దాహము, విదాహము, తల, కడుపు, పిక్కలు కన్నులునొప్పిగానుండుట, అపథ్యములుచేయుట, అధికనిద్రగల్గుట, కాళ్లు, ఉదరము, ముఖము వాపుచూపుట, దేహము తెల్లబడుట, నేత్రములు పచ్చబడుట, రెప్పలు, గోళ్లు రక్తహీనమగుట, కడుపుపారుట, కాళ్లుచేతులు, వేసినట్లయుండుట,అరకాళ్లు,అరచేతులుమంటలుగల్గుట ఇవిఆహికజ్వరలక్షణములు.

47 ఆహికజ్వరభేదములు.

1 ఏకాహికము 2 ద్వ్యాహికము 3 తృతీయాహికము 4 చాతుర్థికము 5 పంచాహికము 6 అర్ధరాత్రిజ్వరము 7 పాక్షికము 8 మాసజ్వరము 9 వాతశ్లైష్మికాలు.

48 జ్వరనిదానములు.

జ్వరములు 1 త్వగ్గతజ్వరమనియు 2 అస్థిగతజ్వరమనియు 3 రక్తగతజ్వరమనియు 4 మాంసగతజ్వరమనియు నాల్గువిధములు.

49 త్వగ్గతజ్వరనిదానము.

దాహము, నాడిసుదముగా నడచుట, సన్నగాతలనొప్పికల్గుట

ఇవి త్వగ్గతజ్వరనిదానములు

50 అస్థిగతజ్వర విధానము.

అంతర్దాహము, శరీరముచల్లన ఎల్లప్పుడు జ్వరకౌటిల్యము శరీరమున అంటియుండుట, శరీరము క్షీణదశకునచ్చుట, శరీరము తెల్లనగుట, ఇవి అస్థిగతజ్వరలక్షణములు,

51 రక్తగతజ్వర నిదానము.

తీవ్రజ్వరముగల్గుట, దాహము, చెమ్మట, అలపు మతిభ్రంశము దేహమంతయు నొప్పులు, మూర్ఛ, ఇవి రక్తజ్వరలక్షణములు.

52 మాంసగతజ్వర నిదానములు.

తీవ్రజ్వరముగల్గుట, దగ్గు, పెదవులాడుట, దేహమంతయునొప్పి, తొందరపాటు, శరీరవిదాహము, గగుర్పాటు, మూర్ఛ ఇవిమాంసగతజ్వరలక్షణములు.

53 సన్నిపాతజ్వర నిదానము.

రొమ్ము, నుదురు, కుత్తుకమండుట, మతిభ్రంశము, శరీరము తలనొప్పులుగ నుండుట. అనయనములన్నియు విదాహించుట, కన్ను లెర్రగాగాని, పచ్చగాగాని యుండుట. మూర్ఛనచ్చుట, భ్రాంతిగల్గుట, కల్లలుపల్కుట, దగ్గుతెగిపడుట, కడుపుశూల, నెక్కిళ్ళవచ్చుట, గగుర్పాటు ఇవి సన్నిపాతజ్వర లక్షణములని తెలియవలెను.

54 13 సంధుల పేర్లు.

1 సంధికం 2 అంతికం 3 హృద్దాహం 4 చిత్తవిభ్రమం 5 శీతాంగం 6 తాంద్రికం 7 కంఠకుబ్జం 8 కర్ణికం 9 భగ్ననేత్రం 10 రక్తోష్టి 11 పరిలాపం 12 జిహ్వాకం 13 అభిన్యాసం ఇవి 13 సంధులపేర్లు

55 సంధికనిదానము.

స్వరూపము మారదు, పూలలుగల్గును, శరీరము శోభించును. దాహముగల్గును. ఒడలు నొప్పిగానుండును, విదాహించును, దగ్గుగల్గును.

56 అంతకనిదానము.

దాహము, విభ్రమ, తాపము, శిరఃకంపనము, అనృతప్రలాపము, వాంతులు, ఎక్కిళ్ళు, జ్వరముగల్గును.

57 హృద్దాహనిదానము.

మృషాప్రలాపములు, అల్లరిచేయుట, స్వేదముగల్గుట, కుత్తుకనుదుము, చమస్సుట.

58 చిత్తవిభ్రమనిదానము.

తనుపున నొప్పులుగల్గుట, వాతపైత్యములు ప్రకోపించుట, విభ్రమగల్గుట, కనుబొమ్మలు ముడివేయుట, పేలాపన, పాటలు పాడుట, చెప్పినమాటలే మరలమరల చెప్పుట.

59 శీతాంగనిదానము.

కీళ్ళనొప్పులు, దేహము అతిపైత్యమున నుండుట, ఉబ్బసము, కడుపుపాటు, వెక్కిళ్లవచ్చుట, మూర్ఛగల్గుట, దేహము నాకుట.

60 తృష్ణాధిక్యనిదానము.

అనృతాలాపములు, తొందరపాటు, జిహ్వానల్లబడి ముళ్లు కన్పడుట, తాపముగల్గుట, పాచనముగుట, ఉబ్బసముగల్గుట కన్నులనీరుగారుట, విరిచినపెక్కులైయుండుట, జ్వరమధికముగగల్గుట.

61 కంఠకుబ్జనిదానము.

విభ్రాంతి, దాహము, తలవిసురు, మెడకుదియబడుట, అనృతాలాపములు, మాటిమాటికిని లేచుట, మూర్ఛ, దేహము నొప్పిగల్గుట, తెగిపడుదగ్గు, వాంతి, ఎక్కిళ్ళు గల్గుట, శిరోబాధగల్గుట.

62 భగ్ననేత్రనిదానము.

కన్నులు మిక్కిలి తెరువబడుట నీరుగారుట, అనృతాలాపములు, విభ్రమకంపనము గల్గుట.

63 రక్తేష్టి నిదానము.

జిహ్వాపగులుట, పెదవులు పగులుట, నెత్తురు కారుట, జ్వరము అధికముగావచ్చుట, పెదవులెండుట, వణకుగల్గుట. మూర్ఛవచ్చుట, వెక్కిళ్ళువచ్చుట, అనృతాలాపములాడుట, దగ్గుట, శిరఃకంపనము గల్గుట, కంపకము, నాల్క ముళ్ళుదేరి నల్లబడుట.

64 ప్రలాపక సంధికనిదానము.

దేహము కంపించుట, అనృతప్రలాపములాడుట, దాహాధిక్యత గల్గియుండుట, ఒళ్ళునొప్పులు, వెక్కిళ్లు, దగ్గు, మాటిమాటికిని లేచిపోవుట, జ్వరతీవ్రము.

65 జిహ్వక సంధికనిదానము.

తీవ్రగతి ఊపిరివిడుచుట, దగ్గును, తాపమునుగల్గుట, నాల్క ముళ్లుదేరి నల్లబడుట, చెవుడునచ్చుట.

66 అభిన్యాస సంధికనిదానము.

వాతశ్లైష్మాదులు, కలిసియుండును. ముఖమునిగనిగలాడును, అధికనిద్రగల్గును. ఒళ్ళునొప్పులుండును, దాహము, చెమ్మటగల్గును.

67 సాధ్యాసాధ్య సన్నిపాతముల నిదానము.

సై 13 సన్నిపాతములందును 6 సాధ్యములు. 7 అసాధ్యములు.

1 సంధికం 2 తాంద్రికం 3 ప్రలాపం 4 చిత్తవిభ్రమం 5 జిహ్వాకం 6 కర్ణికం ఈఆరున్ను సాధ్యములు.

1 హృద్దాహము 2 అంతకం 3 భగ్ననేత్రసంధి 4 కంఠకుబ్జము 5 శీతాంగము 6 అభిన్యాసము 7 రక్తేష్టి యీ యేడును అసాధ్యములు.

68 సన్నిపాత కాలపరిమితి.

సంధికమునకు 7 దినములు, అంతకమునకు 10 దినములు, హృద్దాహమునకు 20 దినములు, చిత్తవిభ్రమమునకు 21 దివసములు, శీతాంగమునకు15దినములు, తాంద్రికమునకు2ీదినములు, లీకున్న 7దిన

ములు, కంఠకుబ్జమునకు 13 దినములు, కర్ణికమునకు 2 నెలలు, భగ్న నేత్రమునకు 30 దినములు, రక్తార్శికి 10 దినములు, ప్రలాపమునకు 10 దినములు, జిహ్వాకమునకు 16 దినములు, అభిన్యాససంధికి 15 దినములు.

69 సప్తవిధ దోషములకును నిదానము.

తరుణజ్వరాదులలో అపథ్యము చేయుటచేత సప్తవిధములగు దోషములు పుట్టును.

70 సన్నిపాత హేతువులు.

పులుసు, చేదు, క్షారము, వగరు, పరిమళద్రవ్యములు, మైథున్య పచారములు, స్త్రీసంగమము, కోపము, దూరమార్గగమనము, మొదలగు అపథ్యముల చేత నవజ్వరములలో నేదేని దోషము జనించును.

71 జ్వరమునకు హేతువులు.

శ్రీగంధము, కర్పూరము, పూలు, విడెము, పోకలు, ఎర్రి కోకలు, నెయ్యి, బెల్లము, కస్తూరి మున్నగుపరిమళద్రవ్యములు భోజనము, దూదిపరుపు నూత్నవస్త్రములు, గాలిదూరుయింట్లు, స్త్రీస్పర్శ, ఇవి జ్వరాధిక్య హేతువులు.

72 నాడి దొరకనివారు.

తొందపాటు, మూర్ఛ, భ్రమ, దప్పి, అనృత ప్రలాపములు, రొమ్ము నొప్పిగానుండుట, ఇవి అసాధ్యములు.

73 విషమదోష నిదానము.

తరుణజ్వర మధ్యమున స్త్రీసంగమమువలన దోషముపుట్టినచో శరీరమునొచ్చుట, దేహమురగిపించుట, రొమ్ములమంట, అనృతప్రలాపములు, లేచిలేచిపోవుట, కరపాదములు శీతలములగుట, భ్రమగుట.

74 విషమదోష నిదానము.

జ్వరము, తాపము, నాడితీవ్రమై వక్రగతిగనడచును. కడుపులో మంట, చెమ్మట, మూర్ఛగల్గినచో విషమదోషము.

75 విషమశీతనిదానము.

దినమునకు 2, 3, సార్లు చలి వణకుపుట్టుట, శిరస్సుబాధ, జిహ్వాకఠినమై, ముళ్ళుగల్గియుండుట.

76 పిత్తజిహ్వానిదానము.

జిహ్వా పచ్చబడి తడియారుట, నాల్క ముళ్లుగల్గియుండుట, జ్వరము, భ్రమ, మూర్ఛగల్గి దగ్గు తెగిపడును.

77 రక్తజిహ్వకదోషము.

జిహ్వా ఎర్రబడి, ముండ్లుగల్గి తడిగానుండుట, జ్వరము, దాహము గల్గుట.

78 కర్ణికజిహ్వకనిదానము.

జిహ్వా నల్లనైపిడుకవలె ముండ్లుగల్గియుండుట, లేచిపోవుట, భ్రమగల్గుట, ఉబ్బసము, స్వేదముగల్గుట.

79 పై 7 దోషములకు నిదానము.

15 దినములు 7 దినములు ఈరెండును ఈదోషాలకు పరిమాణము.

80 అతిసారనిదానము.

అతిసారము, గురు, తీక్ష్ణద్రవ్యములవల్లను, వేడివల్లను, కారమువల్లను, శీతలద్రవ్యములవల్లను, శాకములవల్లను. మాంసమువల్లను, ఉడుకునీళ్ళవల్లను, పచనదోషములవల్లను, అతిసారములు పుట్టును. దీనికి లక్షణము—మలముమరుగుగట్టిపడును. కడుపునను, బొడ్డుకిందను నొచ్చుట, కొంతగట్టిమలము వెళ్లును. ఇది అతిసారము.

81 వాతాతిసారనిదానము.

మలము ఎట్టిగానుండును. నురుగులుగట్టి విసుచుట, అప్పుడప్పుడు కొంచెము జిగురుతో వెళ్లును.

82 పిత్తాతిసారనిదానము.

మలము ఎర్రగాను పచ్చగాను ఉండును. నురుగుకట్టును. మి గురుపడును. దాహముగల్గును, కడుపుకుట్టును. దాహము తరుచుగా అగును. స్వేదముగల్గును, మూర్ఛగల్గి పెదవులెండును.

83 శ్లేష్మాతిసారనిదానము.

నురుగుతోకూడిన చిక్కనితెల్లనిమలముగల్గును. దగ్గువచ్చును. ఎగపోతగానుండును. సరిగారాకుండును. సన్నగాకటుపుకుట్టును.

84 జ్వరాతిసారనిదానము.

జ్వరమువచ్చుట, తాపముగల్గుట, కడుపులోనొప్పి, అరుచి, రోత, పారుట, బంకగాని రక్తముగానిపడుట.

85 దోషాతిసారనిదానము.

అంతర్దాహము, బహిశ్శీతము, చేతులుకాళ్లు చల్లగానుండుట, మృషాలాపములు, వాంతి, వెక్కిళ్లు, దగ్గు, పారుట, దేహకంపనము, ఉబ్బు, అలసట, నిదాభావముగాని, నిద్రగాని, నెత్తురు, బంకపడుట, కుట్టుగల్గుట, చెమ్మటఉండదు.

86 రక్తాతిసారనిదానము.

మలము ఆముదమువలెగాని, అతిరక్తముగాగాని, మాంసము వలెగాని, తేనెవలెగాని, దుర్గంధమువలెగాని, వెళ్ళినచోఅసాధ్యము.

87 అసాధ్యాతిసారనిదానము.

మలము మిశ్రివర్ణముగాగాని, అతిరక్తముగాగాని, తేనెవలెగాని, కంపుగాగాని ఉన్నచో అసాధ్యాతిసారము.

భస్మములు,

88 లోహభస్మము.

శుద్ధియైన రావడినూరి నేరేడుచెక్కతోతీసిన రసమున 2 జాములువండవలెను. పిదప ఉసిరికపప్పురసమున, చింతాకురసమున,ములగ జిగురురసమున, ఆవుపంచితమునను, ఈ రసాల నొక్కొక్కసారి నూరి ఉడుకబెట్టవలెను. పిమ్మట వాని నన్నిటిని, కలియనూరి మూసలో పోసి గజపుటము పెట్టినచో భస్మమగును.

89 లోహసిందూరము.

శుద్ధియైన లోహము కరక, తాడి, వుసిరికలరసముతో మర్దించి గజపుటముపెట్టి, పిదప మరిపాలతో మర్దించి, జిల్లేడుపాలతో 7 దినములు మర్దించి గజపుటంపెట్టవలెను. ఇట్లు 7 పుటములు పెట్టినపిదప, లోహసిందూరభస్మమగును.

90 నాగభస్మము.

ఒక పెంకులో సీసముబోసి, అడ్డసరపు ఆకురసముపోసినను, అడ్డసరపుకట్టెలను వేయించినను సీసము భస్మమగును.

91 నాగసిందూరము.

పై సీసభస్మము అడ్డసరపు ఆకురసమును, వాముర సమును, బూడలపాకురసమునను 10 మారులు వేయించి తమలపాకులరసాన 10 సార్లు వేయించి ఒక గజపుటము పెట్టితే సిందూరమగును.

92 వంగభస్మప్రకారము.

ఉత్తరేణికట్టెలను, తగరమును మంగలములో వేయించినచో తగరభస్మమగును. ఆభస్మమును, నిమ్మపండ్లరసున మర్దించి 3 గజపుటములు పెట్టినట్లయిన, సిందూరగుగును.

93 ఇంకొకవిధము.

శుద్ధియైన తగరమును రేకులుగాచేసి, మోదుగచెక్కరసముతో అరదళం మెత్తగానూరి, తగరపురేకులకుపూసి, వజ్రమూసలో 1 పుటముపెట్టితే భస్మమగును. ఆభస్మం సీసమువలెవేయించినయెడల సిందూరమగును.

94 తామ్రభస్మము.

శుద్ధియైన రాగిరేకులను, సరిగాగంధకం, జిల్లేడుపాలతోనూరి దానిని రాగితో సమముగానుంచుకొని, రాగిరేకులకుపూసి మూకుడులోనుంచి, చీరమన్నుతో,1 పుటముపెయగా భస్మమగును. ఆభస్మము ఆవుపాలను, ఆవునేతిని, కలబందరసానను, త్రిఫలకషాయమునను, మర్దించి మరి 4గజపుటములు పెట్టినచో,ఛర్దిదాహాలుమున్నగుతామ్ర దోషములు నశించును. శుద్ధభస్మము చిక్కును.

95 స్వర్ణభస్మము.

శుద్ధియైన బంగారపురేకులువేసి, నిమ్మఖండ్లపులుసు, హేమాక్షీకమున మర్దించి పలుచని రేకులు మూకుడులోపెట్టి, మూతవేసి చీరమన్నుతో 1 గజపుటం.

96 సువర్ణసిందూరము.

పైవిధమున తయారయిన భస్మమును, జిల్లేడుపాలను రావిచెక్కరసముతోను మర్దించి, సువర్ణభస్మముతో సమమైన, మెత్తగానూరిన యింగిలీకమును, దూలదామర వేళ్ళరసముననను,హంసపాదాకురసమునను, 4 సార్లుమర్దించి ఏరుపిడకలతో 5 గజపుటములు పెట్టినయెడల సువర్ణసిందూరమగును.

97 ఇంకొక విధము.

శుద్ధియైన సువర్ణమును రేకులుగాజేసి, చెరుకురసముతోసి,గంధకమునూరి, రేకులకు పట్టించి వాని నెండబెట్టి, ఇట్లు 7 సార్లు పూసి

యెండబెట్టవలెను. తరువాత ఆరేకులు మూకుడులోనుంచి, రెండు కోకమన్నులుపూతపూసి, గజపుటంపెట్టిన వెనుక మర్దనాచేసి,అందు 4 వపాలు, గంధకముముపెట్టి వెనుకటివలెనే గంధకం చెరుకు రసమున నూరి పూసి, ఈచెప్పినతీరుగనే 3 గజపుటములు పెట్టిన, సువర్ణభస్మమగును. అది క్షయరోగముల కిచ్చేది.

98 రజితభస్మము.

శుద్ధిచేసిన వెండి రేకులుగాచేసి, కాకమాక్షికంనూరి,మెత్తగా నూరిన కాకమాక్షికం. వెండిరేకులకు ఆరగా ఆరగా పూసి, ఆరేకులు వజ్రిపుమూసలోపోసి, ఏరుపిడకలను 1 గజపుటం పెట్టినచో రజితభస్మమగును. ఇదికాక స్వర్ణభస్మమువలె చేసిననురజితభస్మమగును.

99 రజితసిందూరము.

పైనతయారుచేసిన రజితభస్మమునకు సమముగా ఇంగిలీకముపెట్టి తుమ్మచెక్కకషాయమున మర్దించి పిదప జిల్లేడుపాలను మర్దించి తరువాత, మరిపాలనుమర్దించి పిదప దూలతామర వేళ్ళరసమున మర్దించి పిదప పానకపుసీళ్ళను మర్దించి ఒక్కొక్కమారుకొలిమినిగాని, గజపుటములుగాని గజపుటములుపెట్టవలెను. ఇట్లు 7పుటములుపెట్టగా రజితసిందూరమగును. అది అఖిల క్షయరోగములకు నివారకము.

100 కంచుభస్మము.

శుద్ధియైన కంచును రేకులుచేయించి, కత్తిరించి, 6 మార్లుజిల్లేడుపాలనెండించి, వజ్రపుమూసయందిడి, 7పుటములు యేరుపిడకలతోనుంచి పుటము పెట్టవలెను.

101కంచుసిందూరము.

పైవిధముగా తయారైన భస్మములో సగభాగము ఇంగిలీకముపెట్టవలెను. ఇంగిలీకమున సగముగంధకముపెట్టవలెను. గంధకము సగము శుద్ధిచేసిన రసముపెట్టవలెను. మరిపాలతో మర్దించవలెను.

తరువాత హంసపాది ఆకురసముతో మర్దించవలెను. పిదప రావిచెక్క-కషాయమున మర్దించవలెను. తరువాత మోదుగ చెక్కరసముతోను దూలదామరవేళ్ళరసముతోను నిమ్మపండ్లపులుసుతోను క్రమముగా మర్దించవలెను. పిదప మూసలోనుంచి 7 గజపుటములు పెట్టినచో కంచుసిందూరమగును.

102 కాంతభస్మము.

శుద్ధియైన కాంతమునకు 4వ పాలు గంధకం నేసి, జిల్లేడుపాలతో మర్దనచేయవలెను. తరువాత కొమ్మునపిండి పసరుతోమర్దనచేసి, పిదప మోదుగ చెక్కరసముతో మర్దించి, ఒక్కొక్క మర్దనాకుఒక్కొక్క పుటముచొప్పున 3 గజపుటములు పెట్టినచో కాంతభస్మమగును.

103 కాంతసిందూరము.

పైభస్మములో సగం ఇంగిలీకంపెట్టి, దూలదామరవేళ్ళరసము సమర్దనాచేసి, ఎర్రమన్నుతో మూసచేసి, అందులో మర్దనాచేసిన కాంతంపెట్టి పిదప కోకమన్ను వేసి, 3 గజపుటములు పెట్టవలెను.

104 ప్రవాళభస్మము.

శుద్ధియైన పగడములు, జిల్లేడుపాలలో 3 రోజులు భావనచేసి 1 గజపుట మిడవలయును.

105 ముక్తికభస్మము.

శుద్ధియైన ముత్యములు తెల్లములగపండ్లరసమున భావనచేసి మూకుడులోపెట్టి కోకమన్నులిచ్చి 1 పుటంపెట్టగా శుద్ధభస్మమగును.

106 వజ్రభస్మము.

శుద్ధియైన వజ్రములు నల్లేరురసమున 1 దినము నానవేసి, వజ్రపు మూసలోనుంచి కోకమన్నువేసి ఏరుపిడకలతో 1 పుట మియ్యవలెను.

107 మరకత భస్మము.

నేలగుమ్మడి దుంపలో మరకతము ఉంచి, కోకమన్నులిచ్చి కుక్కుట పుటము పెట్టి సాంగశీతలాన ఉంచవలెను.

108 నీలభస్మము.

శుద్ధియైన నీలములు లక్ష్మివంజి ఆకురసమున 8 ఝాములు నాననిచ్చి వజ్రీపుమూసలో ఉంచి కొలిములో ఊదవలెను.

109 రత్నభస్మము.

శుద్ధియైన రత్నములు జిల్లేడుపాలలో 3 రోజులు భావనచేసి, మూకుటబోసి 3 చీలనున్నలిచ్చి ఏరుపిశకలతో పుటము పెట్టవలెను.

110 పుష్యరాగభస్మము.

శుద్ధియైన పుష్యరాగములు కొమ్మునపిండి, ఆకురసమునానానిచ్చి, మూకుటబోసి, వెరొకమూకుమూసి, కోకమన్నులిచ్చి, కొలిమిని ఊదినచో భస్మమగును.

111 గోమేధిక భస్మము.

శుద్ధియైన గోమేధికములు నల్లఉమ్మెత్తాకు రసములోనానిచ్చి కొలిమిని ఊదవలెను.

112 వైడూర్యభస్మం.

శుద్ధియైన వైడూర్యములు కొమ్మునపిండి ఆకురసమున మర్దించి కొలిమినికాల్చి, వజ్రీపుమూసనువేసి, మంచి అగ్నిలో 1 గజపుట మిడవలయును.

అభ్రకములు.

113 అభ్రక సాధనము.

అభ్రకము పార్వతీదేవి వీర్యము వలన జనించినది. ఇది 4 విధములు.

1. మండూకాభ్రకం. 2. వజ్రాభ్రకం. 3. నాగాభ్రకం. 4 పినాకాభ్రకం.

114. అభ్రకముల భేదాలు.

మండూకాభ్రకం అగ్నిపైవేసిన ఎగసి ఎగసి కూలును, వజ్రాభ్రకము అగ్నిపైవేసిన పొగసిపోవును. నాగాభ్రకం అగ్నిపైవేసిన పామువలె నగును. పినాకాభ్రకము అగ్నిపైవేసిన ఎట్టెటైకాలును.

115 అభ్రకగుణవివరము.

1. మండూకాభ్రకము—రోగకారి.
2. వజ్రాభ్రకము—సర్వరోగహరము.
3. నాగాభ్రకము—శ్లేష్మకారి.
4. పినాకాభ్రకము—వాతకారి.

116 అభ్రకముల 4 వర్ణములకు గుణములు.

1. రక్తాభ్రకము—వాతకారి.
2. శ్వేతాభ్రకము—ఉష్ణకారి.
3. పీతాభ్రకము—శ్లేష్మకారి.
4. కృష్ణాభ్రక—సర్వరోగహారి.

117 అభ్రకనవనీతము.

కలిలో 3 దినములుదాక కృష్ణాభ్రకమును నాననిచ్చి ఎండబెట్టి రోట దంచి, చూర్ణముచేసి దానిని తిరిగి కలిలో నాననిచ్చి, మూతి

వెడల్పుగల క్రొత్తబానతెచ్చి, క్రొత్తకోకతోవాసినగట్టి, దానిమీద వానబోసిన అభ్రకము పెట్టి దానికి సగముదాక కలిపోసి మర్దించిన క్రిందికిదిగి అభ్రకసవనీతమగును.

118 అభ్రకసిందూరము.

అభ్రకనవనీతము ఆవునేతియందును, ఉలవకట్టులోను, జిల్లేడు పాలలోను, మట్టిపాలలోను, మర్దనాచేసి, ఒక్కొక్కటే 3 పుటాలు పెట్టిన తరువాత తులసి, దుష్టుపు, గానుగు, ముల్లుగోరంటు, జిల్లేడు ముల్లుమోదుగుచెక్క, రావిచెక్క, పొన్నగంటి, గజ్జేరి, పిల్లిపెసర, నేల తాడిదుంప, ఉత్తరేణి, మర్రిపాలు, పిన్నసర్పాక్షి, వాకుడు, నల్లకలువ దుంప వావిలిఆకు, బోడసరం, అక్షసరం, పెన్నేరుదుంపలు, కలబంద కలివెందాకు, నేలగుమ్మడి, తెల్లపుప్పి, మూరేడుగింజలపైలము, మునుగువేరుచెక్క, తొగరుదుంపరసం, వీనిని మర్దించుచు ఒక్కొక్కరసమునకు ఒక్కొక్కటిగా, 32 పుటములుపెట్టి, మర్రిఊడల రసము, అల్లపు రసము, నిమ్మపండ్లరసము, తుంగముస్తెలరసము, పసుపు, ఉస్తికూర రసము నూరిఉంచి దానితో 10 గజపుటములు పెట్టవలెను.

119 అభ్రకసాధనం.

శుద్ధియైన అభ్రకం జిల్లేడాకురసముతో మర్దించి వజ్రపు మూసలో ఊది, జిల్లేడాకు రసముత్తో నూరి తిరిగి ఊదవలెను.

శుద్ధులు.

120 తామ్రశుద్ధి:—రాగిని సన్నరేకులుగా కత్తిరించి ఎర్రగా కాలనిచ్చి ఉలవకట్టులో చల్లార్చి కలబందరసములో కుళ్ళ వేయవలెను. పిదప ఇంకొకనారికాచి చింతాకురసమున చల్లార్చి పుల్లచల్లలో

చల్లార్చవలెను. పిదపపొన్నగంటిఆకురసమునచల్లార్చవలెను. ఒక్కొక్క-దానిలో 7 సార్లు తాడింపగా తామ్రము శుద్ధియగును.

121 సువర్ణశుద్ధి:—సువర్ణమును ఎర్రమంటిలో పొదిగి కాల్చిన శుద్ధియగును.

122 రజితశుద్ధి:—రేకులుగా చేయబడిన వెండిని గొట్టికాక రాకు రసమున 7 సార్లు కాల్చి చల్లారనీయవలెను.

123 కంచుశుద్ధి:-చింతాకు పసరులో కంచును 3 సార్లు దాలన చేసి ఉలవకట్టులో చల్లార్చవలెను.

124 కాంతశుద్ధి:—కాంతం నిమ్మపండ్లపులుసులోను, కలిపులి చల్లలోను ఒక్కొక్క-మారు నానవిచ్చి రెండేసి గడియలు ఎండబెట్టి వలెను.

125 విద్రుమశుద్ధి:—పగడములు నిమ్మపండ్లపులుసులో 1 దినము భావనచేయవలెను.

126 మౌక్తికశుద్ధి:—ముత్యములు తెల్ల వుప్పిపండ్ల రసమున నైనను, కుంకుడుపండ్లరసమునైనను, చింతపండు పులుసునైనను 2 రోజులు నానబెట్టవలెను.

127 వజ్రశుద్ధి:—వజ్రములను అశ్వమూత్రమున 3 దినములు ఎండించవలెను.

128 మరకతశుద్ధి:—మరకతమును నేలగుమ్మడిదుంపలోనుంచి కోకమన్నులిచ్చి కుక్కుటపుటముపెట్టి సాంగశీతలాన నుంచవలెను.

129 నీలశుద్ధి:—నీలములు గాడిదిగంతలోపోసి పూర్తిగా 1 దినము భావనచేయవలెను.

130 మాణిక్యశుద్ధి:—మాణిక్యములను అశ్వమూత్రమున 3దినములు ఎండబెట్టవలెను.

131 పుష్యరాగశుద్ధి:—పుష్యరాగములను మేకపుచ్చగోమూ1జా మునానానీయవలెను.

132 గోమేధికశుద్ధి:—గోమేధికములను అశ్వమూత్రమున 3 రో జులు నానవిచ్చి పిదప నేలగుమ్మడిదుంప రసమున నానసీయవలెను.

133 వైడూర్యశుద్ధి:—వైడూర్యములను 1 దినం అశ్వమూత్ర మున నానవిచ్చి గుమ్మడికాయరసమున నానసీయవలెను.

134 అభ్రకశుద్ధి:—కృష్ణాభ్రకమును ఎర్రగా 7 నాళ్లు దాక లో వేయించి మూత్రమున చల్లార్చుచుండవలెను.

135 మశిలశుద్ధి:—మశిలను పన్న లోకలో మూటగట్టి, మేకపుఎగరమున 3 నాళ్లు లోలాయుత్రమున వుండవలెను.

136 హరిదళశుద్ధి:—సన్నగాకత్తిరింపబడిన హరిదళమును గుడ్డలమూటగట్టి, గోమూత్రమునలైనను, కలిలోనైనను, 3 రోజులు నన్నపుచువేసి లోలాయుత్రమున వండవలెను.

137 కపర్దికశుద్ధి:—పొడిగాచేసిన కపర్దిని, గుడ్డను ముడివేసి నర మూత్రమున 7 జాములు ఉడికించిగాని, గోమూత్రమున 2 జాములు వండినగాని శుద్ధియగును.

—: ఇంకోక ప్రక్రియ :—

నెయ్యి గరిటెలోపోసి 7 పొంగులు పొంగి చనవలెను.

138 విమళనశుద్ధి:—విమళనమును పసులగొట్టి సన్నబట్టను మూటగట్టి, గొత్తెపంచితము, కలి, అరటిపండు వీటిలోనొక్కొక్కటి 4 జాములు లోలాయుత్రమున ఉడికించవలెను.

139 మాక్షికశుద్ధి:—మాక్షికమును పాలెత్తో పిప్పసుగునట్లు మర్దించి జముగుగుడ్డనుమూటగట్టి, ఒకనాడు పాలవక్కలసను,ఒకనాడు ఆవుపంచితమునను, ఒకనాడు, కలితో 3 రోజులు, లోలాయుత్రము న వండవలెను.

140 ఉల్లిపాషాణము శుద్ధి:—ఉల్లిపాషాణము చూర్ణముగా చేసి, గుడ్డలోకట్టి, సున్నపునీళ్లతో 1 దినం డోలాయంత్రమున వండవలెను.

141 గౌరీపాషాణము శుద్ధి:—గౌరీపాషాణమును నిమ్మరసము ననూరి, ముద్దగాజేసి, జముళుగుడ్డలోగట్టి, సున్నపునీళ్ళతో డోలాయంత్రమున 2 జాములు నండవలెను.

142 ఇంగిలీకముశుద్ధి:—ఇంగిలీకమును చనుబాలతోగాని, నిమ్మపండ్లరసమునగాని మర్దించవలెను.

143 వెలిగారముశుద్ధి:—నిప్పులమీద వెలిగారం పొంగించిన శుద్ధియగును. అట్లుకాని-చో కలిపోసిమైన నూరవచ్చును. లేదా నిమ్మ పండ్లరసమున మర్దించవచ్చును.

144 మైలతుత్తంశుద్ధి:—మైలతుత్తములో పెరుగుపోసి నూరి పెంకులో వెచ్చచెయవలెను.

145 పాలతుత్తంశుద్ధి:—పాలతుత్తం పొడిచేసి, మూటగట్టి, సున్నపునీళ్లతో డోలాయంత్రమున వండవలెను.

146 గంధకం శుద్ధి:—గంధకం ఆముదముపోసి, ఇనుపచిప్ప లో ఉడికించినగాని, మేకపాలతో ఉడికించినగాని శుద్ధియగును.

147 నాభిశుద్ధి:—కత్తిరించిననాభిని, గోమూత్రమున గాని, మేకమూత్రమునగాని, 3 రోజులు భావనచేసి ఎండబెట్టవలెను.

148 నేపాళముశుద్ధి:—పైనపొట్టుతీసివేసి అవుపేడను 1జాము వుడికించి, వానినితీసి, లోపల ఉన్నఆకులను ఒలిచివేసి నేతిలో వేయించి పిదప ఆవుపాలలో ఉడికించినశుద్ధియగును.

149 అమిలెలశుద్ధి:—అమిలెలు కొబ్బరి కాయనీళ్లలో పోసి. ఒకజాము నండవలెను. ఇదినేపాళము వలెకూడ శుద్ధియగును.

150. వుల్లిపాషాణముశుద్ధి—తేనెతో 1 జాము ఉడికించవలెను

151. గుగ్గిలము శుద్ధి—గుగ్గిలము గుడ్డనుకట్టి, త్రిఫలకషాయమున కాచి, 2 జాములు డోలాయంత్రమున ఉడికించవలెను.

152. సైంధవలవణశుద్ధి—కలితో భావనచేసినను, మేకపంచితమున ఇగురునట్లుడికించినను సైంధవలవణము శుద్ధియగును.

153. సవర్చలవణశుద్ధి—ఆవుపంచితమున నాస్చి ఉడికించవలెను.

154. బిడాలవణశుద్ధి—చలతోతడిపి, ఎండించినగాని, గోమూత్రమున తడిపి ఎండించినగాని శుద్ధియగును.

155. సద్యఃక్షారశుద్ధి—సద్యఃక్షారము కలిపోసి 3 గడియలు మర్దనాచేసినగాని, మేకపంచితమున 3 గడియలు మర్దనా చేసినగాని శుద్ధియగును.

156. యవక్షారశుద్ధి—పసిగడుగున మర్దించి 1 గడియఎండించవలెను.

157. కాచలవణశుద్ధి—చింతాకు రసమున తడిపి ఎండబెట్టవలెను.

158. శిలాజిత్తుశుద్ధి—శిలాజిత్తు కలువదుంప రసములోపోసి 1 జాము మర్దించి ఎండబెట్టవలెను.

159. కర్పూరశిలాజిత్తుశుద్ధి—తామర తూండ్లరసమున గాని, కలబంద రసమునగాని, 1 జాముసేపు మర్దనాచేయవలెను.

160. బోళకశుద్ధి—దర్భబోళంగాని, తెల్లబోళంగాని, 1 జాము కలితో మర్దనాచేసి ఎండబెట్టవలెను.

161. టంకణశుద్ధి—తామ్రాకుర రసమున, 1 జాముమర్దించి ఎండ బెట్టవలెను.

162 మ స్తకిశుద్ధి—నిమ్మపండ్ల పులుసునగాని, నూనవపంచిత మునగాని, 1 జాముమర్దించవలెను.

163 గజపెప్పళ్ళశుద్ధి—కలితోగాని, గొర్రిమూత్రముతోగాని, 1 జాము భావనచేయవలెను.

164 ఉమ్మెత్త గింజలశుద్ధి—నిమ్మపండ్లరసమున 1 జామునానవేయవలెను.

165 ముసిడి గింజలుశుద్ధి—చిర్రివేళ్లరసమున 1 జాము ఉడికించవలెను.

166 శొంఠిశుద్ధి—శొంఠిమూల చెక్కతీసి, రాతిపుస్తముపూసి ఎండబెట్టవలెను.

167 పిప్పళ్ళశుద్ధి—చిర్రిమూలపు వేళ్లరసమున 1 జామునానిచ్చి ఎండబెట్టవలెను.

168 మిరియాలశుద్ధి—పులిచల్లగోనాన్ని పెంకుగోవుడికించవలెను. లేదా 1 జాముపులిచల్లగో నానబెట్టవలెను.

169 వాము శుద్ధి—సున్నపునీళ్ళలో 1 జాము నాన్పవలెను.

170 జీలకర్రశుద్ధి—నల్లజీలకర్రగాని, తెల్లజీలకర్రగాని, 2 జాములు ఎండబెట్టి, కొంచెము వేడిచేయవలెను.

171 లోహశుద్ధి—పొడిగారాచి,అరపడినూనెలో ఉడికించిపిదప నీళ్ళలో కడిగి, తుమ్మచెక్కరసాన వండి 1 జాము ఎండబెట్టవలెను.

172 నాగనంగశుద్ధి—నూనెలో 7 సార్లు, ఆవుపంచితమున 7 సార్లు, కలిలో 7 సార్లు, ఉలవకట్టులో 7 సార్లు, జిల్లేడుపాలలో 7 సార్లు, మేకపాలలో 7 సార్లు, కరిగిపోయవలెను.

173 రససిందూరము చేయువిధము

శుద్ధిచేసిన రసం 1 పాలు, గంధకం1పాలు, ఈరెంటికిన్న4వపాలు నవాసాగరంపేసి చూర్ణముగా మర్దించవలెను. ఆ చూర్ణము గాజు

కుప్పెలో పెట్టి, రాతిబలపపు దిమ్మచేసి గాని, ఇసుక నూరి దిమ్మగా చేసిగాని కుప్పికి పెట్టవలెను. దానిమీద చీరమన్ను లేయ్యనలెను. క్రొత్తకడవతెచ్చి అడుగున వెండిటంకమంత రంధ్రము చేయవలెను, రంధ్ర సమీపమున కొప్పిపెట్టి, ఆకుప్పిమూసి, దానిచుట్టూ ఒకమానెడు ఉప్పుపోసి, దానిపైనిండా ఇసుకపోసి, కడవకు వాసినవేసి కోకచున్ను లిచ్చి తామరపువ్వంత మంటవేసి 12 జాములు వండవలెను. గాలిలేని చోట పొయ్యిపెట్టవలెను.

174 ఇంకొక ప్రక్రియ.

రసగంధకములను శుద్ధిచేసి, సమభాగములుసూర్చి, హంస పాది ఆకురసమున 8జాములుమర్దించి మాత్రలుగాచేసి ఎండనిచ్చిగాజు కుప్పెలోపోసి అందుకుకోకనున్ను ఇచ్చి, ఒకకొత్త కడవకు క్రిందుగా వెండిటంకమంత రంధ్రముచేసి, కుప్పిపెట్టి, కుప్పిచుట్టను ఉప్పుపోసి, దానిపైనఇసుకపోసి, కడవమూతిమూసి, కోకమన్నుయిచ్చి, 12జాము లు తామరపుర్వ్వ ప్రమాణపు మంటతో పొగపోకుండ వండవలెను. సాం గశీతలమునసుంచి ఔషధమునకు 6వ పాలు శుద్ధిచేసిన రసనాభిపెట్టి, నాభికి సమమైన ఎత్తు మిరియాలుపెట్టి, చూర్ణముచేసి, అనుపానముతో గురివెందగింజ ఎత్తువాడవలెను.

175 దశవిధాగ్నికుమారముల పేర్లు.

1 రసభూపతిరాజాగ్నికుమారము 2, నవలోహాగ్ని కుమారము 3 రత్నాగ్నికుమారము 4 సిద్ధాగ్ని కుమారము 5 లఘ్వగ్నికుమారము 6. మహదగ్నికుమారము, 7. ప్రతాపాగ్నికుమారము, 8. త్రాణాగ్ని కుమారము, 9. దివ్యాగ్నికుమారము, 10. ఉత్తమాగ్ని కుమారము.

176 రసభూపతి రాజాగ్ని కుమారరసము.

శుద్ధిచేసినరసము, గంధకము, నాభి, ఉక్కు-రాపొడి, రాగిరేకులు, నలిగాచేసి, సమాంశాలు కూర్చి, హంసపాదాకురసంతో 3 రోజులు మర్దనాచేసి, దానిని గాజుకుప్పెలోపెట్టి, కుప్పెకు చీరమన్నులిచ్చి, కుండలోనుంచి క్రింద మీద ఇసుక పోసి, మధ్య కుప్పెపుంచి, సన్నమంటవేసి, 12 జాములు వండి, సాంగశీతలంగాదించి అల్లపురసంతోమర్దించి కణికగట్టి అల్లపురసముతో మినపగింజంత ఇవ్వవలెను. సన్నిపాత జ్వరములు నివారించును.

177 నవలోహాగ్ని కుమారరసము.

శుద్ధిచేసిన పాదరసం, బంగారం, వెండి, తగరము, సీసము, రాగి, కంచు, ఇత్తడి, సత్తు, వీని భస్మములు సరిగా తూచి, జిల్లేడు వేళ్ళ కషాయముతో 5 రోజులు మర్దించవలెను. తరువాత గాజుకుప్పెలో ఉంచి, కుప్పెకు చీరమన్నులిచ్చి, వాలుకాయంత్రమున సన్నమంటమీద 12 జాములు వండుచేసి సాంగశీతలముగాదించి చూర్ణముగానూరి, గుడువెందగింజంత అనుపాన విశేషములతో పుచ్చుకోవలెను.

178 రత్నాగ్నికుమారరసము.

శుద్ధిచేసిన పాదరసం, సముద్రపుపుప్పు, కాచలవణము, బిడాలవణము, సైంధవలవణము, నవరత్న భస్మములు, సమభాగములు చేసి, పులిమిరి చెక్క-రసముననున్ను, చిత్రమూలపు వేళ్లరసమునను 2 రోజులు మర్దనాచేసి, గాజుకుప్పెలోఉంచి, కోకపున్ను యిచ్చి వాలుకాయంత్రమున 6 జాములువండి, సాంగశీతలమున పుంచి, అనుపానములతో ఇవ్వవలెను. ఇది సర్వరోగహారి.

179 సిద్ధాగ్ని కుమారరసము.

శుద్ధిచేసిన పాదరసమును, అమరశిలగంధకమును, వెలిగార మును, సమభాగములుకూర్చి జిల్లేడాకు పసరున మర్దనాచేసి, చిన్న ఉండలుగాచేసి, వజ్రిపుమూసలో పోసి 7 చీరమన్నులిచ్చి ఆమూస ను చిన్న చట్టిలోఉంచి, కిందను ఇసుకపోసి, మూకుడుమూసి, కో కమన్నిచ్చి నేలలోగుంటచేసి పిడకలతోనింపి, అచట్టిని అందులోవుం చి, గజపుటము వేయవలెను.

180 లఘ్వగ్నికుమారరసము.

శుద్ధిచేసిన పాదరసమును, వెలిగారమును, అమరశిలగంధక మును, హరిదళమును, మణిశిలను సమభాగాలుచేసి హంసపాదిఆకు రసమునమర్దించి గాజుకుప్పెలోఉంచి కోకమన్నులిచ్చి వాలుకాయం త్రమున 6 జాములు వంటచేసి, సాంగశీతలానదించి, అనుపానముల తో గురివిందగింజ ఎత్తుమాత్రము ఇవ్వవలెను.

181 మహదగ్ని కుమారరసము.

శుద్ధిచేసిన పాదరసము, వసనాభి, అభ్రికము, గంధకము, తాళకము, ఇంగిలీకము, వుల్లిపాషాణము, తామ్రిభస్మము వీనిని, న మముగ గుంటగలిజఆకు రసమునమర్దించి గాజుకుప్పెలోనుంచి, చీర మన్నులిచ్చి వాలుకా యంత్రమున సన్నమంటను, 1 దినమువండి సాంగశీతలముగాదింపి, శెనగ గింజలంత అనుపానముతో సేవించ వలెను.

183 పరితాగ్ని కుమారరసము.

శుద్ధిచేసిన పాదరసము, తామ్రిభస్మము, వసనాభి, మిరియాలు శొంఠి, సద్యఃక్షారము, సముద్రపు ఉప్పు, సవర్చలవణము, సైంధ వలవణము, బిడాలవణము, కాచలవణము, వీనిని, సమభాగములు కూర్చి అల్లపురసమున మర్దనాచేసి, గాజుకుప్పెలోనుంచి, చీరమన్ను

లిచ్చి, వాలుకాయంత్రమున సన్నమంటమీద 1 రోజువండి, 10 పాళ్ళు శుద్ధి చేసిన వసనాభిఉంచినూరి, గురివిందగింజంత, అనుపానముల తో పుచ్చుకొన్నచో ఇదిసర్వరోగ హారి.

183 దివ్యాగ్నికుమారరసము

నాభి, రసము, అభ్రకము, గంధకము, వీనినిసమభాగములు గాకూర్చి, పర్పాటకమున 3 జాములు మర్దనాచేసి మూత్రలుకట్టి వజ్ర పుమూసలోవేసి 1 భూపుటంపెట్టి, సాంగశీతలానతీసి, కల్వములో ఉంచి చేపచేదున్ను, నెమలిచేదున్ను, పెట్టి మర్దించి అనుపాన విశే షాలతో పుచ్చుకొన్నచో సర్వరోగహారి.

184 ఉత్తమాగ్ని కుమారరసము.

శుద్ధిచేసిన పాదరసము, అభ్రకభస్మము, కాంతభస్మము, లో హభస్మము, తామ్రభస్మము, వసనాభి, ఇవి సమానముగా హంస పాది ఆకురసమున మర్దనాచేసి, మూత్రలుకట్టి ఆరినపిదప గాజుకుప్పె లో ఉంచి, చీరమన్నులిచ్చి వాలుకాయంత్రమున 4 జాములు వండి, చల్లారనిచ్చి, మర్దనాచేసి, మినపగింజలంత అనుపానములతో 13 స న్నిపాతములకు ఈయవచ్చును, ఇచ్ఛాపథ్యము, దాహమునకు కొబ్బ రినీళ్లు, చెరుకు, బెల్లపుపానకము, ఇయ్యవలెను.

185 భూతేశ్వరరసము.

శుద్ధిచేసిన పాదరసము, వసనాభి, గంధకము, నేపాళాలు, ఇంగిలీకం, సమాంశాలుకూర్చి, చిత్రమూలపు వేళ్ళకషాయమున మర్దించి 1 దినము డోలాయంత్రమున పక్వముచేసి, చేపచేదుకట్టున 1 ఝాము మర్దనాచేసి, పిదప బ్రహ్మజెముడుపాలలో మర్దించి కరా టానపెట్టి, అల్లపురసమున మినపగింజంత పుచ్చుకొన్నచో జ్వరహర ము. జిల్లేడువేళ్ళకషాయము అనుపానముచేసి యిచ్చినచో సన్నిపాత ములు హరించును. దాహమునకు ఆవుమజ్జిగ. పథ్యం, పెరుగువంటకం.

186 త్రిపురాంతకరసము.

రసం, గంధకం, అభ్రకం, ఈమూడున్నూ సమభాగములుగా చేసి కల్వములో గుంటగలగరాకుతో మర్దనాచేసి, మాత్రలుచేసి, ఆరబెట్టి, వజ్రపు మూసలోపోసి, కుక్కుటపుటముబెట్టి, సాంగశీతలానతీసి ఆతరువాత చేపచేముకట్టుతోను, మేకచేముకట్టుతోను, అడవి పందిచేముకట్టుతోను, ప్రతిచేదున జాములు మర్దనాజేసిన సకల జ్వరములు నశించును. పథ్యం, చల్లవంటకం, దాహము పంచదార పానకము.

187 కాలకంధరరసము

రసగంధకాలు, పెలిగారం, పిప్పళ్లు, ఉమ్మెత్తవిత్తులు, మణిశిలనసనాభి, సమాంశములుగాకూర్చి హంసపాది ఆకుతో మర్దించి, మూకుటఉంచి, పైన వేరొక మూకుడు మూసి, చీరమన్నులిచ్చి 100 ఏరుపిడకలతో పుటముపెట్టి, సాంగశీతలాన గ్రుచ్చి, బ్రహ్మజెముడుపాలతో, 1 జాము మర్దించి, గురిజప్రమాణము అనుపానములతో పుచ్చుకొన్నచో సన్నిపాతములు శాంతించును. ఇచ్చా పథ్యం.

188 కాంధవీరసము.

శుద్ధియైన పాదరసము, గంధకము, పెలిగారము, కరక్కాయలు, ఆముదపువిత్తులు, నేపాళములు, కాకిపాలము, సనూనభాగములుగా కల్వములోనుంచి, నిమ్మరసమున 3 రోజులు మర్దనాచేసి మూకుట్లోపోసి, మీద యింకొక మూకుడు మూతమూసి కోకమన్నులిచ్చి ఒక్క కుక్కుటపుటమిచ్చి, సాంగశీతలాన గ్రుచ్చి, ఆముదముపోసి మర్దనాచేసి, 10 వ వంతు మిరియాలువేసి, మిరియాలలో సగం నాభివేసి కలయనూరి గుంజాప్రమాణం అనుపానములతో పుచ్చుకోవలెను. ఇది దోషజ్వరహరి. పథ్యం, పెరుగు వంటకం, దాహం కొబ్బరినీళ్లు.

189 భద్రకాళిరసం.

శుద్ధిచేసిన పాదరసము, వసనాభి, అభ్రకము, శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, గంధకం, వెలిగారం. ఉమ్మెత్తగింజలు, సైంధనలవణం, సమానముగానూరి, వజ్రిపుమూసలోపోసి వాలుకాయంత్రమున రెండు జాములు వంటజేసి, సాంగశీతలానగుర్చి చేపచేదుకట్టున నూరి, మినపగింజంత అనుపానములతో ఇచ్చినచో దోషజ్వరములు హరించును. 190 భువనేశ్వరీరసము.

గౌరీపాషాణము, వసనాభి, పాదరసము, నేపాళములు, మణిశిలసమానముగా కాకరాకు రసమున కలయనూరి, కుక్కుటపుటాన ఉండి, సాంగశీతలానగుర్చి, 2 జాములు మర్దనాచేసి, చూర్ణమైనపిదప కరాటానపెట్టుకునేది, అదిగుంజా పరిమాణం అల్లపురసమునైనను, త్రికటుకరసమునైనను పుచ్చుకొన్నచో సన్నిపాతములు శాంతియగును. 191 ఉమానుహేశ్వరరసము.

శుద్ధియైన పాదరసం, అభ్రకము సమానముగా, వెలమసంఫికషాయమున ఒక్కరోజు మర్దించవలెను. దానిని డోలాయంత్రమున 2 జాములువండి తరువాత 1 జాము నెమలిపిత్తాన మర్దనాచేసేది, కోడిపిత్తానకూడ 1 జాము మర్దించి మినపగింజంత అల్లపురసమున ఇచ్చినచో జ్వరములు మానును.

192 నారసింహ రసము.

రసగంధక నేపాళాలు, వసనాభి సమానములుగా 3 జాములు జిల్లేడువేళ్ళ కషాయమున మర్దించి డోలాయంత్రమున 1 జాము వండి గుంజాపరిమాణము అనుపానములతో ఇచ్చిన జ్వరహరి.

193 విశ్వంభరరసము.

శుద్ధిచేసిన పాదరసము, ఇంగిలీకం, అభ్రకం, వసనాభి, హరిదళంసమానముగా హంసపాదాకు కషాయమున2రోజులుమర్దనాచేసి,

కుక్కుటపుటంపెట్టి తరువాత తాబేలు, అడవిపంది చేదులనును, చేపపిత్తమునందును 3 రోజులు మర్దనాచేసి అనుపానములతో మినపగింజంతఇచ్చిన, దోషజ్వరసన్నిపాతములు నివారణమగును,ఇచ్చాపథ్యం చెరుకులు నారికేళజలం పానకం దాహమునకు.

194 గరుడధ్వజరసము.

రసగంధకాలు త్రికటుకం ఇంగిలీకరసం సైంధవలవణం లవంగాలు అభ్రకం వసనాభి పిప్పలిమూలం ఇవిసమానముగా హంసపాదాకు రసమున 1 రోజు మర్దనాచేసి కుక్కుట పుటముపెట్టి సాంగశీతలానతీసి చూర్ణముచేసి దానిని మినపగింజంత అనుపాన విశేషములతో ఇచ్చిన జ్వరములుహరించును.

195 భార్గవీరసము.

రసగంధకాలు నేపాళాలు సమానములుగా రావిచెక్క కషాయముతో మర్దనాచేసి 1 జాము డోలాయంత్రమున వండి సాంగశీతలాన గురిగింజఎత్తు పిప్పళ్లు పంచదారతో ఇచ్చిన విషమజ్వర సహిత సన్నిపాతములు హరించును.

196 నారాయణరసం.

అభ్రకం కటకరోహిణి మాదిదళం త్రికటుకం సమానముగా పుచకూల కషాయమున 2 రోజులు మర్దనాచేసి వజ్రిపుమూసలో నిడి కోకమన్నులిచ్చి భూపుటమిడి సాంగశీతలాన బుచ్చినక్క, చేపపిత్తములతో 2 రోజులు మర్దనాచేసి గురిగింజంత తమలపాకుల రసముతో ఇచ్చిన సన్నిపాతములు దోషజ్వరములు హరించును.

197 వైష్ణవీరసం.

శొంఠి పిప్పలి మిరియాలు సమానముగా చిత్రమూల కషాయమున మర్దించి 1 జాము డోలాయంత్రమున వండి చల్లారిన పిదప

మినపగింజంత అల్లపురసమున ఇచ్చినచో ద్వంద్వ జ్వరాలు పురాణ జ్వరాలు సన్నిపాతములు మానును.

198 లక్ష్మీనారాయణరసం.

గంధకం తుత్థం వెలిగారం హరిదళం ఇవిసమానముగా గజ్జేరు వేళ్ళరసమున 3 జాములు మర్దించి డోలాయంత్రమున 1 జాముపండి 2 గురివిందల పరిమాణం అనుపానములతో పుచ్చుకొన్నచో జ్వరాలు సామాన్య జ్వరాలు నివర్తించును.

199 హిరణ్యగర్భరసము.

సువర్ణ రజితతామ్ర పగడభస్మములు రసగంధకాలు మిశిల హరిదళం కటకరోహిణి సమానములుగా కూర్చి మేకపాలతో మర్దనాచేసి అనుపానములతో 2 వడ్లగింజల పరిమాణం ఇచ్చినచో వాతపైత్య శ్లేష్మజ్వరములు హరించును. ఇచ్చా పథ్యం.

200 కమలాసనరసము.

అభ్రికం రసం గంధకం లోహతామ్ర భస్మాలు సమముగా వేసి వేప ఈనెల రసమున 2 రోజులు మర్దనాచేసి ఆగుళికలు గాజు చిప్పలో ఉంచి 7 చీరమన్నులిచ్చి 6 జాములు వాలుకాయంత్రమున నన్ననిమంటమీద వంటచేసి సాంగ శీతలానగుచ్చి మెత్తగా మర్దనా చేసి కరాటాన ఉంచి 1 వరిగింజంత అనుపానములతో పుచ్చుకొన్నచో దోషజ్వరాలు సన్నిపాతములు నివర్తించును.

201 భారతీ రసం.

రసగంధకాలు అభ్రికం వస వసనాభి సమముగా బోడతరపాకు రసమున రోజు మర్దించి వజ్రిపుమూసలోఉంచి 1 భూపుటమిచ్చి ఊర పిచ్చుకలపైత్యాన 2 దినాలుమర్దించి కరాటానఉంచి గురుగింజఎత్తు అనుపానాలతో పుచ్చుకున్నచో జ్వరములు హరించును.

202 ఆనంద భైరవరసము. (శీతాంగ సన్నికి.)

లోహ తామ్ర వంగ నాగ భస్మాలు వెలిగారం ఇంగిలీకం గంధకం పాదరసం హరిదళం సమముగా త్రిఫలరసాన మర్దనాచేసి త్రికటుక కషాయమున ఘోలాయంత్రములో 1 దినంపక్వముచేసి పాము పైత్యమున మర్దించి గుంజామాత్రాలు అనుపానములతో పుచ్చుకొన్న చోశీతాంగ సన్ని నివారించును. పథ్యం చల్లవంటకం.

203 పీతమహారసము.

రసం వసనాభి ఇంగిలీకం కటుకరోహిణి లోహరాగి చిట్టపు భస్మములు హరిదళం సమానములుగా చేర్చి జిలేబు వేళ్లకషాయమున మర్దనాచేసి గుళికలు గాజుకుప్పెలోవేసి కోకమన్నులిచ్చి వాలుకాయంత్రమున 3 జాములు నండి చల్లారనిచ్చి గుంజమాత్రము అనుపానములతో పుచ్చుకొన్న లో జ్వరసన్నిపాతములు హరించును.

204 కల్యాణిరసం.

గంధకం హరిదళం శంఖచూర్ణం సమానముగా నిమ్మపండ్లపులుసున మర్దనాచేసి 1 దినం ఘోలాయంత్రమున వంటచేసి సొంగశీతలానగుచ్చి 2 వక్కగింజల ఎత్తు అనుపానములతో సేవించిన సర్వజ్వరములు హరించును.

205 భూతభైరవరసం (సంధిక సన్నిపాతములకు)

శుద్ధమైన రసం గంధకం తామ్రభస్మం సమముగాకూర్చి చిత్రమూలపు కషాయమున మర్దనాచేసి వజ్రిపుమూసలో 1 దినం వాలుకా యంత్రమున వంటచేసి పిల్లిపైత్యమునను నక్కపైత్యమునను 2జాములు భావనచేసి గురిగింజఎత్తు అనుపానములతో సేవించిన సంధిక సన్నిపాతము హరించును. పథ్యం పెరుగువంటకం దాహం కొబ్బరినీళ్లు.

206 త్రివిక్రమరసం.

రసం నాభి తాళకం సమభాగాలుగా 2 జాములకాలం గుంట గల గరాకురసాన మర్దనాచేసి వజ్రిపుమూసలో తీవ్రాగ్నిని వాలు

కాయంత్రమున 2 జాములు వంటచేసి, సాంగశీతలాన గుర్చిచూర్ణ ముచేసి 2 వండ్లగింజలుత వాపిలకు రసాన సేవించిన సన్నిపాత శాంతియగును,

207 వీరవిక్రమరసం.

రసగంధకాలు వెలిగారం మిషిణిగింజలు, సైధనలవణం చిత్రమూలము ఇంగువ సమానముగా చూర్ణముచేసి 1 జాముసేపు డోలాయంత్రమున వంటజేసి పందిచేసున మర్దనాచేసి గురిగింజఎత్తు అనుపానములతో సేవించిన సన్నిపాతములు శాంతించును.

208 విజయ విక్రమరసం.

వసనాభి మణిశిల హరిదళం గంధకం వెలిగారం సమానముగా నిమ్మపండ్లరసముతో 3 రోజులు మర్దనాచేసి 1 జాము డోలాయంత్రమున వండి సాంగశీతలాన గుర్చిచూర్ణముచేసి 1 దినం చేపపిత్తమున భావనచేసి గుంజమాత్రము సేవించిన సన్నిపాతములు హరించును.

209 శరభేశ్వర రసం.

గంధకం వసనాభి పాదరసం ఇంగిలీకం వెలిగారం సమభాగములుగా చిత్రమూలపు కషాయాన మర్దనాచేసి వజ్రపుమూసలో 2 జాములు వాలుకాయంత్రమున వంటచేసి సాంగశీతలాన గ్రుచ్చిమెత్తగానూరి గురిగింజఎత్తు శొంఠిపిప్పలి మిరియాలతో సేవించిన జ్వరాలు సన్నిపాతాలు నివారించును.

210 స్వచ్ఛందభైరవ రసం (కంఠకుబ్జసన్నిపాతమునకు)

పాదరసం గంధకం నాభి వెలిగారం వంగభస్మం ఇవి సమానములుగా 2 దినములు త్రిఫల కషాయమున మర్దనాచేసి డోలాయంత్రమున 1 జాము మందాగ్నిని వంటజేసి పందిచేసున మర్చి గుంజా

మాత్రము అల్లపురసముతో సేవించవలెను. పథ్యం పెసుగు వంటక దాహమునకు చల్లనీళ్ళు.

211 మదనభైరవరసం. (చిత్తవిభ్రమ సన్నిపాతమునకు.)

రసగంధకాలు సైంధవలవణం తామ్రభస్మం సమానములుగా ములగపంటి రసాన మర్దనాచేసి ఉండలుకట్టి వజ్రపుమూసలో వేసి వాలుకాయంత్రమున భూపుటంపెట్టి 3 జాములుంచి సాంగశీతలాన గుర్చిచ్చి ఆవుపిత్తమున మర్దనాచేసి సెనగగింజలంత కొబ్బరినీళ్లతో గాని త్రికటురసానగాని యివ్వవలెను.

212 విజయభైరవర సం (అత్తికసన్నిపాతమునకు)

పాదరసం వసనాభి వంగ నాగ అభ్రకభస్మాలు సమముగా 1 దినం త్రికటురసాన మర్దనాచేసి వాలుకాయంత్రమున 2 జాములు వండి సాంగశీతలానగుర్చిచ్చి కోడిపిత్తాన మర్దనాచేసి సెనగగింజంత కొబ్బరినీళ్ళతో ఇచ్చిన అత్తికసన్నినివారణమగును.

213 సంగరభైరవరసం (హృద్రోహసన్నిపాతమునకు)

తామ్ర లోహభస్మములు, సద్య, యవక్షారములు, రసము సమముగా పంచకోలకషాయమున 1దినము మర్దనాచేసి, డోలాయంత్రమున 1 జాముపండి కోడిపిత్తమున భావనచేసి 2 మినపగింజలంత, తేనె, పిప్పళ్లు అనుపానముతో సేవించిన హృద్రోహసన్నిపాతము శాంతియగును.

214 మనోభైరవరసం (శాంతికసన్నిపాతమునకు)

సద్యయవక్షారములు, పంచలవణములు రసం, తామ్రభస్మము సజ్జికారమున్ను, సమముగాజిల్లేడు వేళ్ళ కషాయమునశిదినములుమర్దించి, వజ్రపుమూసనుంచి, కోక మన్నులిచ్చి 1 దినం వాలుకాయంత్రమున వండి, సాంగశీతలానగుర్చిచ్చి, గవ్యభపిత్తమున మర్దనాచేసి, మినపగింజంత తేనెతో సేవించవలెను.

215 కల్యాణ భైరవం (కణ్ణికసన్నిపాతమునకు)

నాభి, పాదరసం, సర్పవిషం, గంధకం, పిప్పళ్ళు, సీస, వంగ భస్మములు, సమముగా చిత్రమూలము వేళ్ల కషాయముతో మర్దనా చేసి, మాత్రలుచేసి వజ్రపుమూసలో 1 దినం వాలుకాయంత్రాన వంటజేసి చెపచేదుకట్టున మర్దనాచేసి, నెనగగింజంతమాత్రి అను పానముతో సేవించవలెను. పథ్యము. పాయసము నెయ్యి చెరుకులు పంచదార పథ్యం.

216 విదారణభైరవము (భగ్ననేత్రసన్నిపాతమునకు)

పాదరసం, తామ్రవంగభస్ములు, గంధకం సమముగా జిల్లేడుపాలతో మర్దనాచేసి, 1 జాము డోలాయంత్రమున వంటచేసి, చల్లారినపిమ్మట, ఇరిచేదుకట్టున మర్దనాచేసి, గుంజామాత్రము శొంఠి, పిప్పలి, మిరియాలు, అనుపానముచేసి యివ్వవలెను. పథ్యం ముక్కటం బోసేది.

217 వాతభైరవం (రక్తేష్టి సన్నిపాతమునకు)

రసం, నాభి, అభ్రకం, గంధకం, సీసభస్మం, సమానములుగా మర్రిపాలతో 1 దినం మర్దనాచేసి డోలాయంత్రమున వంటచేసి, మీనుచేదుకట్టునను, ఎనుబోతు చేదుకట్టునను, నెమలి చేదుకట్టునను ఒకొక్క చేదుకట్టున ఒకొక్కరోజు మర్దనాచేసేది. 2 మినపగింజలంత పిప్పలి కషాయమున సేవించవలెను.

218 కారుణ్యభైరవం (ప్రలాపసన్నిపాతమునకు)

అభ్రకం, శుద్ధియైన పాదరసం, సమానముగా, గుంటకలగరాకు రసమున మర్దనాచేసి, వజ్రపుమూసలో ఉంచి, వాలుకాయంత్రమున 1 జాముపండి, సాంగశీతలాన అడివిపందిచేదుకట్టుననూ నెమలి చేదుకట్టుననూ మర్దనాచేసి, అనుపానములతో మినపగింజంత సేవించవలెను.

219 కరవాలభైరవరసం (అభిన్యాస సన్నిపాతమునకు)

సద్యక్షారం, యవక్షారం, సజ్జికారం, ఇంగువ, పాదరసం, శొంఠి పిప్పలి మిరియాలు గంధకం, సముద్రలవణం, బిడాలవణము, సవర్చలవణము కాచలవణము, సైంధలవణము, సమానముగా చిత్ర మూలపు వేళ్ళతోను వరగోగు వేళ్ళును జిల్లేడువేరు సాగ పుల్లగుమ్మడి దుంపలు కరక్కాయచెక్కలు, తాడికాయచెక్కలు, ఉసిరికపప్పు వసనాభి సమానముగా చేర్చి జిల్లేడువేళ్ళ కషాయమున 2 రోజులు మర్దించి, నర్జపుమూసలో ఉంచి, వాలుకాయంత్రమున 2 జాములు వంటచేసి నాంగశీతలానబుచ్చి. కుక్కచేమున మర్దించి, 2 గురిజెల ప్రమాణం కొబ్బరినీళ్ళతో సేవించేది. పథ్యం పెసరువంటకం, అను పానముతో ఇచ్చిన జ్వరాలు శాంతించును.

220 సిద్ధభైరవము (జిహ్వాక సన్నిపాతమునకు)

మారదళం, పాదరసం సమభాగములుగా కలబందరసాన మర్ద నాచేసి 1 జాము డోలాయంత్రమున వండితీసి చేపచేదున మర్దనాచే సి 2 సెనగగింజలంత తేనెపిప్పలితో సేవించవలెను.

221 రసేంద్రరసము.

రసగంధకాలు అభ్రకం తామ్రభస్మము వసనాభి సమానము లుగా జిల్లేడుపాళ్ళ కషాయమున మర్దనాచేసి మూసలో ఉంచి నాలు కాయంత్రమున 1 దినము మందాగ్నిమీద వంటచేసేది. సాంగశీతలా నబుచ్చి మినపగింజంత అనుపానముతో సేవించిన జ్వర సన్నిపాతా లుమానును.

222 మహేంద్రరసము.

గరళం రసం నాభితాళకం మణిశిల దొడ్డిపాషాణము సమా నముగా ఉమ్మెత్తాకురసమున మర్దనాచేసి డోలా యంత్రమున ఒకదిన

ము నన్నమంతయినాద వంటజేసి మెత్తగానూరి గురిజఎత్తు అనుపాన ముతో సేవించవలెను.

223 లోకేంద్రరసము.

ఇంగిలీకం హరిదళం రసం వసనాభి సమానముగా వేమురసాన మర్దనాచేసి వజ్రపు మూసలోవుంచి కోకమన్నులిచ్చి వాలుకాయంత్రమున 2 జాములు పక్వముచేసి సాంగశీతలానబుచ్చి మేకచేదున మర్దించి గుంజమాత్రము అనుపానములతో సేవించేది.

224 రసరాజరసం.

పాదరసం మణిశిల తుత్థం గంధకం ఇంగిలీకం వసనాభి సమానములుగా వేపఈనెలరసమున మర్దనాచేసి ఒకకుక్కుటపుటమిచ్చి సాంగశీతలానబుచ్చి మేక ఎనుబోతుచేప చేదులతో మర్దనాచేసి గుంజమాత్రము త్రికటుకములతో సేవించేది.

225 మహాభైరవరసం.

తామ్రరస లోహ అభ్రక కాంత భస్మములు సమానములుగా సాంసపాదాకురసమున మర్దనాచేసి గాజుకుప్పెలో ఉంచి కోకమన్నులిచ్చి వాలుకాయంత్రమున ఒకనాడువండి సాంగశీతలానబుచ్చి పంది చేసున భావనచేసి గుంజప్రమాణం అనుపానములతో సేవించిన 13 సన్నిపాతములును నివృత్తియగును.

226 శృంగారభైరవరసం

ఇంగిలీకం వసనాభి మిరియాలు వెలిగారం పిప్పళ్లు సమానముగా నిమ్మపులుసున 3 దినములు మర్దించి డోలాయంత్రమున 1 జాము పక్వముచేసి మినసగింజంత అల్లపురసాన సేవించిన సన్నిపాతములు అతిసారములు మానును.

227 కాలభైరవరసం.

అరదళం గంధకం అభ్రక రసం వెలిగారం త్రిఫలారములును సైంధవలవణము బోలు మిరియాలు సమానముగా చూర్ణముచేసి మర్దించి డోలాయంత్రమున ఒకనాడునండి చేపచేదు పాదిచేదు ఎనుబోతుచేదు తాబేటిచేదు మర్దనాచేసి అల్లపురసాన మినపగింజంత సేవించిన సన్నిపాతములు హరించును, పథ్యం పెరుగునంటకము, దాహశాంతికి కొబ్బరినీళ్లు పంచదార పానకము చెరుకులు.

228 సూతికాముఖము.

గంధకం తాళకం మనశిల మయిలతుత్థం పాలతుత్థం నేపాళాలు వసనాభి వెలిగారం ఇంగిలీకం సౌవర్చలవణం అభ్రకం సైంధవలవణం సమముగా చేర్చి విడకి సరిగా పాదరసం కూర్చి ఇప్పగింజల నూనెతో 3 రోజులు మర్దనాచేసి డోలాయంత్రమున పక్వము చేసి నల్లత్రాచుచేదున 2 దినములు భావనచేసి కరాటానడుంచి నిమ్మ పండ్ల పులుసున మర్దనాచేసి బ్రహ్మరంధ్రము గొరిగి కస్తివాట్లువేసి గురివెంద గింజంత సేవించినయెడల సన్నిపాతములు హరించును. శోఫ పైత్యము కంపము తిప్పి హిక్క చెముడు మూగగుణాలు కల్గిన రోగమున్నూ హరించును.

229 మృత్యుంజయరసము.

రసగంధకాలు తామ్ర అభ్రకభస్మాలు తాళకం సముద్రఫేన సమముగా పొత్తిదుంపరసాన నూరి మూసలో 1 గజపుటం పెట్టి సాంగశీతలానడుంచి నెమలి మేక చేపల చేదులను 4 జాములు మర్దించి అనుపానములతో 2 వరిగింజలఎత్తు ఇచ్చిన సన్నిపాతములు హరించును.

230 సూతికాభరణము.

అభ్రక వైక్రాంత పునర్న లోహ తామ్రరజత సీసతగరభస్మములు వసనాభి పాదరసం గంధకం సమాంశముగా కూర్చి వావిలిరసా

నమర్దనాచేసి పిదప గుంటగలగర గజ్జేరు చిత్రమూలం అడ్డసరం తిప్ప తీగె తులసి బోడసరం నిమ్మపండ్లరసము పొ త్తిదుంపలు కలబంద కా కరాకురసాలతో మర్దనాచేసి గాజుకుప్పెలోపోసి కోకమన్నులిచ్చి 1 దినం నాలుకాయ త్రమున పక్వముచేసి చూర్ణము గానూరి చేప అడ విపంది తా బేలు దున్నపోతు సుబ్బి కప్ప గుల్లము వీని చేరులతో మర్దించి సూదిమొ కు అంజిరంగ అనుపానములతో సేవించేది.

231 ప్రాణేశ్వరరసము.

రసగంధకాలు హరిదళం అభ్రకం సమముగా నేలతాడిగడ్డల కషాయమున 2 రోజులు మర్దించి గాజుకుప్పెలోఉంచి వాలుకాయం త్రమున 1 దినం పన్నని మంటమీద వండి సాంగశీతలానవుంచి ఉ మ్మెత్తగింజలతైలమున 1 దినం మర్దించి త్రికటుకతైలముతో మ ర్దించి నల్లేరు కాసగ తక్కిలి అగిశ కశివింద కోష్టు అంగారదుంప తిప్పతీగ చేసుపొ త్రిఫలాలు గుంటకలగర రసములతో ప్రత్యేక మర్దనాచేసి చేప ఎనుబోతు మేక పంది నెమలిచేపులతో 5 రోజులు మర్దనాచేసి గురిజప్రమాణం సేవించిన 13 సన్నిపాతములు హరించును.

232 మృతోద్ధాపన రసము.

సద్య యవ క్షారములు సజ్జకారము రసం పంచ లవణములు ఇంగిలీకము ఉల్లిపాషాణము గౌరీపాషాణము మణిశిల హరిదళము గంధకం వసనాభి నుస్తకి చంగల్వకోష్టు తామ్ర అభ్రక లోహభస్మ ములు సమానముగా త్రికటుతైలమున మర్దనా చేసి కుప్పెను బెట్టి వాలుకా యంత్రమున 2 జాములు పక్వము చేసి సాంగశీతలముగా ఉంచి ఉల్లితైలమున నూరి పిదప నేపాళపు విత్తుల తైలమున నూరి ఆపిదప చిత్రమూలపు కషాయమున 3 రోజులు మర్దనా చేసి నెమలి పాము తా బేలు ఎనుబోతు మేకల చేదున ఒక్కొక్క

జాము భావనచేసి గురిగింజ ప్రమాణం కర్పూరంతోగాని పంచదార పానకంతోగాని ఇచ్చినచో సన్నిపాతములు మానును. చావసిద్ధమైన వాడైనను బ్రతుకును.

233 బ్రహ్మాస్త్రరసము.

మైలతుత్తం పాలతుత్తం ఉల్లిపాషాణం గౌరీపాషాణం దొడ్డిపాషాణం మణిశిల వసనాభి నేపాళాలు గంధకం అభ్రకం ఇంగిలీకము సైంధలవణం మిరియాలు బిడాలవణము సద్యక్షారము యవక్షారము సజ్జికారము వెలిగారము ఇంగువ సమముగాకూర్చి వీటికి సరియైన పాదరసంపెట్టి జ్యోతిష్మతీతైలమున 5 రోజులు మర్దించి డోలాయంత్రమున 1 దినం పక్వముచేసి కల్వములోఉంచి నెమలి దున్నపోతు చేప అడవిపంది మేక పాము కుందేలు నక్క కుక్క వీని చేదులతో మర్దించవలెను. గుంజాప్రమాణం నిమ్మపండ్లరసమున నూరి బ్రహ్మరంధ్రం కత్తినాట్లు వేయించి ప్రయోగించినచో అసాధ్యసన్నిపాతములు సయితము నశించును.

234. పాశుపతాస్త్రరసము.

గౌరీపాషాణం ఉల్లిపాషాణం దొడ్డిపాషాణం సైలతుత్తం పాలతుత్తం నేపాళాలు హరిదళం వసనాభి వీటికి సమానముగ పాదరసము పెట్టి జిల్లేడుపాలుపోసి మెత్తగానూరి జాముడోలాయంత్రమునపాకము చేసి పాముచేదుపోసినూరి గుంజాప్రమాణము బ్రహ్మరంధ్రం గొరిగించి ప్రయోగించినచో అసాధ్యసన్నిపాతములు నశించును.

235. అఘోరాస్త్రరసం.

రసగంధకాలు వసనాభి హరిదళము ఉల్లిపాషాణం నేపాళాలు మైలతుత్తం సమానముగా చూర్ణముచేసి డోలాయంత్రమున 1 దినం వంటకముచేసి పాము ఎనుబోతు చేపలతో 1 దినం మర్దనాచేసి వాడవలెను.

236, ప్రళయానలరసము.

వసనాభి ఇంగిలీకం వెలిగారం సద్యఃక్షారము పాదరసం యవక్షారము సజ్జికారము పంచలవణములు వామం నల్లజీలకఱ్ఱ ఉక్కు-తామ్ర భస్మములు సమానముగా త్రికటుక కషాయమున మర్దనాచేసి మూసలోనుంచి వాలుకాయంత్రమున 6 జాములువండి సాంగశీతలాన బుచ్చి పాముచేదుకట్టున గురిజయెత్తు అనుపానములతో ఇచ్చినచో 13 సన్నిపాతములు నివారించును.

237. రోగవిదారము.

రసగంధకాలు వెలిగారం వసనాభి పిప్పళ్ళు హేమాక్షీకం హరి దళం అభ్రకం ఉల్లిపాషాణం గౌరీపాషాణము దొడ్డిపాషాణము సైంధవ లవణము సమానముగా గుంటకలగర ఆకురసమున 3 జాములు మర్దనా చేసి 1 దినం డోలాయంత్రమున వంటకముచేసి త్రికటుక తైలమునఁనూరి పిదప జిల్లేడుపాళ్ళు భూపుటమున తైలము తీసి దానిలో 2 జాములు మర్దనాచేసి గుంజాప్రమాణము అనుపానముతో ఇయ్యనలెను.

238. వీరప్రతాపరసము.

ఇంగువ వసనాభిసద్యఃక్షారము యవక్షారము త్రికటుకం తామ్ర సువర్ణ ప్రవాళ ముక్తికభస్మములు పాదరసం సమానముగా త్రిఫల కషాయమున 3 దినములు మర్దనాచేసి మూసలోనుంచి గజపుటముడి సాంగశీతలానగ్రుచ్చి చేత నెమలి ఎనుబోతు అడవిపంది వీని చేతలను 5 జాములు మర్దనాచేసి గురివింజఎత్తు అనుపానములతో నిచ్చినచో సన్నిపాతములు నివారించును. ఇచ్ఛాభక్ష్యము.

239. పరంజ్యోతిరసం.

స్వర్ణ, రజిత, వంగ, పగడ, ముక్తిక, భస్మములును రసగంధక ములును, అభ్రకం ఇవి సమానములుగ, గంజాయి ఆకు రసమున

మర్దనాచేసి, మూసలోపెట్టి, వాలుకాయంత్రమున, 1 దినం సన్నని మంటమీద వండి, సాంగశీతలమునగ్రుచ్చి, చూర్ణముచేసి మర్దించి, గుంజాప్రమాణము చలిసీటితో సేవించినచో, కఫము, అపస్మారము, ధనుర్వాతము, మున్నగు గుణములుగల సన్నిపాతములు హరించును. ఇచ్ఛాపథ్యము.

240. రాజవిరాజేశ్వరీ రసం.

రసగంధకాలు, హరిదళం, సద్యఃక్షారము, యవక్షారము, ఇంగువ, హేమాక్షీకం, వామము, సమానముగా చిత్రమూలపు వేళ్ళ కషాయమున 2 దినములు మర్దనాచేసి మూసలోనుంచి, కోకమన్నలిచ్చి, వాలుకాయంత్రమున 2 జాములువండి, సాంగశీతలానగ్రుచ్చి, చేపచేదున మర్దించి, గురిగింజప్రమాణం అనుపానములతో సేవించిన 13 సన్నిపాతములును నివారించును.

241 గండభేరుండ రసము,

ఇంగిలీకం 2 పాళ్ళు; నాభి 1 పాలు; కటకరోహిణి 4 పాళ్ళు చన్నీళ్ళతో మర్దనాచేసి, గుంజప్రమాణము ఉండలుచేసి, అల్లపురసాన వాడినచో జ్వరములు శాంతించును.

242 అమృతసంజీవ రసము.

శుద్ధియైన పాదరసము వసనాభి ఇంగిలీకము గంధకం కటకరోహిణి సమానములుగా గుంటకలగరాకు రసముతో 3 రోజులు మర్దనాచేసి మినపగింజంత మాత్రలుకట్టి ఆరనిచ్చి అల్లపురసాన నిచ్చినచో 13 సన్నిపాతములు నశించును.

243 జగన్నాథరసము.

తామ్ర వంగ భస్మములు సమానముగా వులిమిరిచెక్క–రసమున 1 దినం మర్దనాచేసి వజ్రపుమూసలో ఉంచి కుక్కుటపుటము

పెట్టి సాంగశీతలాన బుచ్చి అడివిపంది చేదున మర్దనాచేసి 2 వరిగింజలంత అల్లపురసమున వాడిన-చో సన్నిపాతములు నశించును పథ్యము గంజి.

244 కాలాగ్నిరుద్రరసము.

పంచలవణములు యవసజ్జక్షారములు సజ్జకారము నాభి పాదరసము సమముగా త్రిఫలకషాయమున 3 దినములు మర్దనాచేసి మూసలోనిడి 1 దినం వాలుకాయంత్రమున పక్వముచేసి సాంగశీతలాన బుచ్చి చేప నెమలి ఎనుబోతు మేక అడవిపంది నాగుబాము చేదులతో మర్దించి గుంజప్రమాణము అనుపానములతో సేవించిన సన్నిపాతములు హరించును. ఇచ్ఛాపథ్యము.

245 ధన్వంతరీ రసము.

స్వర్ణ లోహ మూక్తిక వంగ భస్మములున్నూ శుద్ధ యవక్షార ములున్నూ సజ్జకారము హేమాక్షికం ఇంగిలీకం పిప్పలిమూలము రసం నాభి సమానముగా చిత్రమూలపు కషాయమునను హంసపాదాకురసమునను జిల్లేడువేళ్ళ కషాయమునను గుంటకలగరాకు రసమునను పంచకోళకషాయమునను 3 దినములు మర్దనాచేసి గాజుకుప్పిలోఉంచి కోకమన్నులిచ్చి వాలుకాయంత్రమున 3 జాములు వంటచేసి సాంగశీతలానబుచ్చి చేప ఎనుబోతు మేక నెమలి అడవిపంది చేదులతో మర్దనాచేసి మినపగింజంత అనుపానాలతో సేవించిన సమస్తరోగాలు హరించును. 13 సన్నిపాతములు మానును, పథ్యం-గంజి పంచముష్టి గంజియున్నూ.

246 ఫణిధర రసము.

శుద్ధియైనసీసము తగరము సమభాగములు పెంకులోపోసికరగఫిచ్చి వానితూనికరసం కరిగిన దానిలోపోసి కలియబెట్టి సాంగశీతలాన

బుచ్చిచేపచేమున మర్దనాచేసి గురిజఎత్తు అనుపానములతో ఇచ్చిన సన్నిపాతములు హరించును. పథ్యం-పంచముష్టిగంజి.

247 రోగభంజన రసము.

శుద్ధిచేసిన పాదరసము అభ్రికము తామ్రిభస్మము వసనాభి సమానముగా నిమ్మపండ్లరసమున 2 జాములు పక్వముచేసి డోలాయంత్రమున 1 దినం వండి నెమలిచేమున మర్దించి 1గుంజమాత్రిప్రమాణము అనుపానములతోసేవించిన సన్నిపాతములు హరించును.

248 ఏకమూర్తిరసము.

శుద్ధిఅయిన ఉల్లిపాషాణము తేనెతో 1 జాము వండి సాంగశీతలానబుచ్చి భాగుగా మర్దనాచేసి పంచదార అనుపానముపెట్టి సేవగగింజంత మాత్రలుకట్టి ఇచ్చినచో వాంతియగును. వాంతిఅయినపిదప పెసలునూకలు వేసి గంజిపోసిన శీతజ్వరాలు మానును.

249 ద్విమూర్తిరసము.

మైలతుత్తము పాలతుత్తము ఉల్లిపాషాణము సమానముగా తేనెలో మర్దనాచేసి కాకరాకు రసాన మర్దించి డోలాయంత్రాన 1 జాము వండి సాంగశీతలానబుచ్చి ఉమ్మెత్తాకురసాన మర్దించి గుంజప్రమాణం అనుపానాలతోసేవించిన శీతజ్వరాలుహరించును. పథ్యం పెరుగు గంజి.

250 త్రిమూర్తిరసము.

ఉల్లిపాషాణము నేపాళాలు మైలతుత్తము అరిదళము సమానముగా కలబందరసాన 2 జాములు మర్దనాచేసి డోలాయంత్రమున 1 జాము పక్వముచేసి చేపచేమున మర్దించి సెనగగింజప్రమాణంపాలతో సేవించిన ఆహ్నిక అస్థిగతజ్వరములు శాంతించును. పథ్యం-పెసలు బియ్యం వేయించి గంజిచేసి యివ్వవలెను.

251 శీతభంజనరసము.

శొంఠి ఉల్లిపాషాణము మిరియాలు పాదరసం మైలతుత్తం పాలతుత్తం సమముగా కాకరాకురసాననూరి మూసలోపెట్టి కోకమన్నులిచ్చి కుక్కుటపుటముచేసి, సాంగశీతలానబుచ్చి చేపచేదున మర్దించి గుంజప్రమాణం చక్కెరతో సేవించిన శీతజ్వరాలు హరించును. పథ్యం-పెసరకట్టు.

252 చండభాస్కరరసము.

1 పాలుమైలతుత్తం 2 పాళ్లు హరిదళం 4 పాళ్ళు రాతిసున్నం కలబందరసాననూరి కుక్కుటపుటమిచ్చి సాంగశీతలానబుచ్చి 2గురివెం దగింజలప్రమాణం జీలకర్ర అనుపానముతో సేవించిన శీతజ్వరాలు నశించును. పథ్యం-పెరుగు గంజి.

253 నవనాథ రసము.

వసనాభి మైలతుత్తం పాలతుత్తం పాదరసం ఉల్లిపాషాణము దొడ్డిపాషాణము హరిదళం గంధకం సమానముగా వెల్లుల్లిరసాననూరి డోలాయంత్రమున 1 దినం వంటచేసి నక్కచేదున మర్దించి 1గుంజ ప్రమాణం మేకపాలతో సేవించిన శీతజ్వరాలు మానును. ఇచ్చా పథ్యం.

254 నాగార్జునరసము.

శ్రీగంధం రక్తచందనం ఉల్లిపాషాణం మైలతుత్తం సమానముగా కలబందరసాన నూరి చేపచేదున మర్దించి గుంజప్రమాణం సేవించిన శీతజ్వరాలు నయమౌను. పథ్యం-పెసరకట్టు.

255 సూర్యపావకరసము.

ఉల్లి దొడ్డి గౌరీపాషాణములు మైలపాలతుత్తము నేపాళాలు హరిదళం సమానముగా ఉమ్మెత్తాకురసాన నూరి కోకమన్నులిచ్చి

మూసలో 1 పుటం పెట్టి సాంగశీతలానబుచ్చి అడవిపందిచేదునమర్దించి గురిజప్రమాణం జీలకర్రతో సేవించిన శీతజ్వరాలు హరించును.

256 శీతగజాంకుశం.

రసం 1 పాలు నాభి 2 పాళ్ళు మైలతుత్తం 3 పాళ్లు ఉమ్మెత్తాకురసాన నూరి, డోలాయంత్రమున 1 జాముపండి చూర్ణమునూరి గుంజాప్రమాణం జీలకర్రతో సేవించిన శీతజ్వరాలు శాంతించును.

257 షోడశశుద్ధరసము.

ఉల్లిదొడ్డి గారీపాషాణములు హరిదళంమైలతుత్తంరాతిసున్నం నేపాళం సమానముగా పంచదారపానకముతో నూరి డోలాయంత్రమున 1 జాముపండి ఎలుకచేదుపోసి మర్దనాచేసి పంచదార అనుపానముతో 1 గురిజప్రమాణం సేవించిన శీతజ్వరాలు హరించును.

258 విష్ణుపరాక్రమరసం.

రసగంధకాలు వెలిగారం వసనాభి సద్య యవక్షారాలు సజ్జక్షారం సైంధవలవణం సమానముగా ఉమ్మెత్తాకురసాననూరి మాత్రలుచేసి 1 కుక్కుటపుటమిచ్చి సాంగశీతలానబుచ్చి పంది, చేపచేదులతో మర్దించి మినపగింజంత సేవించిన విషమ శీతజ్వరాలు శ్వాసలు సంధీమూగ తాపము కఫము ధనుర్వాతము హరించును.

259 పెట్టుమందుకు.

నల్లేరువిత్తులుగావి వేప్లుగాని చల్లతోనూరి తాగిన పెట్టుమందువిరుగును. 2 వెలగపంటివిత్తులు నల్లజీలకర్ర నిమ్మకాయంత పంచదార కలుపుకొని తాగిన పెట్టుమందు విరుగును.

260 వీర్యవృద్ధికి.

పెన్నేరుగడ్డ, నల్లనువ్వులు, నాగబలమినువులు, జీలకర్ర, బెల్లము, సమముగానూరి చలినీళ్ళతోపుచ్చుకొన్నచో వీర్యవృద్ధికల్గును.

261 కుష్ఠుగజాంకుశం.

దుంపకారుకచ్చ, తగిరిస, విషకంటకపు, గుంటకలగర, ముషి-ణివిత్తులు చూర్ణము ఇంగిలీకం గంధకం, వెలిగారం, పాదరసం, మణి శిల, రసాంజనం గ్రంధితగరం, హరిదళం, రావోటిత్రిఫలాలు, సైల తు త్తం,సీలాంజనం, కవిరి, హియ్యావళిదుంపలు, సమానముగా కరివే పాకురసాన త్రిఫలకషాయమున మర్దించి పైనపూసినచో అష్టాదశ కుష్ఠులు మానును.

262 నేత్రరోగ చికిత్స.

80 నువ్వుపుష్పాలు, 16 మిరియాలు, 50 జాజిపూవులు, 60 సి ప్పలివిత్తులు, నీళ్ళతోనూరి కణికలుగాచేసి, నీళ్ళరాచి కళ్ళకువేసిన సకల నేత్రరోగములు హరించును. శంఖం చనుపాలతో అరగదీసి రాచినచో కనుపొరలు పోవును.

263 ఫణిభూషణరసము.

వంగ, నాగ, అభ్రకభస్మములును, ఇంగిలీకం, సమముగాకలి పి వీనికి సమానముగా పాదరసంపుంచి, వాకిలాకురసాన మర్దనాచేసి, మూసలోవుంచి 2జాములకాలం వాలుకాయంత్రాన పక్వముచేసి సాంగశీతలానబుచ్చి చేప తాబేలు ఎనుబోతు అడవిపంది నెమలి వీని పిత్తములతో ప్రత్యేకముగా మర్దనాచేసి 2 వరిగింజల ప్రమాణం అనుపానములతో సేవించిన సన్నిపాతములుహరించును. ఇచ్ఛాపథ్యం

264 దవానలరసము.

నాగవంగభస్మములు యవ నద్యాక్షీరములు సజ్జకారము హరి దళ గంధకాలు పంచలవణాలు నాభి గౌరీపాషాణం సమభాగాలుగా వేపయాకునెలరసముతో మర్దనాచేసితీవ్రాగ్నిపైన వాలుకాయంత్రాన పక్వముచేసి సాంగశీతలానబుచ్చి నెమలి పాము మేకచేదులతోనూరి

మినపగింజంత అనుపానాలతో సేవించిన దోష జ్వరాలు హరించును పథ్యము పెరుగు వంటకం.

265. ధర్మేశ్వర రసము.

1 పాలు వసనాభి 3 పాళ్ళు మిరియాలు ఏరుపిడకల బూడిద 16 పాళ్ళు చూర్ణముచేసి సేవించవలెను. సన్నిపాతహరి.

266. అర్కేశ్వర రసము.

1 ఫలం ఏరుపిడకలబూడిద 7 సార్లు జిల్లేడుపాలతో భావనచేసి 4వ పాలు మిరియాలు వుంచి బాగుగానూరిన నస్యము సన్నిపాతములు హరించును. 267 కళికేశ్వరరసము.

సైంధవలవణం పిప్పళ్ళు ఇంగువ ఆవునేతితో సమానముగా మర్దనాచేసి కన్నులకు రాచినచో సన్నిపాతములు హరించును.

268 విష్ణ్వంజనము.

సైంధవలవణం మిరియాలు ఆముదపు పలుకులుగోమూత్రమున సమముగానూరి మాత్రలుచేసి నిమ్మపండ్లపులుసున కన్నులకుంచిన సన్నిపాతములు హరించును.

269 బాలసూర్యోదయము.

పొగడ గింజలు మిరియాలు సైంధవలవణం గోమూత్రాన సమాంశాలుగానూరి మాత్రలుగాచేసి గోమూత్రమునసే అరగదీసి కళ్ళకురాసిన సన్నిపాతములు హరించును.

270 చర్దిగండూషము.

శర్కర కరక్కాయ శొంఠి వెలిగారము పటికి సుద్దకారము తేన నిమ్మరసానకలిపి గండూషముచేసినచో వాంతిమానును.

త్రికటుకం సైంధవలవణం ఇంగువ వెలిగారం సవర్చలవణం సమముగానూరి మాదీపండ్లరసమునను అల్లపురసముననుకలిపి గండూషము చేసినచో సన్నిపాతములు హరించును.

271 సన్నిపాతములకు అనుపానము.

త్రికటుకం సైంధవలవణా వాకిలాకు ములగవేరుచెక్క జిల్లేడు వేరుచెక్క యవక్షారం వరగోగు చిత్రమూలం అల్లం మంచి ఆవాలు వెల్లుల్లి లవంగాలు పంచకోలం దశమూలం అష్టాదశమూలం మున్న గు కషాయాలు

272 దాహము హరించేకషాయము.

వట్టివేళ్ళు కురువేళ్ళు మారిగంధం తుంగముస్తెలు కొత్తిమీరి జీలకర్ర తుంగముస్తెలు పంచదార కర్పూరం చెంగల్వకోష్టు ఇష్టిమధుకం తామరతూళ్ళు పంచఫలవములు పంచతక్కోలాలు ఉసిరికాయలు తిప్పతీగ ఈము న్నెన్న అనుపానాలు దాహహరాలు.

273 నేత్రవ్యాధులకు అనందభైరవము.

ఇంగిలీకం నాభి త్రికటుకం గంధకం వెలిగారం ఒక్కొక్కటి 3గ వంతున నిమ్మపండ్లరసముతో 4 జాములుంచి గురివిందగింజ ప్రమాణం మాత్రలుచేసి నీడను ఎండనిచ్చి జ్వరాలకు అల్లపురసము నను అజీర్ణాలకు గలిజేరాకు రసమునను మిగతవ్యాధులకు తమలపాకు రసమున ఈయవలెను. పాము కరచినచో కంటికివేయవలెను. తేలు కుగూడ ఇదేవిధం. విషములు నివారించును.

274 రాజమృగాంకం.

రస తామ్ర ఉక్కు, అభ్రక నవరత్నభస్మములు కాంతసిందూరం చిట్టపుసూర్ణముఅన్నీ 1గ మోతాదున చిత్రమూలం కలబంద అల్లం హంసపాదిరసములునూ మూలికలున్నూ మర్దనాచేసి మాత్రలు కట్టి 3 రోజులు వాలుకా యంత్రమునవండి సాంగశీతలానబుచ్చి నేల తాడింపు కొబ్బరిగుంజు వెలిగారం బూరుగుజిగురుగ ఎత్తు చూర్ణము చేసి మినపగింజంత మాత్రలుకట్టి నేతితో సేవించేది. తరువాత చల్ల తాగవలెను. ఇందువలన వింశతిమేహములు బహుమూత్రములు అను

పానములతో ఇచ్చిన శుక్లమేహములు జ్వరాలు మేహములు సన్ని పాతములు నివారణమగును.

275 మహాజ్వరాంకుశం.

రసం నాభి ఒక్కొక్కటి 1గ మాత్రమున్నూ గంధకం వెలి గారం ఒక్కొక్కటి 2 గ మాత్రమున్నూ మిరియాలు 5½ గ మా త్రమున్నూ నేపాళాలు 6 గ నీటితో మర్దనాచేసి మిరియపుప్రమా ణం మాత్రలుచేసి అల్లపురసముతో ఒక్కొకమాత్ర సేవించినచోజ్వ రాలు హరించును. స్త్రీదోషాలకు పంచకోలకషాయముతో యివ్వ వలెను.

276 శీతగజాంకుశం.

రసం 1 గ ఉల్లిపాషాణం 2 గ పాలతుత్తం 4 గ పైడిఉమ్మె త్తాకు రసమునను గురివిందాకురసముననను మర్దనాచేసి మాత్రలు కట్టేది.

277 స్వచ్ఛందభైరవరసము.

రసగంధకాలు నాభి జాజికాయ ఒక్కొకతులం వీనికిసరిగా పిప్పలిచెట్టతోనూరి ధాన్యపుటమందు 3 మండలములుంచి 2గురివింద గింజలంత అల్లపురసముతోగాని తమలపాకు రసముతోగాని శొంఠిజీల కర్రతోగాని ఇచ్చినచో దోషాలు హరించును.

278 సన్నిపాత భైరవరసము.

రసగంధకాలు తాళకంమణిశిల వెలిగారం ఒక్కొకతులం వస నాభి మూడుతులాలు ఇంగిలీకం 1గ చిత్రమూలపుకషాయమునను నిమ్మపండ్లపులుసునను అల్లపురసమునను మర్దనాచేసి గురివింద గిం జంతమాత్రలుచేసి నీడను ఎండబెట్టి అల్లపురసమున ఇచ్చిన సన్నిపాత ములును శొంఠితో ఇచ్చిన అతిసారాలును నివారించును.

279 మహాజ్వరాంకుశము.

ఇంగిలీకం నాభి వెలిగారం మిరియాలు ఒక్కొకతులం నిమ్మ పండ్లరసం 1 జా[illegible]

చి అనుపానవిశేషాలతో శీతజ్వరాలకు అల్లపురసముతోను త్రిదోషాలకు త్రికటుకముతోను సన్నిపాతమునకు వావిలాకురసముతోను జ్వరాతిసారాలకు జీలకర్రతోను కడుపుజబ్బులకు శొంఠితోను మేహమునకు తంగేడుపువ్వుల అగురుతోను ఇచ్చినచో గహరమౌను.

280 వసంతకుసుమాకరము.

బంగారం గ 2 ఎత్తు వెండిగ 2 నాగభస్మంగ 3 కాంతంగ 3 నాగభస్మంగ 4 రసముగ 4 పగడభస్మంగ 4 ముత్యపుభస్మంగ 4 ఆవుపాలు ఆడ్డసరపుఆకురసం వేళ్ళతోను వట్టికేళ్ళు మానుపసుపు మంచిపసుపు బూరుగువేళ్ళు వీనిరసాలతో ప్రత్యేకంగా ఏడేసి పర్యాయాలు భావనచేయవలెను అనుపానము పంచదార తేనె నెయ్యి.

281 మృగాంకము.

రసభస్మము గంధకం సువర్ణభస్మం 3 గ ప్రమాణంతామ్రభస్మం 1 గపరిమాణం తాళకంమణిశిల 2 గ పరిమాణం శుద్ధిచేసి చూర్ణముగానూరి పచ్చగవ్వలలోపోసి ఆగవ్వలమీద వెలిగారం మేకపాలు పోసి నూరి మూసలో వుంచి ఆమూసమీద పెంకుమూతవేసి కోకమన్నిచ్చి పుటముపెట్టి గవ్వలతో నూరుకోవలెను,

282 నారసింహరసము.

నేపాళం గంధకం అమృతం పాదరసము సమానముగాచూర్ణముచేసి గుంజమాత్రము పంచదారతో ఇచ్చేది.

283 సంజీవినీరసం.

రసగంధకాలు నాభి పిప్పళ్లు ముమ్మిణిపళ్ళరసానమర్దించి గురివిందగింజలంతేసి వటుకాలుచేసేది. గరికెడు అల్లపురసమున వావిలాకురసాన గరికెడు వంటకముపెట్టి ఇచ్చేది.

284 కనకసుందరరసము.

ఇంగిలీకం అమృతం మిరియాలు వెలిగారం పిప్పళ్లు సమానముగామర్దించి గుంజమాత్రము తేనెతోఇచ్చిన జ్వరము మానును.

285 మదనకామేశ్వరరసము.

గుంటకలగర ఉల్లి గంజాయి లింగపొట్లవిత్తనాలున్ను చంగల్వ కోష్టు పైడిఉమ్మెత్తగింజలు యాలకులు జాపత్రి జాజికాయలుచూర్ణ ముచేసి 1 భాగముమెత్తు కర్పూరము వేయవలెను. తరువాత కొబ్బరి నీళ్లుపారబోసి అందులోపెనినివేసి పుటంపెట్టి పెంకాయనీళ్ళతోనూరి పోకలంతమాత్రలుచేసి సేవించవలెను.

286 శీతమాతంగేశ్వరము.

రసగంధకాలు హరిదళం మాక్షికం తుత్తం సమానముగా కాకరాకురసాన మర్దనాచేసి రాగిచిప్పఅడుగున ఆముదముపట్టించి పుటముపెట్టి తీసిమర్దించి గుంజామాత్రము తమలపాకురసముతో సేవించిన జ్వరములు హరించును.

287 విద్యాధరరసము.

త్రికటుకం త్రిఫలాలు రసగంధకాలు సైంధవలవణా వెలిగారం వీనికిసమముగా నేపాళాలు పంచిచూర్ణముచేసి గుంజమాత్రమిచ్చిన జ్వరాలుహరించును.

288 త్రిలోకరక్షామణిరసం.

రసగంధకాలు నాభి వెలిగారం ఇంగిలీకం హరిదళం తామ్ర భస్మము నేపాళాలు సమానముగా అల్లపురసాననూరి గుంజమాత్రము అల్లపురసానసేవించిన నన్నిపాతములు హరించును.

289 అగ్నికుమారరసము,

రసగంధకాలు వెలిగారం వసనాభి తామ్రభస్మము మిరియాలు సమముగా జిల్లేడుపాలతోనూరి వజ్రపుమూసలోపంచి ఆమూసను 12 జాములు వాలుకాయంత్రమునవండి మర్దనాచేసి గుంజపరిమాణం వరగోగుచెక్కతో ఇచ్చేది.

290 దినార్ధజ్వరమునకు.

పాలునాభి 2 పాళ్లురసం 3 పాళ్లువెలిగారం 4 పాళ్లునేపాళాలు 5 పాళ్లుఇంగిలీకం వేడినీళ్ళతోమర్దనాచేసి గుంజమాత్రము వటుకాలు చేసి ఒక్కొక్కటి శర్కరతో ఇవ్వవలెను. విషజ్వరములకు అల్లపు రసముతో ఇవ్వవలెను.

291 శూలబడబానలము.

ఇంగిలీకం మైలతుత్తం అమృతం గంధకంరసం ఉమ్మెత్తగింజలు సమానముగా ఉమ్మెత్తాకురసాననూరి 3 జాములు కలబందరసాన వేర్వేర మర్దనాచేసి సెనగగింజంత ఉండలుకట్టి ఒక్కొక్కఉండ గచ్చకప్ప పెరుగు నూనెతో యిచ్చిన శూలలుహరించును.

292 మృత్యుంజయరసము.

రసగంధకాలు నేపాళాలు తాళకం మణిశిల హేమాక్షికం నాభి తామ్రభస్మంసరిగా నేలతాడిదుంపల రసానమర్దించి రాగికుప్పె లోఉంచి పైన తమలపాకులుపరచి ఆపైన మన్ను మెత్తి కుక్కుటపుట మియవలెను. గంధకపువాసనరాగానే దింపవలెను. పిదపనూరి కరా టానవుంచి పంచదారతో గుంజమాత్రము ఇచ్చిన తాపజ్వరాలు శాంతించును. వేడినీళ్లుచల్లార్చి త్రాగించి గండుపోయవలెను.

293 వ్యాధిగజకేసరము.

రసగంధకాలు తామ్రభస్మము లోహభస్మము యాలకులు లవంగాలు అకుపత్రిం ముస్తలు త్రికటుకం తిప్పలీలాలు చిత్రమూలం రేణుకలు విళంగనారాలు లవంగకుసుమం భారంగి ఇవిసమానముగా చూర్ణముచేసి సగముయెత్తు పాంత్రంచెరకడంబెట్టి మర్దనాచేసి గుంజ మాత్రం అనుపానములతో సేవించిన సర్వరోగములు హరించును.

294 శీతజ్వరముఖబాణము.

గారిపాషాణం 1 పాలు కరిర 2 పాళ్లు తాళకం 4 పాళ్లు రాసు న్నం 4 పాళ్ళు మాచిగాకుపసరుతో మర్దనాచేసి గుంజమాత్రమువటు

శాలుచేసి చలివెంకులకు ఒకటి జీలకర్రతోను వేడినీళ్ళతుమర్దనాచేసి ఇచ్చినచో జ్వరములు హరించును. పెరగండి యివ్వవలెను.

295 సింధూరయోగము.

గంధకం గ3 స్వర్ణభస్మం గ3 తామ్రభస్మం గ1 మణిశిల గ2 గంధకం గ2 తాళకం గ7 శుద్ధిచేసి చూర్ణముచేసి పచ్చగవ్వలోఉంచి వానిపై వెలిగారము మేకపాలుపోసి నూరి ఎండనిచ్చి ముఁతలోబెట్టి దానిపైన పెంకుమూతవేసి కోకమున్నులిచ్చి పుటంబెట్టి గవ్వలతో నూరవలెను.

296 సింధూరయోగము 2.

రసగంధకాలు ఒక్కొకపాలు నిమ్మపండు కలబంద చిత్రమూలము తులసి త్రిఫలములు హంసపాదిఆకు సహదేవిఆకు పారిభద్రగోరింటాకు వీనిరసములతోను తేనెతోను భావనచేసి నీడ నెండించి గాజుకుప్పెలోపోసి కోకమన్నులిచ్చి వాలుకాయంత్రమున కుప్పెపెట్టిమూకుడుమూసి సవ్వదీపాన 3 రోజులువండి సాంగశీతలానగ్రుచ్చి తీయవలెను.

297 సర్వజ్వరాంతకరసము.

తాళక లోహ తామ్ర కాంత నాగ భస్మములను అభ్రకం ఉల్లిపాషాణం గలిజేరువేళ్ళు కఫరి సమానముగా కలంగర కశివెంద గలిజేరువేళ్లు బారిజపాకురసాలతో మర్దనాచేసి ముద్దగాచేసి మూసలోవుంచి వాలుకాయంత్రమునవండి అనుపానములతో సేవించిన జ్వరాలుహరించును.

298 దినార్ధరసము (ఇంకొకప్రక్రియ.)

1 పాలురసం 2 పాళ్లుగంధకం 4 పాళ్లు నేపాళాలు 3 పాళ్లు కంగిలీకం వజ్రదంతివేళ్లరసాన మర్దనాచేసి గుంజమాత్రం పంచదాతతో సేవించిన 2 పూటలకు జ్వరముశాంతించును.

299 కనకసుందర రసము (ఇది కొకవిధము)

నాభి ఇంగిలీకం గంధకం పిప్పళ్ళు వెలిగారం ఉమ్మెత్తవిత్తులు మిరియాలు సమానముగా గంజాయిఆకురసముతోగాని అకళికషాయముతోగాని 2 జాములుమర్దనాచేసి సెనగగింజలంత మాత్రలుసేవించిన గ్రహణులు శ్లేష్మాలు అజీర్ణములు జ్వరాతిసారాలు శాంతించును.

300 పూర్ణచంద్రోదయము.

స్వర్ణం 1 పాలు రసం 8 పాళ్ళు గంధకం 16 పాళ్లుపయిడిపత్తి గింజలకషాయానమర్దనాచేసి తరువాత కలబందరసాన మర్దించేది. ఇది గాజుకుప్పెలోవుంచి బలపపుకణికెనుబెట్టి దానికి 7 కోకమన్ను లిచ్చి వాలుకాయంత్రాన రాతింబగళ్లు 3 రోజులువండిన సిందూరించును. దానికిసరిగా కస్తూరి కర్పూరమునుబెట్టి మర్దించవలెను. అనుపానము కస్తూరి శొంఠి పిప్పలి మిరియాలు కర్పూరం యాలకులు లవంగాలు జాజికాయ జాపత్రి నాగకేసరాలు.

301 రససింధూరయోగము.

1 భాగం పాదరసం 2 భాగములు అమృతసారగంధకం 1 భాగము నాగభస్మము వీనినిశుద్ధిచేసి గాజుకుప్పెలోఉంచి కోకమన్నులిచ్చి 3 దినములు వాలుకాయంత్రమున సాధువగు అగ్నినివండేది.

302 సింధూరయోగము.

రసగంధకాలు సీసభస్మము సమముగా శుద్ధిచేసి పొన్నగంటి చిత్రమూలము హంసపాది గలిజేరు కలబంద కామంచిఆకు రసములతోప్రత్యేకముగా మర్దనాచేసి గాజుకుప్పెలోఉంచి కోకమన్నులిచ్చి వాలుకాయంత్రమున నన్నని మంటమీద 30 జాములువండిన సింధూరించును.

303 ఆనందభైరవము.

త్రికటుకం అమృతసారగంధకం ఇంగిలీకము వెలిగారము వీనిని శుద్ధిచేసి నిమ్మపండ్లరసమునను అల్లపురసమునను మాషప్రమాణం వటుకములుచేసికొనవలెను.

304 సన్నిపాతభైరవము.

రసగంధకాలు తాళకం నాభి మశిల వెలిగారం ఇంగిలీకము సమముగాశుద్ధిచేసి చిత్రమూలము నిమ్మపండ్లు అల్లము వీనిరసములతో 3 దినములుమర్దించి మాషమాత్రము నటుకాలుచేసి వుంచుకొని రోగములనుసరించి అనుపానములతో2మాత్రలుచొప్పున సేవించేది.

305 స్వచ్ఛందభైరవి.

రసగంధకాలు నాభి జాజికాయ పిప్పళ్లు శుద్ధిచేసి తమలపాకులు అల్లము రసాలతోమర్దించి మాషమాత్రపువటుకాలు చేసికొనవలెను.

306 విజయభైరవం.

1 పలం నేపాళముగింజలు 4 పలాలుశుద్ధిచేసి నిమ్మపండ్లరసాలమర్దించి సెనగగింజలంత మాత్రలుచేసేది.

307 పేరవిక్రమరసం.

రసం 8 అమృతసారగంధకం13 మణిశిల4 తాళకం6.శుద్ధిచేసి వానిమ్మపూవులరసాన మర్దనాచేసి గాజుకుప్పెలోఉంచి కోకమన్నులిప్పి వాలుకాయంత్రమున నన్న మంటమీద 3 రోజులు వంటచేసేది.

308 రామబాణరసయోగము.

శుద్ధిచేసిన ఉల్లిపాషాణము1 పైలతుత్థం2 పాలతుత్థం4 కాకరాకురసాన మర్దనాచేసి మాషమాత్రపునటుకాలుచేసి 11 దినములదప 1 మాత్రచొ॥ శీతజ్వరాలకు ఇవ్వవలెను. గెంజిపోయవలెను.

309 గ్రహణికి.

ఇంగిలీకం సాంబ్రాణితో పొడిగి నేతితో ఇచ్చేది.

310 చంద్రహాసరసము.

పాదరసం 2 పాళ్ళు అమృతసారగంధకం 6 పాళ్ళు ఇంగిలీకం 2 పాళ్లు వెలిగారం 4 పాళ్లు నాభి 2 పాళ్ళు మణిశిల 2 పాళ్లు శుద్ధి చేసి 4 పాళ్ళు సురేకారం త్రికటుకములు 16 పాళ్ళు లవంగాలు 2 పాళ్లు యాలకులు 3 పాళ్ళు జాజికాయ 2 పాళ్లుఇన్నిటికీ సమముగా దంతిబీజములు పెట్టేది. నిమ్మపళ్ల రసమునను గుంటగలగరాకు రసమునను అల్లపురసమునను వావిలాకు రసమునను త్రిఫల రసమునను మాషమాత్ర వటుకముగా చేసి ఎండించివాడేది. అనుపానము రోగమునసరించి ఉండును.

311 రామబాణ రసయోగము.

మైల తుత్తం 2 పాలతుత్తం 5 ఉల్లిపాషాణము, ఇనిశుద్ధిచేసి కాకరాకు రసాన మర్దనాచేసి వటుకాలుచేసి 11 దినాలు దాటినపిద ప శీతజ్వరాల కిచ్చేది.

312 ఇంకొకవిధము.

1గ పాదరస 1గ వసనాభి 1గ లవంగాలు 1 గంధకం 2గ మిరియాలు 1గ జాజికాయ శుద్ధిచేసి చింతపండురసాన మర్దించి మాష మాత్రము వటుకాలు చేసి పురాణజ్వరాలకు ఒక్కొక్కటియివ్వవలెను.

313 మహాబాల సూర్యోదయము

గంధకం 3పాళ్ళు రసము 3పాళ్ళు నాభి 3పాళ్ళుతామ్రభస్మం 2 పాళ్లు లోహభస్మం 2 పాళ్లు గవ్వల భస్మం 4 పాళ్ళు అభ్రకభస్మం 7పాళ్లు వీనికి సమముగా మిరియాలు వేసి తమలపాకురసముతోను శొంఠికషాయముతోను చిత్రమూలపు రసము తోను మర్దనాచేసి పిదపనీడను ఆరనిచ్చి మూకుటఉంచి కోకమన్నిచ్చి సన్నమంటను పు

టము పెట్టవలెను. చల్లారిన దానిని చిత్రమూలపు రసముతో మర్దించి పూట 1కి అడ్డెగెఎత్తు మాత్ర సేవించిన జ్వరాలు శ్వాసలు దగ్గులు వాంతులు పాండువ్యాధులు శూలలు మేహాలు మూలశంకలు హృద్వ్యాధులు ప్లీహ గుల్మయోని క్షయ వ్యాధులు పినసలు మందాగ్ని అరుచి శ్లేష్మవ్యాధులు లింగదోషాలు మూత్రకృచ్ఛ్రములు మున్నగు వ్యాధులు నిశ్శేషమగును.

314 లోహరసాయనములు.

గంధకం 4పాళ్ళురసం 4పాళ్లు లోహపురజను 11పాళ్లు ఇవి కలబందరసముతోను హంసపాదాకు రసముతోను చిత్రమూల రసముతోను మర్దనాచేసి మూసలోవుంచి కోకమన్నులిచ్చి సన్నమంటను 3 జాములువండి సాంగశీతలాన తీసి హంసపాదాకు రసముతోను చిత్రమూలపురసముతోను నుంబరేణి ఆకురసముతోను గుంటకలగరాకురసముతోను అడ్డసరపు ఆకురసమున చెముడుకపాయముతోను మర్దనాచేసి పూట 1కి అడ్డెగెఎత్తు ఔషధము అనుపానములతో సేవించిన శ్వాస కాసలు వాంతులు పాండువులు హృదయ వ్యాధులు కామిలలు పీనస మృత్పాండువులు శోభులు హరించును.

315 శీతాంశు రసము.

తాళకంతు $1\frac{1}{2}$ మణిశిల తు $1\frac{1}{2}$ శొంఠి తు 1 పిప్పళ్లు తు 1 మిరియాలు తు1 అల్లపురసముతోను నిమ్మపండ్ల రసముచెతను 3 దినాలు మర్దనాచేసి పూటకు చిన్నమెత్తున అనుపానాలతో సేవించిన చో శ్లేష్మములు శ్వాసలు వగర్పులు పైత్యములు నర్పులు కర్ణరోగములు నాసారోగములు గళరోగములు వ్రణరోగములు నేత్రరోగములు మొదలగు రోగములు నశించును.

316 అగ్నికుమార రసము. (శూలలకు)

శుద్ధియైన రసగంధకాలు వెలిగారం సమముగాను నాభి 3భాగములు శంఖ భస్మము 2 భాగములు మిరియాలు 8 భాగములు ఇవి

యన్నియు చూర్ణము చేసి నిమ్మపండ్ల రసముతో మర్దించి 2 గురిగిం జల పరిమాణము మాత్రలుచేసి ఉపయోగించిన సర్వశూలలు నివారించును.

317 మహావాత విధ్వంసి మాత్రలు.

రసగంధకాలు నాగవంగ భస్మాలు లోహం అభ్రకం తామ్రభస్మం నాభి త్రికటుకం తాడికాయచెక్కలు ఉశిరికపప్పు ఇంగిలీకం వెలిగారం సమానముగా చిత్రమూలము నిమ్మపండ్లు అల్లము వావిలాకు జిల్లేడువేళ్ళ గుంటకలగరాకు వెల్లుల్లి ములగచెక్కరసాలతో వేరు వేరుగా ఒక్కొక్క దినం మర్దించి పిదప కుప్పెకట్టుకొని సెనగ గింజలంత మాత్రలు వాడినచో వాతములు హరించును.

318 వాతవిధ్వంసి మాత్రలు.

రసగంధకాలు తామ్రలోహ మాక్షిక భస్మాలు నేపాళం తాళకం త్రికటుకాలు సమానముగా 2 భాగములుగాచేసిచూర్ణముచేసి వావిలాకు కంద జిల్లేడు గుంటకలగరాకు తక్కెడు ఉమ్మెత్తరసములం దు 7 సార్లు మర్దించి 2 గురిజలంత మాత్రలుచేసి మిరియాల చూర్ణముతో సేవించవలెను. మోకాళ్ళపిక్కలు తొడలు వెన్నుపాదములు చీలమండలు పెదవి తల వీనిలో నొప్పి పెడతల పెద్దనరమును దవడలు వెన్నుక్రింద భాగము వీనియందు స్తంభనము శుష్కవాతము జిహ్వాస్తంభవాతము బాహుస్తంభము జఠరస్తంభము అధోభాగమునపుట్టిన వాయువు సర్వవాయువులు నశించును.

319 కోష్ఠవాతమువకు స్వచ్ఛందమాత్రలు.

రసం నాభి గంధకము శుద్ధియైన నేపాళం సమముగా అతివస చిత్రమూలములతో చూర్ణముచేసి జిల్లేడువేళ్ళ కషాయముతో 1 జాము మర్దనాచేసి డోలాయంత్రమున 1 జాముపండి గురిజంత సేవించిన కోష్ఠవాతములు వాతములన్నియు హరించును.

320 రసానంద భైరవిమాత్రలు.

నాభి ఇంగిలీకం రసకర్పూరం రససిందూరము త్రికటుకాలు వెలిగారం లవంగాలు సమముగా చూర్ణముచేసి నిమ్మపండ్ల రసాన 13 జాములు మర్దించి సెనగగింజలంత మాత్రలుచేసి పుచ్చుకొన్నచో సమస్తవైత్యములు మరియు అనేక రోగము నివృత్తియగును.

321 ఆనంద భైరవి మాత్రలు.

త్రిఫలాలు త్రికటుకం ఇంగిలీకము నాభి వెలిగారం సమముగా చూర్ణముచేసి నిమ్మరసమున నూరి సెనగగింజంత మాత్రలు ఇవ్వవలెను.

322 వహ్నికుమారమాత్రలు.

రసగంధకాలు శంఖ భస్మము పేర్చినవెలిగారం సమముగాను శుద్ధిచేసిన నాభి 3 భాగములు మిరియాలు 8 భాగములు ఇవిగుటకలగరాకు రసాననూరి సెనగగింజలంత మాత్రలు సేవించేది.

323 తరుణార్క రసమాత్రలు,

అభ్రకభస్మం నాభి గరళం రక్తచందనం వంగభస్మము వెలిగారం ఇవి సమానముగా చేర్చి 3 దినములు మర్దించి ఆవగింజలంత మాత్రలు అనుపానములతో సేవించినచో సర్వ జ్వరములు హరించును.

324 రసానంద భైరవి. (మరొక విధము.)

పాదరసం ౧ భాగం నాభి ౧ భాగం గంధకం ౧ భాగం జాజికాయ 4 తులాలు పిప్పళ్ళు భాగం 3 ఈవిధముగా చూర్ణముచేసి తేనె తమలపాకు రసమున మర్దనాచేసి గురిజప్రమాణం మాత్రలుచేసి అల్లపురసము తమ్మిపూల రసము అనుపానములతో సేవించిన సకలజ్వరములు అజీర్ణము వాంతి శిరోరోగములు అగ్నిమాంద్యము జలుబు నివారణ మగును. చంటిపిల్లలకు సెనగగింజంతచాలును.

325 సౌవీరసంజీవమాత్రలు.

నాగవార ఆకుజెముడు రసములు 3 సోలలు మూకుట్లో వుం
చి 1 తులం సౌవీరం పొడిచేసి పైరసములలో నుంచి సన్ననిమంటపై
వుడికించి గురిజంతమాత్రలుచేయవలెను. శొంఠి తేనెతో బాగుగా
నూరి మాత్రలకు మాటుచేసి యిచ్చేది వాయువులకు 6 మాత్రలు
పన్ని పాతములకు 3 మాత్రలు సవాయికి 9 మాత్రలు. భక్ష్యము వె
ణుబియ్యపు అన్నము, జొన్నఅన్నము వేయించిన ఉప్పు ఆవుమజ్జిగ
శేష్ణము పొంగినచో కాచు తుమ్మాకు పటికె తములపాకులతోడి
మెలు 3 సోలలనీళ్ళలోవేసి 8 భాగం మిగిలేవరకు కాచి వడపోసి
పొద్దునపూట 3 రోజులు యివ్వవలెను. ఉష్ణము పొంగనిచో కషా
యమక్కరలేదు.

326 స్వచ్ఛందమాత్రలు. (వాతములకు.)

శుద్ధియైన రసం లోహభస్మము స్వర్ణమాక్షిక భస్మము గంధ
కం తాళకం కరకపిందెలు ఇముదపుగింజలు వావిలి త్రికటుకం వేచిన
వెలిగారం శుద్ధియైన నాభి సమముగా వావిలాకు రసాన 1 దినం మ
ర్దనాచేసి బోడతరరసముతో 1 దినంచుర్గించి 2 గురిగింజలప్రమాణం
మాత్రలుచేసి వాడవలెను. అనుపానం దుంపరాష్ట్రం తిప్పతీగె దేవ
దారుచెక్క శొంఠి ఆముదపువేరు వీనికషాయముతో గుగ్గిలపుచూ
ర్ణమునూన్న పుచ్చుకొన్నచో వాతములు హరించును.

327 స్వచ్ఛందమాత్రలు. (కోష్ఠవాతములకు)

నాభి గంధకం రసం నేపాళం శుద్ధిచేసినదిన్ని సమముగా అతి
వసచిత్రమూలము ఆపైచెప్పిన 6 వస్తువులునూ చూర్ణముచేసి జిల్లేడు
వేళ్ళ కషాయముతో 1 జాము మర్దించి, డోలాయంత్రమున 1 జా
మువండి గురిగింజప్రమాణం సేవించిన కోష్ఠవాతములు హరించును.

328 లఘుసూర్యావర్తిమాత్రలు.

2 తులాలఅభ్రక భస్మము 2 తు శుద్ధియైననాభి 2 తు తిప్పసత్తు 2 తు వెలిగారం తు $\frac{1}{2}$ మూక్తికభస్మం తు $1\frac{1}{2}$ నత్తుభస్మం తు $1\frac{1}{2}$ లవంగాలు తు $1\frac{1}{2}$ వీనికి సయానముగా ఇంగిలీకము ఉంచి అన్నిటిని చూర్ణముచేసి నిమ్మపండ్లు దాక్షపండ్లు దానిమ్మ పెద్ద వుసిరిక చింతపండు అల్లము మాదిఫలము పులిచెంచలాకు జీలకర్ర ఆరంజి పండ్లు నారదబ్బపండ్లు వీనిరసాలతో వేరువేరుగామర్దనాచేసి మృదువైన పానకమువచ్చేవరకు మర్దనాచేసి కుప్పి చెట్టునీడను ఆరనిచ్చి వెదరుగొట్టములోదాచి సెనగగింజలంతేసి మాత్రలుచేసి వాడవలెను దీనివలన ఉన్మాదాలు పైత్యాలు నివర్తించును.ఇది శ్రేష్ఠయోగము.

329 వాతరాక్షసం. (కుప్పెకట్టు)

తగర సీస కాంత సువర్ణ రజిత భస్మాలు శుద్ధిచేసిన నాభి ఇంగిలీకము వెలిగారము పాలతు త్తనేపాళాలు సమముగాచేర్చి తిక్కటుకముల కషాయముతో 1 దినం మర్దనాచేసి నీడను గుళికలు ఎండబెట్టి కాశీకుప్పెకు కోకమన్నులిచ్చి వాలుకాయంతాగిన మందాగ్నిని 2 జాములువండి సాంగశీతలానబుచ్చి అనుపానములతో అడ్డిగఎత్తుసేవించిన సకల వ్యాధులు నివారణమగును.

230 శీతాంశురస మాత్రలు.

మణిశిల తాళకం శొంఠి ఒక్కొకతులం మిరియాలు 2 తులాలు చొప్పున 3 రోజులు నిమ్మపండ్లరసాన మర్ధించి సెనగగింజలంతమాత్రలుకట్టి తేనె అల్లము ధనియాలరసముతో వేడినీళ్ళతో సేవించినచో పైత్య శీత జ్వరములు పైత్యవాతములు నివారణమగును.

ఈమందు నీళ్ళతోగాని నిమ్మరసముతోగాని కంటికివేసినచో సకల శిరోభారములును నివారించును.

331 వైత్యవాయువులకు మాత్రలు.

2 పాళ్లు గాడిదగడపాకు 1 పాలు ఉప్పు మంగలానవేసి బూడిదచేసి వలసినప్పుడు నీటితోకుంకుడుగింజంత తేనెతో సేవించిన ఆకలినయమగును.

332 వాయువు మాత్రలు.

రసకర్పూరము వాయువిళంగాలు ఒక్కొక్కపలం చొప్పున కూర్చి 125 పాపటకాయలరసముతో మర్దనాచేసి మిరియాల పరిమాణం మాత్రలుకట్టి తిప్పతీగ అకునూరి చేర్పనచ్చును, ఇచ్ఛాపథ్యము.

333 ఆనందభైరవీమాత్రలు.

త్రికటుకం వసనాభి ఇంగిలీకం నిమ్మకాయరసములుసుతో మర్దించిపెసరగింజంత మాత్రలుకట్టి నీడను ఎండించి కాకకు ముది మిరియాలకషాయముతో సేవించేది. వైత్యవాయువ్రగానున్నచో తమలపాకులతో ఇవ్వవలెను. ఇచ్ఛాపథ్యం.

334 మేహాంతకరసాయనమాత్రలు

1 తులం ఇంగిలీకం 1 తులం రససిందూరము 2 తులాల శిలాజితు ½ తులం లవంగాలు 5 కర్పూరపుపళ్లు కషాయముపెట్టి దానిలో మర్దనాచేసి మాత్రలు కట్టవలెను.

335 అజీర్ణహర మాత్రలు.

రసకర్పూరము చనుపాలలో శుద్ధిచేసి శొంఠిపొడి వస్త్రగాళితంపట్టి 2 పాళ్లను చనుబాలతో మర్దనాచేసి పెసరగింజంత మాత్రలు కట్టుకోవలెను.

336 శీతలహర మాత్రలు.

మిరియాలు కరక్కాయ సన్నరాష్ట్రము పసుపుసమముగాదంచి వస్త్రగాళితంచేసి పటికబెల్లపు పానకముతో మర్దించి కుంకుడుగింజంత మాత్రలు చేయవలెను. జలుబుచేసే వస్తువులు లేని పథ్యం.

337 కస్తూరి మాత్రలు.

2 గురిగింజలయెత్తుకస్తూరి 4గురిగింజలయెత్తుగోరోజనము 4 గు ఎత్తు పావుదార త్రియూచారం 0—0—6 ఎత్తు రసకర్పూరం రససిం దూరం కుంకుమపుష్పం పచ్చకర్పూరం చందనంత్రికటుకంత్రిఫలాలు శుద్ధిచేసిన యింగిలీకం ఇవి రకానికి 1 గ ఎత్తు సదాపాకు 0—0—6 ఎత్తు జున్ను 5 గురిజలయెత్తు బాగుగా నూరి ఆకుజెముకు కర్పూరవల్లి గుంటకలగరాకు పుల్లజెముకు కృష్ణతులసి రసములతో నూరి మాత్ర లయ్యే పాకమయ్యే సమయాన 1 గు ఎత్తు పురుగువేసి కలిపి మా త్రలు కట్టవలెను.

338 వాయుహర మాత్రలు.

వెర్రిపుచ్చకాయను ఎండబెట్టి, త్రికటుకం త్రిఫలాలు దినుసు కొక్కొక ఫలం సొప్పనవేసి కలిపినూరి నిమ్మకాయలు వావిలాకు రసముతో మర్దించి మాత్రలు కట్టుకోవలెను.

339 సర్వసెగకు చూర్ణము.

కన్నెకుమారి 9 డబ్బుల ఎత్తు చూర్ణముచేసి యాలకులు 1 తు లవంగాలు తు1 నల్లజీలకర్ర తు1 జాపత్రి తు1 జాజికాయ తు1 పంచ దార ½ శేరు సైదినుసుల చూర్ణములో పంచదార కలిపి పూటకు తు4 చొప్పన 2 పూటలుగా 13 రోజులుసేవించేది ఇచ్ఛాపథ్యము.

340 జోగిరసము.

రసగంధకాలు వసనాభి పాముగరళము ఉల్లిపాషాణం అభ్రకం వెలిగారం హరిదళం ఇంగిలీకం అతివస నిర్విషం గజపిప్పళ్లు వస మైల తుత్తం యష్టిమధుకం కటకరోహిణి దొడ్డిపాషాణం గారీపాషాణం గంటుభారంగి ఖండిమణిశిల రక్తమణిశిల సర్వక్షారం యవక్షారం వజ్రికారం సముద్రలవణం సైంధవలవణం సౌవర్చలవణం బిడాలవణం కాచలవణం శిలాజిత్తు కర్పూర శిలాజిత్తు తెల్ల జీలకర్ర నల్లజీలకర్ర

త్రికటుకం నేపాళాలు చిత్రమూలం ములగచెక్క వులిమిరిచెక్క వరగోగుచెక్క చాగగడ్డలు యాలకులు లవంగాలు ఆకుపత్రి పటిక సురేకారం విళంగం చుగల్వకోష్టు కర్కాటకశృంగి తకోలం జటామాంసి ముషిణిపిత్తులు ఉక్కుభస్మము తామ్రభస్మము అయస్కాంతభస్మము నాగభస్మము స్వర్ణభస్మము రజితభస్మము కంచుభస్మము మౌక్తికభస్మము పగడభస్మము కెంపుభస్మ గోమేధికభస్మం పుష్యరాగభస్మం పచ్చలభస్మం వైడూర్యభస్మం వజ్రభస్మం మరకతభస్మం వీనిని సమభాగములుగా ఉంచుకొనవలెను. ఉన్నిత్త అడ్డసరం చండ్రిచెక్క పర్పాటకు ఆముదపాకు చిత్రమూలం దొండాకు పల్లేరుపకారవేళ్ళు తుంగముస్తలు చిన్నములగ పెద్దములగ చిట్టిములగ పల్లేరు మాండూకబ్రహ్మి బోడసరం బ్రహ్మనండి దూలదానురవేళ్లు మునగాకు గుంటకలగరాకు విషముష్టిఆకు కేసరనల్లేరు గజ్జేరు నిమ్మపండ్లపులుసు జిల్లేడుపాలు కొడిసెచెక్క కాకరఆకు చేదుపొట్లతక్కలఆకు వెదురాకు వావిలాకు చింతాకు గిలిగిచ్చ మరిపాలు రావిచెక్క జువ్విచెక్క వంగఆకు వేపమానెలు దిరిసెనపుఆకు మామిడిచెక్క పొన్నపువ్వు పనసఆకు పొగడఆకు రేలాకు కలిగొట్టవేళ్ళు రేగాకు దాక్షపళ్ళరసము త్యాగవేళ్ళు పేంఖణపు పువ్వు గురివిందపువ్వు మల్లెపువ్వు మొల్లపువ్వు దుష్టపు ఆకు బలుసుకూర కలబంద సర్పాక్షి ఆరెపువ్వు వెలమసంధి వులిమిరి ఉత్తరేణిఆకు ఉసిరిక పప్పు నేలవుసిరికె తాడికాయలు కరక్కాయలు చెముడుబాలు పిల్లిపినరవేళ్లు గొలిమిడిఆకు నల్లగొలిమిడిఆకు బూరుగువేళ్లు మోదుగుచెక్క మరాటిమొగ్గలు పిన్నముత్తువపులగము పెద్దముత్తువపులగము చిట్టిపొట్లవిత్తులు విష్ణుక్రాంత రేగడిదూల యీతాకు చెంకాయనీళ్లు అరటిదుంప తాటియాకు తుమ్మికవేళ్ళచెక్క తామరాకు కలువదుంప వట్టివేళ్ళు నాచురసం కురువేళ్ళు పులస ఆకు మినపఆకు సెగఆకు నల్ల

గజ్జేరు తెల్లవుప్పివేళ్ళు పెన్నేరుగడ్డలు నేలగుమ్మిడిగడ్డలు నేలతంగేడాకు దింతినవేళ్ళు గానుగవేళ్ళు జీడినూనె గొల్లజీడాకురసం బిళ్ళాకురసం పొన్నగంటికూర చాతరాసిఆకు చక్రవర్తిఆకు కొత్తిమీరి చామాకు అడివికంద నారదబ్బపండ్లపులుసు దబ్బపండ్లపులుసువావిలికూర గుమ్మడిపంటిరసము వీనిరసములుపోసి మర్దించిన విత్తులుగల్గిన చెట్లనిత్తులతైలములు తీసిపోసి మర్దనాచేసి ఒకొక్కతైలమునఒక్కొకరోజు మర్దనాచేసిన తరువాత దానిని గాజుకుప్పెలోపుంచి చీరమన్నులిచ్చి వాలుకాయంత్రమున మందాగ్నియందు ఒకదినము ఉత్తమాగ్నియందు ఒకదినమువండి సాంగశీతలానగుర్చి ఖల్వమునందుంచుకొని దానియందు నెమలి బల్లి కుక్క నక్క ఎనుచోతు తొండ తోడేలు జింక పులి ఏనుగు యెలుగు గుఱ్ఱం గాడిద మీను మేక అడవిమనిషి కోడి పాము ఎలుక ఊసరవిల్లి గద్ద కాకి పిచ్చుక గువ్వ బబ్బులుగు ఎద్దు కుందేలు కోతి కొంగ కప్ప గ్రద్ద గోరువంక లకుముకి గబ్బిలము యేటిగింత కోవెల పైడికంకె పాలపిట్ట చిలుక చాతకము పాలపిట్ట తేలు చిలుక మొదలగు జలచర భూచరములగు జంతు పక్షి జాతులన్నింటి చేదుకట్లను తీసి మొసలి చొర అలుగు నీటిపాము ఆరికిపీత మొదలగువాని పైత్యములుపోసి మర్దనాచేసి తయారుచేసినఔషధము పెసరగింజంత కర్పూరము అనుపానముతో నూదిమొనకు వచ్చినంత మందును సేవించినచో ఏరోగమైనను మానును, నూనెతో అభ్యంజనముచేయవలెను. పెరుగు వంటకం పథ్యము. కర్పూరం శీగంధం వట్టివేళ్ళున్నూ మర్దనాచేసి శరీరముపై ఆరగా ఆరగా పూయుచు కొబ్బరినీళ్లు దాహమునకు పుచ్చుకోవలెను. అదికానిచో పానకమైనను యీయవచ్చును. చెరుకుముక్కలుతినిపించవలెను. ఈశ్రేష్ఠమైనయోగము చింతామణిలోనిది.

341 తలవెండ్రుకలు ఊడకుండుటకు.

ఆవుపాలు 2కుంచములు గేదెపాలు 1కుంచెము కలిపి బాగుగా మరగనిచ్చి 4 పాళ్ళు ఊరుగనిత్తుల పొడుమును1పాలు చిత్రమూలపు వేళ్ళపొడుమును ఆకాగినపాలలోపోసి తోముపెట్టి మనుసటినా డాపెరుగును తరచగావెళ్ళిన వెన్నకాచి ఆనెయ్యి 1దినములు తలఅంటుకొని నువ్వులపిండితోగాని ఉసిరికపిండితోగాని తలకడుగుకొనిన ఊడిపోయినవెండ్రుకలుమరలమొలిచిఊడిపోవనున్న కేశములనుగట్టిపరచును.

342 స్వచ్ఛందభైరవరసము.

రసం నాభి గంధకం జాజికాయ బొక్కొక్కటి ఒక్కొక్కతులం చేర్చి వీనికి సమానముగా పిప్పలిచెట్లు ఖజ్జలిగా మర్దనాచేసి ధాన్యపుటమునందు 3 మండలములుంచి 2 గురిజలుంత అల్లపురసముతోనైనను తమలపాకులరసముతోనైనను శొంఠి జీలకర్రలతోనైనను ఈయవలెను.

343 (1) సిందూరయోగము.

3గ గంధకం 3గ స్వర్ణభస్మం 1గ తామ్రభస్మం 1గ మణిశిల 1గ తాళకం వీనిని శుద్ధిచేసి ఒకటిగానూరి పచ్చగవ్వలలోపోసి, దానిమీద మేకపాలు వెలిగారంపోసి మెత్తగానూరి ఎండబెట్టి ముంతలోనుంచి పెంకుమూసి చీరమన్నులిచ్చి పుటంపెట్టి తీసి గవ్వలతోకూడనూరుకోవలెను.

343 (2) సిందూరయోగము.

రసగంధకాలు చెరివకపాలు నిమ్మపండ్లరసముతోను కలబంద రసముతోను చిత్రమూలపు రసముతోను తులసిఆకు రసముతోను త్రిఫలాలరసముతోను తేనెతోను హంసపాదిఆకు రసముతోను సహదేవిఆకురసముతోను పారిభద్ర రసముతోను గోరంటాకు రసము

తోను భావనచేసి నీడను ఎండబెట్టి గాజుకుప్పెలోబోసి కోకమన్నలిచ్చి వాలుకాయంత్రమున కుప్పెబెట్టి మూకుడు పైనమూతవేసి యంత్రించి పొయ్యిమీదదీపాగ్నిని 3 దినములునండి సాంగశీతలానగ్రుచ్చిన ఇంద్రగోపచ్ఛాయగానుండును.

344 కఠినవ్యాధి హరమాత్రలు.

శంఖుపాషాణమును సహదేవి ఆకుపసరున 7 దినములు ప్రతిదినం ఉదయంనూరి సాయంత్రంవఱకు ఎండనిచ్చి మఱునటిరోజు తిరిగి ఆపసరుతోనే నూరవలెను. 8వ దినమునను ఆపసరుచేతనే మర్దించి పెసరగింజకన్న చిన్నమాత్రలు చేసేది. అనుపానం చనుబాలుగాని తేనెగాని వాడవలెను. పులుసు మద్యం గంజి అన్నం తినవలెను.

345 పార్శ్వవాయువులకు మాత్రలు.

కరక్కాయపొడమును వస్త్రగాళితంచేసి ఆపొడి 14 తులాలున్నూ వస్త్రగాళితంచేసిన శొంఠిపొడి 1 తులమునెత్తున్నూ మిరియాలపొడి 1 తులంఎత్తున్నూ వేడిచేసిన పిప్పళ్లు 1 తులం ఎత్తున్నూ ఆవాలు 1 తులం చిత్రమూలం 1 తులం సురేకారం 1 తులం బెల్లం 1 తులం వామం 0-2-0 ఎత్తు పాపటకాయ లోపలిగుంజు 1 తులం ముసాంబరం రెండుతులాలన్నర వొలిచిన తెల్లపాయలు 20 న్ని కొద్దిగా నూనె బెల్లము యీవస్తువులను ఖల్వములో మెత్తగానూరి బెల్లపుసీళ్ళను అందులో పోయుచు మాత్ర అయ్యేపర్యంతం మర్దించి పెద్దసెనగగింజలంతేసి మాత్రలు చేయవలెను.

పథ్యం—పులుసు—మద్యం.

జలుబు వాయువు వస్తువులు కూడదు.

అనుపానం—కృష్ణతులసి మిరియాలు నూరి ఆ ముద్దతోగాని కృష్ణతులసిముద్దతోగాని పుచ్చుకోవలెను.

346 అప్పటం కస్తూరిమాత్రలు.

జున్ను కస్తూరి గోరోజనం పావుదారు దినుసునకు 4 గురిజల ఎత్తుకుంకుమపుష్ప పచ్చకర్పూరం చందనందినుసునకు 2 గురిజలఎత్తు త్రియూచారం అర్ధణాయెత్తు సదాపాకు అర్ధణాయెత్తు పై రసములలో మర్దించి పుటంవేసి మాత్రలు కట్టుకోవలెను.

347 గోక్షీరాదిమాత్రలు.

16 పలములనీళ్ళలో 28 పలముల సమూలమైన పల్లేరువేసి చెరినగం ఇగురునట్లు కాగనిచ్చి కాచి వడకట్టి అందులో 2 పలముల గుగ్గిలము పొడుముచేసి గుడపాకము వచ్చుదనుక కాగనిచ్చి త్రిఫలాలు త్రికటుకములు తుంగముస్తెలు జాతికి 1 పలముచొప్పున చూర్ణము చేసి కలిపి కుంకుడుకాయంత మాత్రలుగా కట్టి సేవించేది. ఇది సేవించినందువలన బహుమూత్రము మూత్రకృచ్ఛ్రము మూత్రఘాతము వాతరక్తము వాతరోగములు శుక్లదోషములు శాంతించును. ఇవి 40 దినములు రోజుకు 2 పూటల చొప్పున పూటకొక మాత్రగా సేవించవలెను.

348 నంజు వాపు రసహట్లకు కీళ్ళనొప్పులకు మాత్రలు

బాగుగా పుటములు పడ్డ కటూరిలోహం 1 తులం రసకర్పూరం 1 తులం పిప్పళ్ళు $\frac{1}{2}$ తులం తమలపాకులరసముతో మర్దనాచేసి కుంకుడుగింజంతమాత్రలు పూటకు 3 చొప్పున 2 పూటలున్ను 3 దినములు సేవించవలెను. మాత్రను తేనెలోముంచి అంగుటిలోపలికి వేసుకొనేది. అట్లుగానిచో మాత్రలను పిప్పళ్ళు తమలపాకురసముతో మెత్తగానూరి ఆరబెట్టి సేవింపవచ్చును. మాత్రలు వేసికొన్నతోడనే పదితమలపాకులు కరక్కాయపేడుతో నమలి మ్రింగవలెను. ఈవిధముగా ప్రతిపూటా చేయవలెను. వీనివలన 1, 2 విరేచనములగును. పథ్యం కందిపప్పుకట్టు కందిపప్పు నింతపొట్టు ధనియాలకారము ఆవు చల్ల ప్రాతచింతకాయపచ్చడి మొ॥

349 అజీర్తికిమాత్రలు.

మిరియాలు వాము సుగండకాల్పు రసకర్పూరం సమభాగాలు గుంటకన్నాకురసాన మర్దించి గురుగింజంత మాత్రలుచేయవలెను.

350 వాయుహరభేది మాత్రలు.

రసం నాభి గంధకం వెలిగారం శొంఠి పిప్పలి తాళకం మిరియాలు తాడికాయలు ఉసిరికపప్పు ఇవి సమపాళ్ళు నేపాళాలు 8 పాళ్లు నిమ్మకాయరసాన మర్దించి మాత్రలు కట్టవలెను.

351 ఉబ్బసమునకు.

బెల్లమును తెల్లజిల్లేడు పూరసలోవుంచి నూరి చిన్నగచ్చకాయంత మాత్రలుచేసి 7 పూటలు యివ్వనలెను.

352 వాంతిని నిలుపుటకు.

జిల్లేడుపూతతో నల్లమందును నూరి కుంకుడుగింజంత మాత్ర చేసి సేవించవలెను.

353 మదనకామేశ్వర రసము.

ఉల్లి గుంటగలగర గంజాయి లింగపొట్ల పైడి ఉమ్మెత్త వీనివిత్తనములును ఏలకులు జాజికాయలు చంగల్వకోష్టు జాపత్రియును చూర్ణముగానూరి వీనిలో 1 భాగమెత్తు కర్పూరము వేయవలెను. వీనిని కొబ్బరికాయ నీళ్ళుపారబోసి కాయలోపోసి పుటంవేసి చల్లార్చి తీసి కొబ్బరినీటితోనూరి పోకలంతంత గుళికలుగాజేసి ఒక్కొక్కగుళిక చొప్పున సేవించవలెను.

354 తిప్పసత్తు తీసేక్రమము.

తిప్పతీగపైనుండు బెరడుతీసివేసి బెత్తెడుముక్కలుగా ఖండించి రోటదంచి బానలో చన్నీటవేసి కలిపి పిడిచి పిప్పిని తీసివేసి యింకొక బానలో వడియకట్టనలెను. అది తేరుకొన్న పిదప నీళ్ళువొడుస్తూవచ్చినయెడల అడుగున తెల్లనిసత్తు నిలుచును. దానిలోకలిబోసికలి

సి తేరనిచ్చి వడియకట్టవలెను. అడుగునతేరిన తిప్పసత్తునుమూకుట్లో ఉంచి ఎండబెట్టవలెను. పిమ్మట ఆకుపత్రికం చంగల్వకోష్టు గంధి కూరవేళ్ళు దినిశపప్పు కుంకుమపువ్వు నాగకేసరాలు దాక్షపండ్లు యాలకులు కర్పూరం శ్రీగంధం చందనం శిలాజిత్తు తిక్కటుకం యష్టిమధుకం పెన్నేరుచుంప పిల్లిపీసర నేలగుమ్మడి పల్లేరువేళ్ళు కర్కాటకసన్నిజాజికాయలు తక్కోలపుట్లు కచ్చూరాలు వీనిని కర్షప్రమాణాల చొప్పననూ వీనికి రెట్టింపు తిప్పసత్తు పెట్టి చూర్ణమునూరి తేనె శర్కర ఆవునేతులలో దేనితోనైనను సేవించినచో గుణమిచ్చును.

355 మదనకామేశ్వరము.

యాలకులు లవంగాలు ఆకుపత్రి నాగకేసరాలు దాక్షపండ్లు చంగల్వకోష్టు కచ్చూరాలు సదాపవిత్తులు యష్టిమధుకం జాపత్రి ఖర్జూరపుపండ్లు దూలగొండిగింజలు తిప్పసత్తు పిల్లిపీసరవేళ్ళు నేలతాడిదుంపలు పెన్నేరుచుంపలు ఉత్తరేణిగింజలు, నేలగుమ్మడిదుంపలు సముద్రపాలగింజలు తిక్కటుకాలు చారపప్పు రాస్నమొంతులు జాజికాయలు అక్కలకరి వాయువిడంగాలు చివుకు వెలగవేళ్ళు చిత్రమూలపువేళ్ళు బూసగుబంక అభ్రకం తక్కోలపుబొట్ట దామెరదుంప కుంకుమపువ్వు నల్లజీలకర్ర గంటుభోరంగి జీడిపలుకులు కొడిసెపాలు ముత్తనపులగపువేళ్ళు భూచక్కెరదుంప పచ్చిపులుసు తాటిగుంజు ఉసిరికపప్పు సుగంధిపాలవేళ్ళు కస్తూరి వేంఖణపుపువ్వు వెదురుబియ్యము గుంటగలగరగింజలు గొబ్బిగింజలు పెద్దముత్తువపులగంవేళ్ళు పిన్నముత్తువపులగంవేళ్ళు తెల్లనువ్వులు బొబ్బరలు మినుములు సమానభాగాలుగాచేర్చి చూర్ణముగాఖించి దానికి సమముగా గంజాయిచూర్ణముచేర్చి కొబ్బరినీళ్లతో ఖల్వాన 7 దినములు భావనచేసేది. తరువాత 2 దినములు అరటిదుంపరసముతోను 3 దినములు పిల్లిపీసరవేళ్లరసముతోను 1 దినం పన్నీటితోను భావనచేసి

ఎండిచి ఎండినచూర్ణమునకు సమముగా శర్కరపెట్టి లేతపాకానికి రానిచ్చి చూర్ణము కలిపి దించి దోడకాయలంతమాత్రలు తేనెతో సాయంత్రములందు సేవించి మధురాహారములు తినవలెను.

356 బాలసూర్యోదయము.

నాభి రసం గంధకం 3 పాళ్ళున్ను తామ్ర లోహభస్మాలు 2 పాళ్ళున్ను గవ్వలభస్మం 4 పాళ్ళున్ను అభ్రభస్మం 7 పాళ్ళున్నుకలిపి వీనికి సమముగా మిరియాలు వేయవలెను. దానినిశొంఠికషాయము తోను చిత్రమూలపురసముతోను తమలపాకులరసముతోను ఖల్వమున 3 దినములు మర్దించి పిదప నీటిని ఆరనిచ్చి మూకుటమూసి చీరమన్ను లిచ్చి నన్నమంటలో పుటంవేసేది. దింపి చల్లార్చి ఆ ఔషధమును తిరి గి చిత్రమూలపురసమున నూరి పూటకు అడ్డిగ చొప్పునసేవించినచో జ్వరాలు శ్వాసలు వాంతులు దగ్గులు శూలలు పాండురోగములు మూలశంకలు మేహములు హృదయవ్యాధులు ప్లీహవ్యాధులు గుల్మ వ్యాధులు క్షయలు యోనిరోగములు పీనసలు మందాగ్ని అరుచి శ్లేష్మవ్యాధులు లింగదోషములు మూత్రకృచ్ఛ్రాలు మున్నగు రోగ ములు అనుపాన భేదములచే శాంతినందును.

357 శీతాంశురస మాత్రలు.

తాళకం మణిశిల శొంఠి ఒక్కొకతులమున్ను మిరియాలు 2 తులములున్నూ చూర్ణముచేసి 3 దినములు నిమ్మపండ్లరసముతోమర్ద నాచేసి సెనగగింజలంతమాత్రలు కట్టి ధనియాలరసం తేనె అల్లపు రసం ఉష్ణోదకాల అనుపానముతో సేవించవలెను. ఇందువలన పైత్య జ్వరములు శీతపైత్యములు పైత్యవాతములు హరించును.

ఈమందును నిమ్మపులుసుతోనైనను నీళ్ళతోనైనను చాది కంటికి వేసినయెడల సకలశిరోవ్యధలు హరించును. ఇది బహుశ్లేష్మ మైన కలికము.

358 పైత్యాంతకము.

లవంగాలు యాలక్కాయలు జీలకర్ర ధనియాలు జాపత్రి నిమ్మతోలు తెల్లచక్కెర వీనిని దినుసుకొక పలము చొప్పున తేనెలో మర్దించి పెసలనగగింజంత మాత్రలు కట్టి సేవించేది.

359 జోగిరస సంజీవసుఖమాత్రలు.

రసం నాభి అమరశిలగంధకం నెల్లిగారం తాళకం త్రికటుకాలు తాడికాయ ఉసిరికపప్పు నేపాళాలు ఒక్కొక్క తులం గుంటకలగరాకు రసాన మర్దించి గుంజపరిమాణం మాత్రలు కట్టుకోవలెను.

360 చచ్చు తిమ్మిరులకుమాత్రలు

త్రికటుకాలు సైంధవ సౌవర్చలనలాలు సమశీలకర్ర ఇంగువ సమముగాచేర్చి తెలగపల్లతో బాగానూరి మాత్రలుచేసికోవలెను.

361 [illegible]

ఇంగిలీకం 1తు జాపత్రి 1తు [illegible] 3తులు మంచు 5 తులు [illegible] 7 పొట్టనిళ్ళతో 1 మాసము లునూరి మిరియపుపరిమాణం మాత్రలు చేసుకోవలెను.

అనుపానము ఆవునేతిలోగాని శేక్కరలోగాని పంచదారలోగాని అనుపానముచేసి జాతీపూట 1 మాత్ర యివ్వవలెను. బ్రహ్మచర్యము వీర్యవృద్ధిచేయును.

362 బాలార నవ్వాగ్నిబలము మాత్రలు.

మాతిషిద్ధాన్ని [illegible] కోతాంసురసం గవ్వచ్చిచిప్పిలిగర సం సన్నిపాతజ్వరాక్రమణ [illegible] కాలసినంత సమభాగాలుచేర్చి దాని లో కొంచెము గరళశుంచేర్చి గుంటగలగాకరసాన మర్దించి పెసర గింజ ప్రమాణం మాత్రలు చేసుకొనవలెను. సమస్తరోగాలకూ చనుబాలతో లేదా నానుగరించి యివ్వవచ్చును. పిల్లలకుకూడా ఉపయోగించును.

363 సర్వవిధరోగములకు నొప్పులకు.

గొడ్డుశియును నాభియును 3 రోజులకాలం గోమూత్రముతో కొత్తకొత్తగాపోసి ఊరినతరువాత నాభినివేరుగా తీసివేసి దానిని ముద్దార్చింగుతో సమభాగంగావేసి మిరియాలు ముడిలవంగాలు 2 పాళ్లు వేసియుంచి నిమ్మరసంతోనూరి మాత్రలుచేయవలెను. దీనికి పులుసు తగులకూడదు.

364 పరిమళ మాత్రలు.

[illegible] యాలకాయలు లవంగాలు చలవమిరియాలు జాజికాయలు జాపత్రి వెల్లకాచు వట్టివేరు సుగంధిపాలవేళ్లు నలుపు అక్కలకర్ర మునాళిబుల్లు కలుపుపచ్చ సనుపుకు 1 పలముచొప్పున పచ్చకర్పూరం కు. కునుపూర్ణ సనుపుకు పావలాయెత్తు కలిపి నూరి వస్త్రగాళితం పట్టి పుస్తులు ముద్దనాచేసి మాత్రచేసి నీడను ఆరబెట్టవలెను. ఈమాత్రలు తొంబూలముతో నాడనచ్చును.

365 భేదిమాత్రలు.

కొండ ఆముదపుగింజలు బాగుగానూరి వెసరగింజ పరిమాణపు మాత్రలు చేసేది భేదిసశేషముగా నైనపిదప బియ్యం పప్పుకలసిన పులగం యిచ్చేది. ఇచ్ఛాపథ్యము

366 భేదిసుంఠి మాత్రలు.

8 పాళ్ళనేపాళ్లు 3 పాళ్ళశొంఠి 1 పాలుమిరియాలు1 పాలు వెలిగారం 1 పాలురసం 2 పాళ్లు గంధకం శొంఠి ఉపరసంతో నూరి గురిగింజప్రమాణం మాత్రలు చేసుకొనవలెను. ఇ ముకు పులుసు మధ్యము కుప్పింటాకు మిరియాలు తెల్లపాయలు నూరి చింతగింజలంత మాత్రలు ఇచ్చినయెడల భేది చక్కగా అగును. విశేషభేదులయినచో పెరుగు అన్నం పెట్టవలెను.

367 ఇంకొక విధము.

½ పనేపాళపుగింజలు 5 ఖర్జూరపుపండ్లు తెచ్చిలోపలనున్న గుంజుతీసివేసి పండు 1 కి 2 -3 నేపాళపు గింజలుచొప్పున వుంచిదారముతో కట్టి తేనె గరిటిలో వేసి బాగా ఉడుకనిచ్చి నూరి మాత్రలు చేసి పూటకొక్క మాత్రివాడుచు చారు అన్నం పెట్టవలెను.

368 కాళింగాదిభేదిమాత్రలు.

ఎండబెట్టిన వెరిపుచ్చకాయ పన్నీరుపుష్పం యిందుప్పు రకమునకు 2 పలములు చొప్పున శొంఠి పిప్పళ్లు మిరియాలు త్రిఫలాలు రకమునకు 1 ఫలముచొప్పున చేర్చి నిమ్మరసములో మర్దనాచేసి మాత్రలు కట్టవలెను.

369 అన్ని వాయువులకు చల్దులకు ధృతి.

కృష్ణాభ్రికపురాయియున్నూ గంధకమున్నూ నూరికలిపి వత్తులుగాచేసి ఆవునేతితో నాననిచ్చి పట్టుకారుతో పట్టి దీపముముట్టించి పళ్ళెము కిందం వుంచవలెను. మిగతనెయ్యి విసర్జించి పళ్ళెమున వడిపిననెయ్యిమాత్రము సీసాలోవుంచుకొని తమలపాకుల తొడిమలరసములో పూట 1 కి 3 బొట్లుగా 20 రోజుల వరకూ యివ్వవలెను. ఇచ్ఛాపథ్యము.

370 గండమాలాబంధన రసమాత్రలు.

శుద్ధియైన రసం 1 తులం గంధకం ½ తులం తామ్రభస్మం 1½ తులం మాండూరం 3 తులాలు శొంఠి 2 తులాలు పిప్పళ్లు మిరియాలు 2 తులాలు సైంధవలవణము 1 తు దేవకాంచనపుచెక్కపొడుము 3 పలాలు శుద్ధియైన మైసాక్షి గుగ్గిలము 3 పలాలు వీనిని ఖల్వములో ఏకముగానూరి ఆవునేతితో మర్దనాచేసి 3 మాషముల ఎత్తు మాత్రలు కట్టేది. ఇవి సేవించినయెడల అసాధ్యగళగండములు గండమాలలు శాంతినందును.

371 వజ్రమోదుమాత్రలు.

త్రికటుకాలు తెల్లగలిజవేరు తెగడ వాయువిళంగాలు దేవదారు పసుపు చెంగల్వకోష్టు మానిపసుపు చిత్రమూలము త్రిఫలాలు దంతిమూలములు చవ్యము కొడిశపాల కటకరోహిణి మోజ తుంగ ముస్తెలు కరకపుష్ప నల్లజీలకర్ర వాము కాయఫలములు దినుసు 1కి ఒకపలము చొప్పునవేసి నూరి 8 రెట్లు గోమూత్రించేర్చి గుపుపాకంగా వండి కుంకుడుగింజలంత మాత్రలుచేసి మజ్జిగతోనైనను తేనెతోనైనను సేవించేది.

372 వీర్యవృద్ధికి.

యష్టిమధుకం తేనె నెయ్యి కలిపి మండలంరోజులు పుచ్చుకోవలెను. ఆవుపాలు త్రాగవలెను.

373 కామములేనివారికిమందు.

తొత్తడివేరు 7 మిరియాలు పిప్పసుగంధివేరు కలిపినూరి 7 దినములు గచ్చకాయంతమాత్ర సేవించవలెను.

374 పైదానికే ఇంకొకప్రక్రియ,

చవ్యా ఆకుపత్రికం తవాక్షీరి ద్రాక్ష పెన్నేరు నాయుటుంపలు సుగంధివేళ్లు యష్టిమధుకం కర్కాటకశృంగి తామర అగరు పుక్కిత విత్తులు ఖర్జూరం రెండేసి మాడలు పరిశేకముగా పిప్పలిపొడి ౨ పలొంతి ౨ పలముల చూర్ణముచేసి లోహమున కలిపి ౮ పలాల తేనె అందులోకలిపి లేహపాకమైన పిదప ధాన్యపు పాకమున 3 రోజులు ఉంచి పరితిదినము పుచ్చుకొనుచు ఆకుపులుసు వర్జించి మధుర పదార్థములు తినుచుండవలెను.

375 ఇంద్రియపుష్టికిమాత్రలు.

పైబెరడు తీసివేసి తొక్కలుచేసిన 10 జాజికాయలలో 1 తులం ఎత్తు నల్లమందువుంచి వేపచెట్టు తొఱటలోపూడ్చి 10 దినములుఉంచి నేరుపాలలో ఈకాయలను తంగేడుకట్టెతో పాలు ఇనుకునట్లు ఉడకబెట్టి దానినినూరి పెసరగింజలంత మాత్రలు కట్టుకోవలెను. వేడి వస్తువులు వర్జించవలెను. నేయి పాలు వెన్న గసగసాలు బాదంకాయలు చక్కెర ఇట్టివి ఎన్నివాడిన అంతవిశేషము.

376 చెకిడి జాడ్యమునకు మాత్రలు.

శొంఠి దుంపరాష్ట్రీము వాము మిరియాలు దినుసునకు తు $\frac{1}{2}$ న్నూ గింగరేగుచెక్క 3 ఫలాలు బెల్లం 4 ఫలాలనూ సూర్ణము చేసి బెలంకిపి గుఱుఫిన్నల కొంచెము కలిపి గిచ్చుగాయిలంతేసి మాత్రలుకట్టుకోనలెను, పులుసు పుడకరాదు.

377 ఆరణము వెలుపలకు జారనంపుటుపాయము.

నుహావాయి నమగింజ ఉప్పునూలు కొబ్బరినూనెలో కలిపి 2, 3 రోజులు రాయవలెను.

378 భగందరవ్రణము.

గొబ్బిగింజలు పచ్చిగుడ్డనూలుగుడ్డలుగొండి నేలతాడి పిండితో గలుపుకొనుటకు పిసరు పచ్చకార్పూరపుపొడితోకలిపి నేతిలోచిసిపిదప అరసోలెడు ఆవుపాలుతాగవలెను.

379 శనగలసీర్లు.

గి తులసుల నెయ్యిలను రాచిపేళ గిచ్చుపుస్తెలతో పుసవేసి తెల్లవారగట్ల సన్నగుడ్డనుముడిపేసి వేళ్లాడుటయవలెను. నిరువడసిసోవును. ఆసీర్లతో శుద్ధిచేసిన తేనె ఎఱ్ఱచందనముకలిపి మండలమువాడిన చో సంభోగశక్తి అతిశయించును.

380 స్తంభనమాత్రలు.

కుంకుమపుష్ప జాపత్రి జాజికాయ లవంగాలు అక్కలకరి మోమగుబంక బూరుగుబంక గోరింటగింజలు వీనిని సమముగాచూర్ణ ముచేసి ఆమోద పన్నీరుపోసి మర్దించి శనగగింజలంత మాత్రలుచేసి భోజనపూర్వం 1మాత్రచొప్పన సేవించవలెను. నిమ్మరసం విరుగుడు.

381 శుక్ల స్తంభనకు.

పల్లేరు ముసిగొబ్బి దూలగొండి వీనివిత్తులున్నూ మిరియాలు నేలతాడిగుంప పిప్పితేగదుంపలు సమానభాగాలు మర్దనాచేసి పాలతో సేవించవలెను.

382 వీర్యవృద్ధికి.

సైరిపాయలు తెల్లపిల్లి కుమ్ములెల్లి నెయ్యి శర్కర పెరుగు అనుపానంకిపి 7 దినములు సేవించవలెను. మరియును రెల్లివారి నానబాలాపు ఉసిరిలో పిప్పళ్ళుచేసి 1 మాసానాబెట్టి ఎండించవలెను. ఈరీతిగా లేదనపులుచేసి పిదప చూర్ణంచిపంచదారతో సేవించవలెను. నేయి మ్రుగ్గనవలదు.

383 బీజబలము.

రామములగగింజలు లవంగాలు నల్లమందు కుంకుమపుష్ప జాజికాయ సమభాగాలు ఆవునేతితోనున్నచేసి నెనగగింజలంత మాత్ర భోజనానంతరం సేవించి పాలుతాగవలెను దీనికి నిమ్మరసం విరుగుడు.

384 పెన్నేరు లేహము.

తిరగమువాలు యాలకులు లవంగాలు సమభాగాలు కలిగిరాష్ట్రం అక్కలకరి తాలీసపత్రి తాజికాయలు తవాక్షీరి భూచక్రగడ్డ పెన్నేరు కన్నెకోమలి పాలసుగంధి నేలతాడి పటికిబెల్లం ద్రాక్షపండ్లు తేనె ఆవునెయ్యి ఇవి తూగినంతఎత్తు పెన్నేరుదుంప పెట్టి చూర్ణము

చేసి వస్త్రగాళితంచేసి చెరుకుబెల్లం తగినంతవేసి పాకముబట్టి చూర్ణ ముఅందులోవేసి లేహంతయారుచేసి దానినొక నెలరోజులు ధాన్యపు టమందుంచవలెను. పిమ్మటతీసి ఉసిరికాయపరిమాణం సేవించేది. ధాతుపుష్టి వీర్యవృద్ధికల్గును, జ్వరాలునిశ్శేషమగును, శ్వాసలుమా నును. ఇచ్ఛాపథ్యము నేయి మజ్జిగ వాడవలెను.

సుఖరోగచికిత్స.

385 పచ్చసెగమాత్రలు.

1వ విధము:—గారవేళ్ళరసము 3 తులాలు పంచదార 3 తు లాలుకలిపి చప్పిడి పథ్యము పెడుతూ 5 పూటలు యివ్వవలెను.

2వ విధము:—లవంగాలు యాలక్కాయలు చలవమిరియాలు కాచు ఉసిరికపప్పు దాల్చినిచక్క— మరాటిమొగ్గలు కర్పూరము చీనా పంచదార సమభాగాలుగా కలబందగుంజు గుడ్డలోవేసి పిండినరసము తో కుంకుడుగింజలంత మాత్రలుకట్టి ఇచ్ఛాపథ్యముగా రెండుపూ టలచొప్పున 15 రోజులు వాడవలెను. మామిడికాయ అరటికాయ పనసకాయ పనసపండు కంద పాలు పెరుగు ఇనిగాక చీముపట్టు పప్పు దినుసులు వర్జములు.

3వ విధము:—తిక్కటుకాలు చూర్ణించి దీనికి సమముగాగుప్పి కొమ్ముచూర్ణముకలిపి తాటిబెల్లపు పాకముతోకలిపి గచ్చకాయంత మాత్రలు కట్టి 5 పూటలు సేవించవలెను.

4వ విధము:—రేవలచిన్ని చలవమిరియాలు కాల్చినవసనెలం జీరాకరక్కాయచెక్కలు తాటికలకండ సురేకార భస్మము ఒక్కొక

టిమూడేసి తులాలున్నూ చందినీఅత్తరు 6 తులాలున్నూ మర్దనాచేసి పూటకి 2 మాత్రలచొప్పున 15 దినములు ఇచ్ఛాపథ్యముగా సేవించేది.

5వ విధము:—సమూలంగుంటకన్నాకుతో 9 మిరియములు నూరి కుంకుడుగింజలంత మాత్రలుకట్టి 3 రోజులు ఉదయం సేవించవలెను. వేడినీళ్ళు అన్నంపథ్యము.

6వ విధము:—బలరక్కసి వేళ్ళరసములో తగినంత చీనాపంచదారకలిపి సేవించేది. కఠినపథ్యం.

7వ విధము:—కలబందగుంజు లవంగాలు జాజికాయ త్రికటుకాలు సమాంశాలునూరి సేవించవలెను.

8వ విధము:—రత్నపురుష మిరియాలు 9కిసమానముగానూరి ఉదయం పావలాఎత్తు సేవించవలెను.

9వ విధము:—తేనె గవ్వలభస్మము పావలాఎత్తు 5 పూటలు చీనాపంచదారతో సేవించవలెను.

10వ విధము:—తెల్లఉప్పి వేళ్లు చిత్రమూలము నల్లజీడిగింజలు మిరియాలు రకానికి 1 తులంచొప్పున పిడికెడు ఉత్తరేణిచిగుళ్ళతో నూరి గచ్చకాయంతమాత్రలు 3 మాత్రలుచొప్పున 3రోజులుఇచ్ఛాపథ్యముగా సేవించేది.

11వ విధము:—5 మిరియాలువేసి గిలిగిచ్చవేరునూరి గచ్చకాయప్రమాణం మాత్రలుగాకట్టి పంచదారలోపొదిపి పగటివేళలందు 5 రోజులు యివ్వవలెను. సాయంత్రములందు మోతాదుతగ్గించవలెను. ఇచ్ఛాపథ్యము.

12వ విధము:—11 యాలకులు మిరియాలు నేలతంగేడునూరి యిండుపకాయలంత మాత్రలుకట్టి పూటకు 2 చొప్పున 9 దినములు ఇచ్ఛాపథ్యాన సేవించేది.

13వ విధము:—యాలకులు 4తు దాల్చినిచెక్క 4తు నల్లజీల కర్ర 4 తు జాపత్రి 1 తు పంచదార 1 తు చూర్ణముచేసి గుంటకల గరాకు రసాన మర్దించి శనగగింజలంతమాత్రలు ఇచ్చాపథ్యముతో 2 మాత్రలప్రకారం 15 దినములు 2 పూటలున్ను పుచ్చుకోనవలెను.

14వ విధము:—5 తులాల నేలతంగేడాకు 2తులాల సురే కారం 2 పూటలవంతున 3 దినములు సేవించేది.

15 వ విధము:—గచ్చకప్ప 1 భాగం పటిక 2 భాగాలు దాల్చినిచెక్క 2 భాగములు మిరియాలు 1 భాగం జాజికాయ 4 భా గాలు సమముగా చందికాంతచూర్ణంచేసి సీళ్ళోచుర్దించి పూటకు కరక్కాయప్రమాణం 2 పూటలవంతున 15 దినములు సేవించేది. పథ్యము ఆవునేయి ఆవుమజ్జిగ కందికట్టు కందిపప్పు.

16 వ విధము:—జాజికాయలు తు 4 పిల్లితేగలరసము తు 1 అరటిదుంపరసము పావుసేరు జీలకర్ర 4 పంచదార 3 తులాలు నూరి మూడుపూటలు పెసరపప్పు గేదెపెరుగు పథ్యంతో పుచ్చుకోవలెను.

17 వ విధము:—ఏబదేండ్ల మామిడిచెక్కరసం 2 తు సున్న పుతేట 1 తు చేదుజీలకర్ర 4తు కలిపి 3 పూటలు ఇచ్చాపథ్యాన సే వించేది.

18 వ విధము:—కన్నెములగరసం మిరియాలపొడుము పంచ దార కలిపి 5 పూటలు సేవించేది. పథ్యంలేదు.

19 వ విధము:—ఏనుగపల్లేరు సమూలం పిడతలో తవ్వెడు నీళ్ళుపోసి చెట్టును తలక్రిందుగా మణిగేటట్టు వుంచి పైన బండపెట్టి ఒక రాత్రివుంచి వుదయం చెట్టునుతీసి దులిపి పైనురుగుతీసివేసి యాల కులు లవంగాలు దాల్చినచెక్క పంచదారచూర్ణములు రకానికితులం

చొప్పున ఆరసంలో కలిపి పూట 1కి తు॥ చొప్పున 3 రోజులు తాగవలెను. చప్పిడి పథ్యము.

386 పచ్చసెగకు లేహ్యము.

నల్లజీడిగింజలు 5 శేర్లు ముక్కలుగాకొట్టి 2 శేర్ల పాలలోవేసి సగముపాలు యిగరనిచ్చి దానిలో 3 శేర్ల నేయిపోసి పైపావుశేరు యినికేటట్లు కాగనిచ్చి వడగట్టి ఆనేతిలో బెల్లంపొడి 2 శేర్లు వేసి లేత పాకంగా కాచి శొంఠిపొడి 1 శేరు తెల్లతెగడిపొడి 1 శేరు లవంగ పొడి 1 తు జీలకర్రపొడి 1 తు ఉపిరికపప్పుపొడి 1 తు పైన చెప్పిన పాకములోపోసి కలిపి తేనె కొద్దిగా చేర్చి పూట 1కి గచ్చకాయం తమాత్ర 24 దినములు సేవించవలెను. అధికమైనకారం పులుసు పెరుగు పాలు కంద అరటికాయలు ఎండలోతిరుగుట దారినడచుట సంభోగం పనసకాయ పనసపండు ఆవ నూనిడి వర్జములు.

387 తెల్లసెగకు చూర్ణము.

యాలకులు లవంగాలు తోకమిరియాలు చీనాపంచదార సమభాగములుగా ఆవుమజ్జగతోనూరి 15 రోజులు దినమునకు 2సార్లుగా యిచ్చేది. ఇచ్ఛాపథ్యము,

388 తెల్లసెగకు నమిలేది.

నేలవుసిరికచెట్టు తెల్లజీలకర్ర ఉదయంనమలవలెను. ఇట్లు 15 దినములు చేయవలెను. ఇచ్ఛాపథ్యము.

389 తెల్లసెగకు చూర్ణము.

1 తు తిప్పసత్తు 1 తు చీనాపంచదార 2 తు ఏలక్కాయలు 1 తు పచ్చకర్పూరం చూర్ణముచేసి 5 పొట్లాలు చేయవలెను. ఇచ్ఛాపథ్యము.

390 తెల్లసెగకు చూర్ణము పాకము.

కర్పూర శిలాజిత్తు రాతిపండు సమముగాచూర్ణముచేసి ఉండకట్టకుండ గుదిజడ ఆకురసముతో చూర్ణముకలిపి పెరుగుతో ఉదయకాలమందు 3 దినములు సేవించవలెను.

391 తెల్లసెగకు మాత్రపాకము.

మిరియాలు ముల్లుగోరింటాకు నూరి ఉసిరికాయలంతి మాత్రలుచేసి ఆవుపెరుగుతో కలిపి చప్పిడిపథ్యాన 10 దినములు సేవించవలెను.

392 రక్తసెగకు మాత్రపాకము.

తుంగముస్తెలు 8 తు పచ్చిపసుపు తు1/2 బాజికాయ తు1/2 జీలకర్ర తు1/2 పురుగుడుచెక్క తు1/2 కలిపినూరి గేదెపెరుగుతో 3 పూటలు పెసరపప్పు అన్నం పథ్యంగా తినేది.

393 రక్తసెగకు మాత్రలు.

యాలకులు 1తు పటికె 1తు సురేకారం 1తు తోకమిరియాలు 1/2తు దాల్చినచక్క 1తు వీనిని కలబంద రసాన 2 జాములు మర్దనాచేసి సెనగగింజల ప్రమాణం మాత్రలు 5 దినములు సేవించవలెను. కడిచారు బచ్చలి పెసరపప్పు ఆవుమజ్జిగ పుచ్చుకోవచ్చును. నూనె కూడదు.

394 రక్తసెగకు ముద్దపాకము.

జమ్మిఆకు ముద్దగానూరి నిమ్మకాయంతగా 2 పూటలు 3 దినములవరకు యిచ్చేది ఇచ్ఛాపథ్యము.

395 రక్తసెగకు చూర్ణము.

ఉశిరికపప్పు ద్రాక్షపండ్లు ఖర్జూరపుకాయలు అతిమధురంసోపు నాగకేసరాలు దాల్చినీచెక్క ఒక్కొక్కటి తు1/2చొప్పున చూ

ర్ణముచేసి అందులో పంచదార కలిపి పూట 1 కి $\frac{1}{2}$ తు చొప్పున 2 పూటలు 6 దినములు ఇచ్ఛాపథ్యంగా సేవించవలెను.

396 ఇంకొకవిధము.

ద్రాక్షపండు అరటిపండు మినపప్పు పెన్నేరుమంప అతిమధురం దినుసుకు 2 తులాలుగానూరివస్త్రగాళితంచేసి దానిలో తు $\frac{1}{2}$ పంచదారకలిపి పూట 1కి తు 4 చొప్పున 2 పూటలు ఇచ్ఛాపథ్యానసేవించేది.

397 మర్బత్తురకం.

అప్పుడేపిండిన ఆవ్రపాలు నురగ ఆరకముందే నిమ్మపండ్లరసం పిండి ఆవుపాలనుకలిపి పుచ్చుకొనేది. పూట 1కి శేరున్ను నిమ్మపళ్ళు 2 న్ను ఇట్లు 5 రోజులు ఇచ్ఛాపథ్యాన సేవించేది.

398 రక్తసెగకు చికిత్స.

సాగనారతెచ్చి లోపలి మట్టలోని గుజ్జు ముక్కలుగాతీసి పులిచల్లలో నానవేసి ఆముక్కలుతీసి చీనాపంచదారాగలో అద్దుకొని ఇచ్ఛాపథ్యాన 5 రోజులు సేవించేది.

399 ఎరుపు తెలుపు పసుపుకలిసిన సెగలకు మాత్రలు.

రససిందూరం రసకర్పూరం ఇంగిలీకం పచ్చిచిత్రమూలం గంధకం సమభాగం తగినంత హంసపాదిరసంతోనూరి కుంకుడుగింజలంత మాత్రలుచేసి పూటకు 2 మాత్రలుగా 5 రోజులు పుచ్చుకోవలెను. మాత్రలు తేనెలో ముంచి గొంతులో వేసుకోవలెను. మ్రింగగానే పదితమలపాకులు కరక్కాయచెక్క పోకచెక్క అరగంటసేపు భాగానమలి మ్రింగవలెను.

దీనికిపథ్యం:—కందికట్టు కందిపప్పు చింతపొట్టు బీరకాయ పొట్లకాయ ధనియాలకారం కొయ్యతోటకూర ఆవుమజ్జిగ ఆవుపాలు వాడవలెను. అపథ్యము చేసినచో కీళ్లుపడిపోవును.

400 తెల్లసెగకు చికిత్స.

చందికాంతదుంప 1తులం యాలకులు ½తు ఆవుననీతము తోనూరి 5 పూటలు సేవించవలెను.

401 3సెగలకు చికిత్స.

గుంటగలగరచిగుళ్ళు 9 దింటిని. 9 మిరియాలతోనూరి మాత్రలు సేవించేది చప్పిడిపథ్యం. కాల్చిన మిరపకాయ కొరుకొక్కన వచ్చును.

402 అన్ని సుఖజాతులకును మాత్రలు

రసగంధకాలు రసకర్పూరం రేకులతాళం సవ్వీరపాషాణము దినుసునకు 1తులం చొ॥ కొబ్బరినీళ్లు తీసివేసి దానిలో పైదినుసుల చూర్ణంపోసి మూడుసార్లు చీరమన్నుకట్టి పుటంపెట్టి తిరిగి కొబ్బరినీళ్లతో నూరి పచ్చిశెనగ గింజంత మాత్రలు యిచ్ఛాపథ్యాన సేవించేది.

403 సవాజాతిహర. ఇంగిలీకరసాయనచూర్ణము.

ఇంగిలీకం క్రొత్తపెంకులోపుంచి రెండేసి నల్లజీడిగింజలు ముక్కలుకొట్టి యింగిలీకము కనుపించకుండా కప్పి తెల్లని వస్త్రులు నేతిలోముంచి ఆముక్కలు వెలిగించవలెను. కాలి మాడిన ఇంగిలీకం 1భాగం పిప్పలి మిరియాలు లవంగాలు సమభాగములు వేసి చూర్ణముచేసిపూట1కి3చిన్నాలప్రమాణం తేనెతోగాని నేతితోగాని సేవించవలెను.

404 అగస్తకొళంబు.

ఇంగువ ఆవాలు సైంధవలవణం రసం వెలిగారం మణిశిల పిప్పళ్ళు తాళకం నల్లజీలకర్ర సూదర్శనాభి యిది ఒక్కొక్కటి1తులము

న్నూ నేపాళాలు 2 తులాలున్నూ చూర్ణముచేసి దుష్టపురణంతో మర్దనాచేసి దానినివివిధ అనుపానచేధములతో సకలవ్యాధులకు వాడవచ్చును.

405 గండమాలలు గ్రంధులకు.

త్రికటుకచూర్ణం త్రిఫల చూర్ణం మూడేసిపలాలున్ను దేవకాంచనపట్టం 12తులాలున్ను శుద్ధియైన గుగ్గిలపుచూర్ణంచేర్చి తగినంత తేనె కలిసి తులంచొ॥పూటకు సేవించవలెను. ఇచ్ఛాపథ్యము.

406 రక్తపుష్టికి మాత్రలు.

కస్తూరి కుంకుమపువ్వు సమభాగాలుచేర్చి యాలకులు1భాగం నల్లమంచు లవంగాలు 4 భాగాలు నీళ్ళతో 3 జాములు నూరి గురిజ ప్రమాణం మాత్రలుకట్టి పులుసువర్జంగా సేవించవలెను.

గృహవైద్యచికిత్సారత్నము.

ప్రథమభాగం

సంపూర్ణము.

చండిక.

(ప్రదర్శనానుకూలమగు ౫ అంకముల నాటకము.)

గ్రంథకర్త:—తులసీదేవి (సతీతులసి) నాటకము రచించిన

ముత్తనేని వేంకటచెన్న కేశవులుగారు.

చండిక స్వాతంత్ర్యమంటప ప్రదీపిక, చండిక సౌందర్యవార్ధి సమృద్ధి చంద్రిక, చండిక సమున్నతాభిమానకుఠారిక, చండికాచరిత్ర మతివిచిత్రము! సూక్ష్మదృష్టిం బరికించువారికిఁ జండిక భూమినీరూప బ్రహ్మరాక్షసి! కామినీరూప మృత్యుదేవత. స్థూలదృష్టిం బరికించు వారికిఁ జండిక వీరపత్నిశిరోరత్నము! పరమసాధ్వీతిలకము. చండిక కౌక్షేయముతోఁగానిపనిఁ గటాక్షముతో నెఱవేర్చినది. కత్తిబట్టుకొని కదనరంగమున కుఱికినది. రక్తముగార్చి రాజ్యము సంపాదించినది. చండికకు స్వాతంత్ర్యమే స్వర్గలోకము. పారతంత్ర్యమే ఘోరనరక ము. భర్తృస్వాతంత్ర్యమునకుఁ జండిక పడినపాట్లు చెప్పినదీఅవు. పతి నిపృథువుం జేయుటకుఁ జండిక పన్నిన తంత్రములు వర్ణనాతీతములు! పతిహితవర్తనమే చండికకు పరమధర్మము. భర్తకొఱకుఁ జండిక పాపభీతి విడిచినది. ఘోరహత్యలు గావించినది! పాంసులయను దుష్కర్తి నందినది. తుదకు భర్తకు రాజ్యమార్జించినది. కాని కట్ట కడకు చండికకు బ్రెటకొంగే పామై కఱచినది. భర్తయే పగఁదలంచి చండికను పగతుర కప్పగించినాఁడు. ఆభిజాత్యసంపన్నయగు చండిక ఆత్మహత్య గావించుకొనినది. ఇంతటి సాహసిక—ఇంతటివీరకాంత—ఇంతటి నెఱజాణ—చరిత్రము మీరిదివఱకుఁ గనివినియుండరు దీనిఁ బఠించియానందింపుఁడు. ప్రదర్శనానుకూలము, శ్లైలికిగొన్నిపద్యములు.

శా. పాణిస్థోరకృపాణిఁబూని బలవత్ప్రత్థి భూభృత్కట శ్రేణిఁదాఁకి, యుస్సళ్వరం
పరల,శుర్వింగార్చినంగాక,యిఁకనోణీరాజ్యము ఘోరభోజ్యమటువచ్చున్ ముండలట్లిం
డ్లలో, బ్రాణశాశంబడివేడియఘుర్వుల,గార్వన్ తు త్రియగార్మణీ!

గీ. కత్తిఁబట్టుకున్న నెత్తురోడ్వకయున్న, ఘోరబాధలొంద నేరకున్న
బాణిహింససేయఁ బాల్పడకున్నను। లభ్యమౌనెరాజ్య మక్ష్మీయఱుక.

ఉ. వారిధిలోన మీనములు వర్తిలుబాడ లేఱుంగుపోడిమలన్।భూరితరాంధ్యసుందనల
భూసల నేరెడు జాణలున్, బబల్।తారలలెక్కిడంగలుగు దంటలు ధాత్రిఁగలారు
లేరనో।నాకులచిత్తవృత్తులఁనగందగు నేర్పులట్టి దిట్టరుల్.

వలయువారు సరస్వతీ బుక్‌డిపో, బెజవాడ.

డిటెక్టివు నవలలు.

బంగారు బిరిణె	పా I	1- 0-0
డిటో	పా II	1- 0-0
నుడిగాలి	పా I	1- 0-0
నుడిగాలి	పా II	1- 0-0
రక్తజ్వాల		1- 0-0
విషజ్వాల		0-12-0
పేటికాంతరశత్రువు	పా I	0-12-0
డిటో	పా II	0-12-0
సరళ		0-12-0
రూపసుందరి		0-12-0
హత్యావినోది		0-12-0
శవమాత్య	పా I	1- 0-0
శవమాత్య	పా II	1- 0-0
శవమాత్య	పా III	1- 0-0
ఇందిర		1- 0-0
భయంకరనారీపిశాచి		1- 0-0
చోరాగ్రేసరచక్రవర్తి		0-12-0
ఘోరకలి		0-12-0
వాడేపీడు		0-12-0
హత్యావిచారము		0- 6-0
గజదొంగ		0-12-0

చరిత్రాత్మక నవలలు.

వనదుర్గము		1- 0-0
తపోవనము		1- 0-0
జపమాలిక	పా I	1- 0-0
జపమాలిక	పా II	1- 0-0
తానీషా		1- 0-0
మానసింగు		1- 0-0
కిశోరి		1- 0-0

వైద్యగ్రంథములు

వస్తుగుణప్రదీపిక	4- 0-0
శార్ఙ్గధర సంహిత	3- 0-0
బసవరాజీయము	7- 0-0
ఆయుర్వేదవైద్యసారం	1- 0-0
గృహవైద్యచికిత్సారత్నం	1- 0-0
డిటో రెండవభాగం	1- 0-0
సద్వైద్యజీవనము	0- 8-0
అనుపానమంజరి	0- 8-0
గోసాయిచిటికలు	0- 8-0
శోభనోగనివారిణి	0- 8-0
వైద్యరహస్యదీపిక	0- 6-0
సహదేవపశువైద్యము	0- 6-0

స్త్రీల పాటలు.

ఘంటసుబ్బారావుపాటలు	0-12-0
డిటో రెండవభాగము	0-12-0
వేడుక పెండ్లిపాటలు	0-12-0
మహిళామనోరంజని	0- 5-0
అధ్యాత్మరామాయణం	0- 8-0

వివిధరకములు.

వేమనరత్నములు		0-12-0
భాగవతరత్నములు		1- 0-0
దండకరత్నములు		0- 6-0
సమయోచిత పద్యరత్నావళి		0- 6-0
దస్తావేజులమతలబు		0-12-0
శతకరత్నములు	పా I	0-12-0
డిటో	పా II	0-12-0
డిటో	పా III	0-12-0
అద్వైతబోధిని		2- 8-0
ఇనకింటాక్సుగయిడ్		2- 0-0
హిందూస్థానీ తెలుగుబోధిని		0- 6-0

వలయువారు:—

☛ సరస్వతీ బుక్ డిపో., బెజవాడ.

ప్రసిద్ధ నాటకములు.

బెజవాడ మైలవరం కంపెనీవారిచే

ప్రదర్శింపబడునవి.

రంగూన్ కాడీ (పతిభక్తి)సో॥రా॥	1- 0-0
భీష్మబ్రహ్మచారి డిటో	1- 0-0
గంగావతరణము డిటో	1- 0-0
ధగణికోట (రెడ్డిప్రతాపము)	1- 4-0
ద్రౌపదీవస్త్రాపహరణం మ॥అ॥	1- 0-0
పత్నీప్రతాప్ అసనూయ సో॥అ॥	1- 0-0
శ్రీకృష్ణతులాభారం మ॥సు॥	1- 0-0
రాధాకృష్ణ పా॥ ల॥	0-12-0
పాదుకాపట్టాభిషేకము డిటో	1- 4-0
చింతామణి కా॥ నా॥	1- 0-0
మధుసేవ డిటో	1- 0-0
జయంతజయపాలం ఆ॥ స॥	0-12-0
బొబ్బిలియుద్ధము శ్రీ॥ క॥	1- 0-0
కృష్ణలీల బళ్లారి కె॥ సు॥	1- 4-0
లవకుశ డిటో	1- 4-0
రామదాసు బళ్లారి డి॥ గో॥	1- 0-0
రామకబీర్ డిటో	1- 4-0
రసపుత్రవిజయం ఇ॥ య॥	1- 0-0
రాణాప్రతాప్‌సింగ్ డిటో	1- 0-0
సంపూర్ణ భారతం బళ్లారి	1- 0-0
తాజ్ మహల్ సో॥ రా॥	1- 0-0
కనకతార చం॥ కే॥	1- 4-0
సావిత్రిసాంగ్సు పా॥ కాం॥	0-12-0
ద్రౌపదీవస్త్రాపహరణం సాంగ్సు	0-12-0
ప్రహ్లాదసాంగ్సు డిటో	0-12-0
రాధాకృష్ణసాంగ్సు చం॥ కే॥	0-12-0
తులాభారంసాంగ్సు డిటో	0-12-0
గయోపాఖ్యానం చి॥ ల॥	0- 8-0
ప్రసన్నయాదవము డిటో	0- 8-0
పారిజాతాపహరణం డిటో	0- 8-0
భక్తకబీర్ కొ॥ సు॥	1- 0-0
పాదుకాపట్టాభిషేకం డిటో	0-12-0
కాంతామతి బు॥ కో॥	0-12-0
శ్రీకృష్ణరాయబారము	0-12-0
రోమనార జ్వారిబాయి	0-12-0
సంపూర్ణరామాయణము	1- 0-0
కుశలవ జు॥ ల॥	0-12-0
పద్మవ్యూహము మ॥ న।	1- 0-0
ఉషాపరిణయము	0-12-0
చండిక ము॥ వే॥	1- 0-0
శ్రీరామాంజనేయం పి॥ చి॥	1- 0-0
శ్రీమతీదేవి శ్రీ॥ త్రి॥	1- 0-0
రాధాకృష్ణలీలలు కం॥ వే॥	0-12-0
సతీఅసనూయ అ॥ సో॥	0-12-0
మహానంద ద్రో॥ సీ॥	0-12-0
వృద్ధవివాహము గో॥ వే॥	0-12-0
కనకతార ము॥ చం॥	0-12-0
రామదాసు రా॥ నా॥	1- 0-0
సతీఅసనూయ సో॥ రా॥	1- 0-0
ప్రతాపరుద్రీయము	0-12-0
సంగీతలక్షణరేఖ	0-12-0
ఆలీబాబా 40 దొంగలు	0-12-0
సత్యహరిశ్చంద్ర	1- 0-0
భోజకాళిదాసు	1- 0-0
సంపూర్ణభక్తవిజయం	1- 0-0
మారుతీమైరావణ	0-12-0

వలయువారు:—

☛ సరస్వతీ బుక్ డిపో., బెజవాడ.